in Mica Works by notification method under section 5 (1) (b) of the Minimum Wages Act, 1948 to avoid further delay.

(శ్రీ) ఎస్. వేమయ్య :—ప్రస్తుతం ఉన్న rates కు యిప్పుడు గవర్నమెంటు ప్రకటించిన rates కు ఎంత తేడా ఉన్నది? Gazettee notification అన్నారు దీని మీద objections వచ్చినాయా? వస్తే ఎలాంటివి? ఆ rates కూడా చదువుతారా? Table మీద పెట్టిస్తారా?

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజి :—ఇంకా time ఉన్నది. On 15th April 1968 the matter would be finally taken up for final decision and till then we are waiting for objections. ఆ విధంగా time యివ్వడం జరిగింది.

(శ్రీ) ఎస్. వేమయ్య :—Rates ఏ విధంగా revise అయినాయి? Existing rates ఏమిటి? ఇప్పుడు వచ్చే rates ఏవిధంగా ఆశాజనకంగా ఉన్నాయి? అవి స్పష్టంగా లేవు. దినవారీగా అని చెప్పారు. నెలవారీగా అని చెప్పారు. అది ఏమైన మంత్రిగారు గమనించారా?

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజి :—ఎవరైతే దినవారీగా పని చేస్తారో వారికి దినవారీగా propose చేయడం జరిగింది. ఎవరు నెలవారీగా పని చేస్తారో నెలవారీగా వారి wages ఏమి ఉండాలి అనేది propose చేయడం జరిగింది. Comparative Statement యిప్పుడు నా దగ్గర లేదు. వారికి అవసరం ఉన్నది అంటే fresh notice యివ్వమనండి నేను తెచ్చి పెడతాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—దీనికి సమాధానం చెపుతూ statutory requirement fulfil చేయలేదు. కాబట్టి తిరిగి దీనిని పరిశీలిస్తున్నాము అన్నారు. Act ప్రకారం ఆ Wage Board ఏ మాత్రం recommend చేశారో చెప్పగలరా? గతంలో ఏ rate ఉన్నదో చెప్పగలరా?

(శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజి :—అది ఒక recommendation లేదు. Members individual గా తమ తమ అభిప్రాయాలు వ్రాసి పంపడం జరిగింది. తప్పు procedure adopt చేయడం జరిగింది. There was no unanimity and the members were allowed to send their proposals individually and they sent accordingly. Therefore, that could not have been taken into account. అందుకని ఏదీ specific recommendation అని అనడానికి వీలులేదు.

Amounts paid to Private Printers by the Director of Printing

1500 —

* 3863 Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Industries be pleased to state :

(a) the amount paid to the private printers by the Director of Printing during 1964–65, 1965-66 and 1966–67:

కాలం వ్యవధి యివ్వమని కోరడం జరిగినది. ఆ తరువాత, ఫిబ్రవరి 26 న రిజిస్ట్రార్ ఆఫీసునుండి స్పెషల్ మెసెంజర్ ద్వారా సెక్రెటేరియెట్‌కు పంపితే యింతవరకు దానిపై అతీగతీ లేదు. జాయింటు సెక్రెటరీగారికి ప్రజా ప్రతినిధిగా మూడుమార్లు కలిసి చెప్పినప్పటికి, పరిశీలిస్తానని అంటూరుతప్ప యింతవరకూ దానిపై ఏమీ జరగలేదంటే చాలా విచారకరంగా, శోచనీయంగా వున్న దని మనవిచేస్తున్నాను. అక్కడ వారు ఎంత వత్తిడికి, బాధకు లోను అవుతున్నారో చెప్పలేను. అందువలన, యంత్రాంగానికి సంబంధించి కొంత ప్రక్షాళన, మరమ్మతు జరిగితేతప్ప ప్రజలకేమీ వుపయోగం జరగదని చెబుతున్నాను.

అంతేకాదు. ఈ రాష్ట్రం నుండి బెంగాల్‌కు మొక్కజొన్న పంపించడం జరిగింది. అప్పుడు వారికిచ్చిన రేటు 60,70 రూపాయలమధ్య; బొ సై టీ కి లాభించినది. పది, యిరవై రూపాయిలు. ఆ తరువాత అమ్మినది 115,140 రూపాయిలవరకు. ఈ విధంగా కష్టపడి పండించిన రైతుకు కాకుండా మధ్య దళారీలు యీ లాభం అంతా కొట్టివేస్తున్నారు. రైతు కష్టపడి, చెమటోడ్చి పండించినా అతనికి మాత్రం ఏవిధమైన లాభమూ చేకూరడం లేదు. ఈ పరిస్థితిని చక్కబరచడానికి ప్రయత్నించవలసినదిగా నేను కోరుతున్నాను.

మిత్రులు అనుదాలవలన షుగర్ ఫాక్టరీ గురించి చెప్పారు. ఇంత వరకూ అక్కడ ఎన్నికలు జరగలేదు. ప్రజాస్వామ్యవద్ధతి కాబట్టి, వెంటనే అక్కడ ఎన్నికలు జరిపించి, అక్కడి పరిస్థితిని సరిదిద్దడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నారు. అలాగే డి.సి.యం.యస్ విషయమున్నది. అక్కడ ఎరువుల విషయంలోనైతేనేమి, యితరత్రా జరిగే అన్యాయాలు ప్రభుత్వ దృష్టికితీసుకు రావడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా ఆ పరిస్థితులను కూడా చక్కదిద్దాలి. యల్.యంబిస్ విషయంలో యిదివరకు వుండే అభిప్రాయమేమంటే పెళ్ళి కోరకు అప్పు అడిగితే తద్దినానికి యిస్తారు అని. కాని, ఆ పద్ధతి కొంతవరకు మారినది. అయితే కొంతమంది యీ శ్యాంకులను తమ చేతులలో శాశ్వతంగా పెట్టుకుని, డబ్బు కాజేసే పరిస్థితి వున్నది. అక్కడ గవర్నమెంటు ఉద్యోగిని ఒకరిని, సెక్రెటరీని పెట్టడం చాలా అవసరం. ఇ.సి.ల విషయంలో యం.టి. రాజు కమిటీ సిఫార్సులవలన కొంత మార్పు జరిగినది. ఈ పరిస్థితిని పూర్తిగా బాగు చేసి, ఇ.సి.లనేవి లేకుండా, రైతుల వద్ద నుండి ఇరవై, ముప్ఫయ్ రూపాయిలు వసూలుచేసే పరిస్థితిలేకుండాచేసి, పరిస్థితిని చక్కదిద్దవలసినదిగా మనవిచేస్తున్నాను. అంతేకాదు. అసలు యీ సహకార రంగం అనేది ఎందుకు వచ్చింది? ప్రజలను పల్లెసీమలలోను, పట్టణాలలోను యీ వడ్డీ వ్యాపారస్థులనే బ్లాక్స్ చేతుల నుండి రక్షించడం కోరకు వచ్చింది. వారు యిచ్చిన లెక్కల ప్రకారమే యిప్పటికి 14 పర్సెంటు మాత్రమే యీ అవకాశం కల్పించబడింది. ఇంకా 86 పర్సెంటు జనాభాకు దీనిని విస్తృతపరచవలసివుంది. అయితే యీ పద్దులు మాత్రం చూస్తే ఆ పరిస్థితిని ఏమాత్రం అభివృద్ధి పరచే విధంగాలేవు. జామీను అప్పులనేవి 500 నుండి 750 వరకు యిచ్చేవి పెద్దవారికి, ఆస్థిపాస్తులు వున్న వారికి తప్ప మామూలువారికి దొరకడం లేదు. ఏవందరూపాయిలో రెండువందల

రూపాయిలో అయితే తొమ్మిదన్నర పర్సెంటు యింటరెస్టు. రెండువందల కొరకు కోరితే, యీ యింటరెస్టు, ఫిక్సెడ్ డిపాజిట్ అని షేర్ కాపిటల్ యితర్రాతా అంతా పోతే అతని చేతికి వచ్చేదేమీ లేదు. పెద్ద వ్యాపారస్థుల నుండి రకీస్తామని వచ్చినవీరు ఆ్లెలాక్స్‌కంటే పెద్ద ్లెలాక్స్‌గా తయారైనారు. ఈ పరిస్థితిని మార్చడానికి ప్రయత్నిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇంక, బంజరుభూములకు సంబంధించి కొన్ని సొసైటీస్ ప్రారంభించారు. అవి ఎక్కువభాగం అభివృద్ధిచెందిన ప్రాంతాలలోనే వున్నవి. రాయలసీమ ప్రాంతంలో కూడా యిటువంటివి కొన్ని వున్నవి. అయితే స్వార్థపరులు కొంతమంది వీటిలో వచ్చే లాభాలను పంచుకోవడంకొరకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. నిన్న పేపర్లో చూశాము, మైసూరు ఎక్స్‌మినిస్టర్ ఒకరు యీ భూముల పంపకం విషయం వచ్చేటప్పటికి తన యింట్లో మెంబర్సు, కొడుకులు అంతా కలసి ఒక సొసైటీగా ఏర్పాటుచేసివారే అంతా పంచేసుకున్నారని. ఆ కో-ఆపరేటివ్ సొసైటీకి ఆయనే అధ్యక్షుడు. ప్రభుత్వంనుండి ఆయనే డబ్బు అంతా పుచ్చుకున్నాడు. అలాగే అనంతపురం జిల్లాలో తిమ్మసముద్రం విషయంలో కలెక్టరు గారు యిన్వెస్టిగేట్ చేసి, స్టేట్‌మెంట్ యివ్వడంకూడా జరిగింది. సుమారు నాలుగైదు లక్షల రూపాయిలు అక్కడ ఖర్చుపెట్టిన తరువాత ఉద్యోగులకు, అందరిదృష్టికి రావడం జరిగింది. అక్కడవున్న భూములు గడ్డికూడా మొలవని భూములు. ఒకటిన్నర అడుగులు గులకరాళ్లు వున్నవి. దానిపై రెండడుగులు యిసక వేస్తే పంటపండుతుందంట. ప్రభుత్వం నుండి డబ్బు సంపాదించి దుర్వినియోగం చేయడంతప్ప అంతకంటే మరేమీటిది? నాలుగడుగులు త్రవ్వితే ఒక ఎకరానికి నీళ్లు పుష్కలంగా లభించలేని పరిస్థితి. అటువంటి సొసైటీలు చాలా తయారవుతున్నవి. ప్రభుత్వం యిటువంటి వాటి విషయంలో నిజాయితీగా, నిక్కచ్చిగా నిర్మొగమాటంగా వ్యవహరించవలసిన అవసరమున్నదని చెబుతున్నాను.

చక్కెర ఫ్యాక్టరీస్ గురించి సుబ్బయ్యగారు చెప్పారు. హిందూపూరు చక్కెరఫ్యాక్టరీగురించి అనుకుని, మానుకోవడం జరిగింది. డైరెక్టర్సు డబ్బు కాజేసి అక్కడి ప్రజలను, ప్రభుత్వాన్ని కూడా మోసంచేసే పరిస్థితి వున్నది. ఈ ఫ్యాక్టరీస్, సహకార ఫ్యాక్టరీస్, వీటి విషయంలో కూడా ప్రభుత్వం చాలా నిర్మొగమాటంగా, నిక్కచ్చిగా వ్యవహరించవలసి వున్నది.

ప్రభుత్వం యిచ్చిన యీ వివరాలు అన్నీ చూసిన తరువాత, ప్రభుత్వం ఏదయితే బీద ప్రజానీకానికి సహాయం కలుగజేస్తున్నానంటున్నదో అదేమీ బీద ప్రజలకు ఏ మాత్రమూ అందడంలేదని వివరాలతోసహా సుబ్బయ్యగారు చెప్పారు. ఇదంతా జగ్లరీ ఆఫ్ వర్డ్స్ తప్ప మరేమీ కాదనికూడా వారు నిరూపించారు. బెస్తవారికి యిస్తున్న సహాయం గూర్చి చెబుతూ యిందులో 8.08 లక్షలు అన్నారు. అంటే ఏమిటి? ఎనిమిది వేలన్నమాట. లక్షలు అని చెప్పడమెందుకు ఎనిమిది వేలు అని చెప్పవచ్చునుగదా. ఇదంతా అంకెలమోసం కాదా? అని అడుగుతున్నాను. ఇదంతా కన్నుకప్పాలనే ప్రయత్నం కాదా అని అడుగుతున్నాను. ఈ పద్ధతి మానుకోవాలి. ఈ సహాయం రెండు పర్సెంట్‌కంటే ఎక్కువ లేదు.

రెండు పర్సెంట్ కంటే తక్కువగానే వున్నది. దీనిని చాలా ఎక్కువగా చేస్తేతప్ప బీద ప్రజానీకానికి కొంత కాకపోతే కొంతయినా సహాయం జరుగుతుందను కోవడానికి వీలు వుండదని చెబుతున్నాను. ఈ కేటాయింపులను ఎక్కువ చేయు వలసినదిగా కోరుతున్నాను.

ఈ సొసైటీస్ విషయంలో ప్రభుత్వం వివరాలను పూర్తిగా పరిశీలించాలి. వీటి విలీనంగూర్చి చెబుతున్నారు. ఇక్కడ ఎందుకు దివాళా జరుగుతున్నది? ఎవరు బాధ్యులు? ప్రజాధనం ఎందుకు దుర్వినియోగం అవుతున్నది? ఇవన్నీ వివరంగా పరిశీలించి ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా యీ పరిస్థితులలో వ్యవహరించాలని చెబుతున్నాను.

ఇంక, లింకింగ్ అఫ్ విత్ క్రెడిట్ అన్నారు. వ్యవసాయదారుని సరుకు జాగ్రత్తచేసి అప్పుతచ్చే విధానం. కాని వ్యవసాయదారునికి, సహాయం అంద వలసిన వారికి యీ సహాయం అందడంలేదు. గోడౌన్స్ విషయంలోను, యితరత్రా పరిస్థితిని చాలావరకు మార్చవలసిఉంది. ఓకబస్తాలుపెట్టి, ధాన్యంగా చెప్పి, పెద్దవారు డబ్బుతీసుకొని వడ్డీవ్యాపారస్తులుగా వుండి విపరీతంగా సంపా దిస్తున్నారు. తక్కువ ధరలకు రైతునుండి కొని, ఎక్కువ ధరవచ్చేవరకు అట్టే పెట్టి ధరలనుపెంచి, తరువాత అమ్ముకోవడం జరుగుతున్నది. ఈ పరిస్థితులన్నీ పరిశీలించి సహకార రంగముద్వారా బీదప్రజలకు, వ్యవసాయ దారులకు సహాయ పడవలసినదిగా నేను కోరుతున్నాను. ఎన్నికలు జరిపే పద్ధతిలో కూడా నియోజక వర్గాలు తీసివేసి, గ్రూప్ పద్ధతిని చేయడంలో కూడా చాలా అన్యా యాలు జరుగుతున్నవి. తాలూకావారిగా తప్పకుండా ప్రాతినిధ్యం రావలసిన వారికి రాకపోవడం, వారి యిష్టంవచ్చినవారు రావడానికి అవకాశం ఏర్పడడం ఇటువంటివి వున్నవి. ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదు. న్యాయం జరగడంలేదు. ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకుని, ప్రజోపయోగకరంగా పరిస్థితులను మార్చడానికి తగు చర్యలు తక్షణమే తీసుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు కలుసుకొందాము.

The House then adjourned for lunch till Four of the Clock.

(The House re-assembled after lunch at Four of the clock)

(Mr. Speaker in the Chair)

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDMENT) BILL, 1968.

(శ్రీ) బి. రత్నసభాపతి :—నేను ఒక ప్రివిలేజిమోషన్‌కు నోటీసు ఇచ్చాను, రెండు కాపీలు తమకు ఇచ్చాను.

Mr. Speaker :—I do not know whether you have given a copy to the Chief Minister.

Sri B. Ratnasabha Pathi :—I have given two copies to you,Sir, so that it could be passed on.

Mr. Speaker :—He has given notice of breach of privilege matter. It reads like this : "I wish to give notice on the following motion of privilege against Kasu Brahmananda Reddy, hon. Chief Minister. Motion : Sri Kasu Brahmananda Reddy, hon. Chief Minister mislead the House by stating in Notes on Clauses that Section 3 of the Amending Bill has been introduced so as to validate collections of tax on Jaggary already made from the agents and tries to get Section 3 of the Amending Bill passed which produces a contrary effect and thus he is guilty of breach of privilege of this House. The proviso to Section 5 of the Main Act for the first time introduced by Section 3 of the Amending Bill validates collections made by Government from Agents, enables the Government to make further collections from Agents and impose fresh tax on dealers of jaggery whose turnover has been less than Rs. 10,000 so far. Thus the proviso has sweeping effect and the Chief Minister by suppressing that the bill passed by saying that it was meant for validating collections already made. The proviso did not limit itself for collections already made by Government.

Yours faithfully,

B. Ratnasabhapathi.

(శ్రీ బి. రత్నసభాపతి:—నోట్‌లో ఇచ్చిన దానిలో "This clause read "This clause read with clause 1 (2) amends Section 5 of the Act removing the turnover limit of Rs. 10,000 in respect of a dealer in jaggery with effect from 1st August 1963, so as to validate the collections of tax on jaggery already made from the agents, irrespective of the quantum of the turnover of the principal dealer concerned" అని ఉంది. 10 వేల రూపాయిలు కంటె ఎక్కువ turn over ఉన్నవారికి ఇదివరకు ఉన్న Act లో tax వేస్తూ వచ్చారు. హైకోర్టు decision వల్ల retropective effect from August 1963 quantum తీసివేసిన తీసివేసిన తరువాత కొన్ని కలెక్షన్లు కాకుండా పోయాయి. 10 వేలు మించిన వారినుంచి వసూలు చేసినవి కొన్ని ఉన్నాయి, quantum తీసి వేసిన తరువాత ఒక్క రూపాయి జాగరీ produce చేసే రైతుల నుంచి అయినా వసూలు చేసే అధికారం వచ్చింది. So, it is not only validating the collections already made by the Government; but taking power by this amendment to tax people irrespective of the quantum of jaggery they produce. That means from 1963 onwards, we are going to tax people who are the producers there. కాని యీ ఎక్స్‌ప్లనేషన్‌లో కలెక్షను చేసినవాటికి వేలెడేటు చేస్తున్నామన్నారు. But in fact, we are going to levy tax from 1963 onwards on people who are not liable

for taxation according to the Act that is in existence today యూ అమెండుమెంటు తరువాత వారు లయబుల్ అవుతారు. They come under exemption. Therefore, this informatian given in notes is misleading Sir. That is why I brought the privilege motion.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడ మిస్‌లీడింగ్ యేమీ లేదు. ఆఫ్‌ట్రాల్ సర్, స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జేక్ట్స్ అండ్ రీజన్సులో మెయిన్ పాయింట్సు చెబుతారు.

(శ్రీ) బి. రత్న సభాపతి:—మొట్టమొదట చెప్పినదానికి తరువాత సెక్షనుకు వ్యత్యాసం ఉంది.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—దీని సంబంధించి నాయకులతో మాట్లాడాను. వేరి కాంప్రెహెన్సివు అమెండ్‌మెంటు యిస్తున్నాము.

(శ్రీ) బి. రత్నసభాపతి:—ఇదివరకు యెవరు లయబులు కారో జాగరీ ప్రొడ్యూసర్సు, వారందరిని లయబులు చేసి వసూలు చేయబోతున్నారు. ఇదివరకు వసూలుచేసినవాటిని వేలిడెటు చేస్తామంటున్నారు. If it is only validation, then it is alright. But that is not so. We are going to tax people afresh. That is the point, Sir. వారు నోట్సులో యిచ్చినటువంటి యిన్ఫ్రింజ్‌మెనుకు యిక్కడ ఉన్న క్లాజు కాంట్రడిక్టరీగా ఉంది.

Sri P. Subbayya :— The point is this, Sir. The hon. Cheif Minister is bringing an amendment to vaildate the collections already made. If that is the intention, of course, even for that there is lacuna- From whom ? Already the agents have manipulated things and fictitious names have been given. Therefore the Government could collect nothing from them. That is one part. The other part is that if this amendment is given what is the consequence of the amendment. If this carried out Sir, the ryots i. e. growers or the dealers whichever criminology the Government deals with, are liable to pay the taxes from 1-8-1963. Whereas in the Objects and Reasons, it clearly says "we are going to validate only but not the consequences of the amend-ment from 1-8-1963". This is clearly misleading and also works out hardship to several of the ryots who deal with jaggery who produce and sell jaggery. Therefore, this is a clear case under the purview of privilege.

Mr. Speaker :—So, a prima-facie case is made out and it must be referred to the Privileges Committee.

Sri K. Brahmananda Reddy :—Sir, the notes on clauses are signed by Mr. G. V. Chowdary.

(శ్రీ) జి. లచ్చన్న (సోంపేట) : —వారు చెప్పి సంతకం చేయించారేమో ప్రివిలేజి వస్తే అయన మీద పెట్టవచ్చునని.

Mr. Speaker :—Ultimately, the Secretary is part of the Legislature. So, it may be against the Speaker himself. It comes to that.

(Languter)

Sri C. V. K. Rao :—Chief Minister is very clever, Sir.

Mr. Speaker :—The Chief Minister seems to have conferred with the leaders of the opposition parties and they seem to have come to some kind of understanding. They are getting the whole thing re-drafted. After it is re-drafted, then we shall see it. Instead of spending much of our time on discussion let us see what they are going to do in persuance of the consultations with the leaders of the opposition parties.

(శ్రీ) బి. రత్నసభాపతి: —అట్లా అయితే యేది డిస్కస్ చేశారు? దానికి సంబంధించి రిట్రాస్పెక్టివు యెఫెక్టు ఒకటి వుంది కదా?

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి :—రెట్రాస్పెక్టివుగా వస్తుంది. We will take this clause at the end, Sir.

Sri B. Ratnasabhapathi :—That is alright Sir.

Mr. Speaker :—Keep this pending till it is re-drafted. Now about the notice which Mr. Ratnasabhapathi has given, I am not able to make out of it...as to how it amounts to breach of privilege. As far as I understand and as far as my legal knowledge goes, whenever any incorrect statement or false statement is made by any Member of the House including the Minister with the deliberate object of misleading the House, then of course, it may be considered as a matter of breach of privilege. If you say that the Chief Minister has in one place made one statement and in other place with deliberate object of misleading the House, he has made entirly a different statement which cannot be reconciled then of course .....

(శ్రీ) బి. రత్నసభాపతి :—ఒప్పుకుంటాను.

Mr Speaker :—If you are able to prove that also, then the House may consider and I may consider it fit to refer the matter to the Privilege Committees.

Sri B. Ratnasabhapathi :—I agree, Sir.

Mr. Speaker :—Excuse me Mr. Ratnasabhpathi if I tell you that your notice itself is not properly drafted. In the sense whenever there is a bill, call it a Clause and not the Section. After the Bill is passed and sent to the concerned authority the Governor or whoever it may be, then you call it Section. There is no point in calling the Section 3 of the Amending Bill etc. It is not properly drafted—legally.

Sri B. Ratnasabhapathi :—I am not a lawyer Sir.

Mr. Speaker :—It is a very small matter. Still you must try to see that people make something out of your very notice. I must be in a position to understand what you have written. I am not in a position to understand it.

Sri B. Ratnasabhapathi :—I will read it once again, Sir.

Mr. Speaker :—I have read it once; twice and thrice. I also consulted other friends if they could enlighten me and throw some light and they also could not do so.

(శ్రీ) బి. రత్నసభాపతి :— మూడు రకాలైన యెఫెక్టు ఉంది, యీ అమెండింగు బిల్లు ద్వారా.

Mr. Speaker :—The effect might be there far-reaching. I am not concerned with the effect. When you have given notice for breach of privilege, I am only concerned with the breach of privilege issue. Whatever the effect of it may be.

(శ్రీ) జి. లచ్చన్న :— ఇక్కడ విషయం ఏమిటంటే నోట్సు బిల్లులో ప్రవేశపెట్టేప్పుడు సెక్షను యొక్క ఉద్దేశ్యమును వివరించడానికి సభ్యులు అర్థం చేసుకొనడానికి ఉదేశించబడేవి నోట్సు. ఆ నోట్సులో చెప్పిన వివరణకు సెక్షనులో చెప్పబడిన భాషయొక్క అర్థానికి పరస్పరవైరుధ్యం వున్నప్పుడు తేలికగా కోర్టు పోరేయవలసిన విషయం కాదు. సభ్యులు అర్థంచేసుకొనడానికి యివ్వబడిన నోట్సును మిస్‌లీడింగుగా వున్నప్పుడు అది కేవలం బైమిస్టేక్ అని చెప్పడానికి అస్కారం లేదు. కావాలని చేయబడినది. అందుకని గౌరవసభ్యుడు ప్రివిలేజి మోషను తీసుకుని రావడం ముఖ్యమైనది.

Sri B. Ratnasabhapathi :— I will make it clear, Sir. ఇది నోట్సులో క్లియరుగా చెప్పారు. ఇంతవరకు చేసిన కలెక్షన్సును వేలిడేటు చేయాలనే ఉద్దేశ్యముతో తీసుకు రాబడినవని, ఇది కలెక్షను వేలిడేటు చేయడమే కాదు. దీనివల్ల కొత్తగా టాక్సేషన్ వస్తుంది. 1—8—68 లో యెవరిపైన పడదో 10 వేల టర్నోవరు వున్నవారి బిల్లు వల్ల 10 వేలు క్వాంటం తీసివేసి 1 రూపాయి ఉత్పత్తి చేసేవారిమీద కూడా వచ్చిపడుతుంది అనే విషయం మీకు తెలియచేస్తున్నాను.

1. The proviso to Section (5) of the Main Act introduced for the first time by Section 3 of the Amendment Bill validates the collections made by Government from the agents.

2. Enable the Government to make further collections from the agents.

3. Impose a fresh taxation on dealers in jaggery, whose turnover has been less than Rs. 10,000 so far.

ఇంతవరకు 10 వేల రూపాయలలోపుtrunover వున్న దానిమీద tax వేయడానికి అవకాశములేదు. Main Act ప్రకారము, కాని ఈ amending bill వల్ల 10 వేల కంటె లోపు వున్న వారిపైన tax వేయడానికి అవకాశము వున్నది. Notes లో ఆ విధముగా తెలియచేయడము లేదు. చేసిన collections validate చేయడానికే అని notes లో వ్రాశారు. Fresh tax వేయడానికి అధికారము తీసుకొంటున్నారు.

(శ్రీ) సి. వి. కె. రావు :— ఇంకొక angle నుంచి ఈ విధముగా తీసుకుని వచ్చే అమెండుమెంటు unconstituational అయినది. Interpretation అట్లా వుంచి ఒక unconstitutional act ని commit చేసిన దానిమీదట, అది చర్చకు వచ్చినపుడు దానికి అభ్యంతరము చెప్పవలసి వుంటుంది.

Under Act 30 (1), "No person shall be convicted of any offence except for violation of a law in force at the time of commission of the act charged as an offence, nor be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force at the time of the commission of the offence." కనుక retrospective effect తో 1—8—1968 నుంచి వసూలు చేయడము, అంత commit చేయని దానికి ఒక పెనాల్టీ విధించడమవుతుంది. 10 వేల రూపాయల మీద అంతకుముందు వేసినది ఇప్పుడు ఆ quantum కాదు. అది ఒక అబద్ధము చెప్పినట్లు అయినది. అది mislead చేసినట్లు అయినది. Constitutional provision ని violate చేసినట్లు అయినది. ఇంకొక provision ని violate చేసినట్లు అవుతున్నది. Art 13 (2) says : "The State shall not make any law hich takes away or abridges the rights conferred by this Part and any law made in contravention of this clause shall, to the extent of the contravention, be void." దీనిమీద దేశమంతటా గందరగోళము బయలుదేరింది. జాగరీ విషయంకాకుండా cloth విషయములో, handloom వాటి విషయములో చాల ఆందోళన బయలు దేరినది. ముఖ్యమంత్రి గారు నాయకులతో చర్చించడాన్ని హార్షిస్తున్నాను దాని వల్ల కొంత clarification కూడ వచ్చినది. Privilege invovle అయినది. Constitutional right involve అయినది.

Mr. Speaker :— He is adducing an additional ground in support of Mr. Ratnasabhapathi, the ground of unconstitutionality, to strengthen the case of Mr. Ratnasabhapathi.

Sri C. V. K. Rao :— That is true. Thank you, Sir. The sum and substance is that it may be stayed.

Mr. Speaker :— With my poor legal knowledge, I am not able to understand the very intricate points which you are able to raise.

Sri C. V. K. Rao :— You have to decide one way or other. Whether we are right or not, you have to decide. Therefore, taking the sum-total of the injustice that is done by this piece of legislation. it imposes not only a penalty but an additional burden of taxation, That is the sum and substance of the whole stand of ours If we raise a Privilege Motion or Point of Order or any constitutional issue, you can as well go into the merits and demerits of it.

Mr. Speaker :— Let us go point after point. You say this is unconstitutional, being derogatory to the provisions under Article 13 of the Constitution.

Sri C. V. K. Rao :— That is also my contention.

Mr. Speaker — 'Being derogatory and in violation of the fundamental rights', then, no citizen can be subjected to any kind of tax?

Sri C. V. K. Rao :— Not any kind of tax. When we impose tax, it should not be penalizing the citizen. We impose a tax in order to get revenue for the State, in order to get certain revenue that is not collected; we try to collect it.

Mr. Speaker :— What Art. 13 says is this : "The State shall not make any law which takes away or abridges the rights conferred by this Part and any law made in contravention of this clause shall, to the extent of the contravention, be void." 'By this part' means the fundamental rights. What are the fundamental rights which are being offended by this law?

Sri C. V K. Rao :— That is punishment, that is penalty that is imposed for which there can be no validity. For example, you cannot impose two penalties for the same crime. Here, they try to impose a particular tax and now going back to give retrospective effect in order to have a thing that is not being done, is bad. That is what I am driving at.

(శ్రీ) కె. గోవిందరావు :— అధ్యక్షా, Privilege Motion కు సంబంధించి ఒక విషయము మాత్రము మనవి చేయదలచుకొన్నాను, ఇప్పుడు notes on clauses అని యిచ్చినప్పుడు it goes as a part of the objects and reasons ఈ బిల్లుకు అట్లా యింతవరకు యివ్వలేదు అనుకోండి. ఒకచేళ చాసిలో objects and reasons ఇచ్చినపుడు చాసిలో యిచ్చిన వివరణ సహజముగా objects and reasons లో ఒక భాగంగా వస్తుంది. ఇంతవరకు వసూలుచేసిన మొత్తమును validate చేయడానికి మాత్రమే చేస్తున్నామని ఇందులో తెలియచేశారు. కాని actual గా జరుగబోతున్నది అది కాదు. కొన్ని వేల మంది సామాన్యమైన బెల్లము ఉత్పత్తిదారుల నుంచి 1963 నుంచి వసూలు చేయడానికి హక్కు తీసుకొంటున్నారనేది ఈ బిల్లు ద్వారా వచ్చే సమస్య. ఈ ప్రధానమైన సమస్యను విడిచిపెట్టి కేవలము ఇంతవరకు వసూలు చేసినది validate చేయడానికి మాత్రమే ఈ బిల్లును తీసుకుని వస్తున్నాము అన్నట్లుగా చూపించడము, చేసేది వేరుగా వుడడము అనేది వచ్చినపుడు అది breach of privilege క్రింద వస్తుందనేది రత్నసభాపతిగారు చెప్పారు. 10 వేల లోపు turn over వున్నవారు వేలమంది వున్నారు. ఈ అమెండుమెంటు బిల్లుద్వారా 1963 నుంచి వసూలు చేసే అధికారం తీసుకొంటున్నారు. అయినప్పుడు మనము చెప్పేదానికి, క్లాజులలో వున్నదానికి తేడా వున్నది కాబట్టి ఒక విధంగా చూస్తే mislead చేసే పద్ధతిలో వ్రాయబడివున్నదని నా ఉద్దేశ్యము.

(శ్రీ) యస్. వేమయ్య :—అధ్యక్షా, రత్నసభాపతిగారు, రావుగారు మాట్లాడిన తరువాత, తమరు కొంచెము constitutional point చెప్పారు అనుకోండి. అసలు విషయము i vert అయినది. అసలు privilege motion అవునా కాదా అనేది ప్రధాన విషయము. Constitutional point తరువాత వచ్చినదనుకోండి ఈ amendment bill validate చేయడానికే తేబడినదని సభ్యులు అర్థము చేసుకొన్నది. ఇది చిన్న అమెండుమెంటు. దీనిమీద ఏమీ వుంటుంది అని అనుకొన్నాము. Validation కొరకు అని ఇంతకుముందు

వచ్చినది. కాని అది ఎట్లా mislead చేస్తుంది, ఎట్లా misrepresent చేస్తుంది అంటే మొదట అనుకొన్నదానికంటె మరొక రీతిగా దీనిలో వ్రాయడం జరిగింది. అగ్రికల్చరిస్ట్సుమీద ఏమీ వేయము అని, 10 వేల రూపాయల turn over వారికి పడుతుంది అన్నారు సరే వారు తప్పించుకొని పోయారు పరిణామంగా అయినా కాని. ఇది validate చేసుకోడానికే అని అర్థము చేసుకొన్నాము కాని ఒక రూపాయ, రెండు రూపాయల విలువగలిగిన జాగరీ తయారుచేసే రైతుగాని ప్రతి ఒక్కరుకూడ ఏజంటా. కమీషను ఏజంటా, డీలరా అనేదానికి రైతుకూడ స్పష్టముగా దీనిలో వచ్చేటట్లు కన్పిస్తున్నది. మొదట రైతు పైన రాడేమో. వ్యాపారస్థులమీద పడుతుందేమో అని అనుకొన్నాము. ఆ విధంగా mislead చేసినట్లుగా కన్పించినది. అందువల్ల రత్నసభాపతిగారు చెప్పినది ఆలోచించాలని, దీనిలో privilege వున్నదని నేను మనవి చేస్తున్నాను.

Sri A. Madhava Rao :— I want to make one submission, Sir. Notes is something other than misleading. Ambiguity is something other than misleading. So, the only point is...

Mr. Speaker :— I would like to understand things clearly before we proceed in the matter. It looks as though the Government want to give retrospective effect from the year 1963. From Clause 3 it is not clear. It only says : "Provided further that a dealer in jaggery shall pay a tax at the rate of three paise on every rupee of his turnover irrespective of the quantum of turnover". It will apply so far as future is concerned.

Mr. Speaker:—Then, clause I says: "Section 3 shall be deemed to have come into force on the 1st August, 1963..." That means, this shall have retrospective effect; it should be deemed to have come into force from 1-8-'63. Now, let us proceed.

(శ్రీ) బి. రత్నప్రభావతి:—"ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ క్వాంటమ్ ఆఫ్ టర్నోవర్" అని బిల్లులో వుంది. మెయిన్ ఆక్టులో లెస్ దాన్ 10 వేలు టర్నోవర్ వుంటే వారిపై టాక్స్ వేయటానికి వీలులేదని వుంది. ఇట్ హాజ్ టు ఎఫెక్ట్స్. ఇదివరకు మెయిన్ చూక్టులో వున్న పదివేలు టర్నోవర్ వుంటే అందులో కొంత వసూలు చేయకుండా వున్నారు కొంత వసూలు చేశారు వసూలు చేసినదానిని వాలిడ్ చేయాలని ఇక్కడ తీసుకువచ్చాను. హై కోర్టు డెసిషన్ వల్ల వసూళ్లు ఆగి పోయాయి. అవన్నీ వసూళ్లు చేసుకోటానికి ఈ బిల్లు వల్ల అధికారం వచ్చింది. టర్నోవర్ లేకుండానే ఒక్క రూపాయి జాగరి ప్రొడ్యూస్ చేసివ వారిపైకూడ టాక్స్ వేయటానికి ఈ బిల్లువల్ల వీలుగలుగుతున్నది. That limit 'irrespective of the quantum of turnover' is not there. 'With ceiling over and above Rs. 10,000 turnover,' that portion has been taken out now, with the result ఈ ఎమెండింగ్ బిల్లువల్ల సీలింగ్ తీసివేసి ఒక్క రూపాయి కాని అర్ధ రూపాయి కాని జాగరి ప్రొడ్యూస్ చేసిన వాడల్లా టాక్స్‌కట్టాలని అర్థమవుతుంది.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఒక్క రూపాయికి మూడు పైసలు అని వుంది.

(b) the reasons for entrusting the work to the private presses while there is up-to-date machinery and equipment with the Government presses:

(c) whether the Government proposes to undertake entire Government printing work to be printed in the Government presses alone: and

(d) if answer to (c) is a nagative, the reasons therefore?

The Minister for Industries (Sri B. V. Gurumurthy): –

(a) 1964-65 Rs. 6,22,785-40
1965466 Rs. 5,77,615-81
1966-67 Rs. 11,12,278-30

Clauses (b) (c) and (d):—According to the Printing Manual, Printing of certain works like Sessions Judgemen's, Crime and Occurence sheets etc.. at private presses is permitted. Besides, this, works like printing of Electoral Rolls, High Court cases Nominal Rolls for Government Examinations etc., the printed copies of which are required within a specified period, are given out to private presses, as it is not always possible to keep to the schedule owing to other urgent and top-priority jobs. The press has to handle during a year to the tune of 1.50 lakhs of Royal Octave pages, where as its installed capacity is to undertake only one lakh and five thousand pages. Thus, the installed capacity of the press is inadequate. The Press does not possess upto-date machinery and most of the machinery requires replacement due to old age. It is therefore not possible to eliminate private printing altogether.

(శ్రీ) ఎన్. వేమయ్య :—గవర్నమెంటు ప్రెస్‌కు కావలసిన మెషినరీ కొంత వుంది. అది ఊరికే పడేసి ఎండపు ఎండడం, కాసకు రవడం జరుగుతోంది. సక్రమంగా వినియోగించడంలేదు. ఇది పదేపదే వస్తుంది. ప్రయివేటు ప్రెస్సులకు 6 లక్షలు వుంటే—సంవత్సర సంవత్సరానికీ దీనికి ఉన్నటి గవర్నమెంటు ప్రెస్సుకు ఎంకరేజ్ చేసుకోవాలి కదా. 65-66 లో 5 లక్షలు అయితే, 66-67 లో 11 లక్షలు ప్రయివేటు ప్రెస్సులకు అప్పడం న్యాయం కాదు. మెషినరీకూడ ఇనాడిక్వేట్ అని చెప్పినట్లుగా వున్నది. మదరాసు నుంచి మనకు రావలసిన మెషినరీ పూర్తిగా వచ్చిందా? స్పషలు ఆఫీసరును వేసి పటిష్టముగా నడుపుతామని పదేపదే హామీలు యిచ్చినప్పుడు—ఆ స్పెషల్ ఆఫీసరు రిపోర్టు ఏమైనదో, ఇంప్లిమెంటేషను ఏమైనదో చెబుతారా?

(శ్రీ) బి. వి. గురుమూర్తి :—రానురాను ఎందుకు ఎక్కువ అవుతోంది అన్నారు. ప్రధాన కారణాలు మనవిచేశాను. ఇంపుతో ఎక్కువ డబ్బు ఎలక్షనుల గురించి ఖర్చు చేయడం అయింది. 64-65, 65-66 4 లక్షల 26 వేలు, 4 లక్షల 32 వేలు అయింది. ఇయర్ ఆఫ్టర్ ఇయర్ ఇది వార్నల్ రివిజను, 66-67 లో ఎలక్షను పీరియడు. కనుక ఫుల్ రివిజను అవ్వడం వేరే వార్నల్ రివిజను కంటె—అంతకుముందు సంవత్సరం 4 లక్షల 32 వేలు అయితే యీ సంవత్సరం ఎలక్షను పీరియడులో 9 లక్షల 56 వేలు అయింది. సెన్సస్ ఫిగ్యులు 57, 48, 40—ఇది బ్రేక్. హైకోర్టు 80 వేలు, 42 వేలు, 80 వేలు—మొత్తం

Sri A. Madhava Rao : — There is only one point to be decided-whether there is privilege or not. So far as we are concerned, the point is whether a statement made in notes would amount to privilege or not, whether it is a misleading statement or not. The Government have set out certain sections and seek to amend them. The point would be whether what has been stated in the notes would be misleading statement, with reference to the amendment that is carried out. What is misleading, that section alone has been set out. The reason for it is, the Government have not further amplified or made any statement of it. So much so, the Notes by itself will not constitute part of the amendment bill. Therefore, if in the statement of objects and reasons that it has been specifically set out, and by reason of it we are amending it, then there would have been some force in it. As matters stand, it is only a note that is given for reference while introducing the Bill. That is why. this note as such would not have any effect otherwise than what is stated in it. Even saying for arguments sake that it is a statement, it does not amount to a mis-statement.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—మాధవరావుగారు లాయరు కాబట్టి అర్థం చేసుకోగలరు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—లాయరుగా మాట్లాడడానికి వీలు లేదు.

మిస్టర్ స్పీకర్ :—మాధవరావుగారు మర్చిపోలేదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—స్పీకరుగారు లా మర్చిపోయారు. ముఖ్యమంత్రిగారు మర్చిపోయారు. మేము లాయర్స్‌గా మాట్లాడవచ్చు. అది సరే, ఇప్పుడు దీనిలో 'So as to validate the collections of tax on Jaggery already made from the agents' అని అన్నారు. దానిని చేస్తున్నామనే దాని మీద మెయిన్ పాయింట్ ఎప్పుడైతే తీసుకువచ్చారో ఇంతవరకు చేసింది వాలిడేట్ చేశామని వదిలి పెడితే తప్పిపోయేది. దానితోపాటు ఎప్పుడైతే వాలిడేట్ చేస్తారో దానికి ఇన్‌హెరెంట్‌గా చెల్లించని వారిమీద కాని దానిలో ఏదైనా మార్పు తీసుకువస్తే ఆ సర్కిల్ వాడికికూడా వస్తే వాడికికూడా ఇవన్నీ వస్తాయి. యాక్టుయొక్క ఉద్దేశం ఏమిటంటే ఇదివరకు చేసింది హైకోర్టు ఇన్‌వాలిడ్ చేసింది కాబట్టి ఆ మొత్తంవరకు చాలిడ్ చేసామని కాని ఆ స్కోప్‌కు మించి ఈ పేరుతో మొత్తం అంతా ఎందుకు రోప్ చేశారు? అందువల్ల మీరు చెప్పిన దానిని మళ్ళపరచి చేశాను అని వారి పాయింటు. దానిమీద మనం ఆలోచించవలసింది ఒకటి వుంది. ఒక యాక్టు చేసినప్పుడు దానిలో కాన్సిక్వెన్సెస్ వున్నప్పుడు అది క్లియర్‌గా పెట్టకుండా, డైరెక్టు ఇంప్లికేషన్స్ చెప్పకుండా వున్నందువల్ల వచ్చిన నష్టం ఏమవుతుందంటే ఇది ఇంతే కావాలనుకొన్నాము. చర్చించారుకదా అన్నారు. ఇందాక చర్చలోకూడా ఇటువంటి పాయింటు వచ్చింది. చెల్లించినవాడు బయట పడతాడు. చెల్లించనివాడు తప్పించుకోలేడు. ఇటువంటివి రాకుండా వేయాలి.

Sri K. Brahmananda Reddy :— Now, I do not want to go into too many technicalities. First, obviously, prima facie there is no breach of privilege. The second point is, the Notes and Clause are not part of the Act. They are intended to help, to the extent possible, the understanding by Members, of the Clause. It is only to help the Members. If in helping, only one portion of the thing is highlighted and another portion, the effect of which was not required, the intention is omitted, that does not mean that we are misleading the House. You might remember also in which your honourable self had a share, viz. our intention is not to give back to all those multitude of growers who might have manufactured jaggery; that is not our intention; our intention is to see that what has been struck down by the High Court is validated. That is the main point. Then, if it has some effect relating to the producer-farmers, last time we said we will consider it — with regard to the exemp-tion, how it should be done. how it should not be done. Therefore, Sir, in today's meeting also where I invited all our friends, so that we can understand it at closer quarters in a room where a number of officers including those of the Law Department are present, we considered what should be done in the present Act to achieve our object. Our object is to see that sales tax authorities do not have the power to take action on the producers or farmers who have effected sales from 1-4-1963. దానికి కాంప్రెహెన్సివ్‌గా మాట్లాడి తీసుకువస్తున్నాము. It is under roneo. It will come. That is why I have requested you to take that clause towards the end. Now other clauses can be gone through

Sri K. Govinda Rao:—I have to make one submission. ఇప్పుడు ముఖ్యమంత్రిగారి రూమ్‌లో కాసేపు మాట్లాడినప్పుడు వారేమి చెబుతున్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేశాము కాని. మాకు పూర్తి ఫారమ్ తెలియలేదు. అనేక చట్టాలకు లోబడి మనం తయారు చేసుకోవడం, వాటిలో లెకూనా వుండటం, ఆవరాబాదరాగా సెలక్ట్ కమిటికూడా వేసుకోకుండా తొందరగా పాస్ చేసుకోవడం. హైకోర్టులో చాలెంజ్ చేసిన తరువాత పోవడం మళ్ళీ మార్చుకోవడం జరుగుతున్నది. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇప్పుడు కూడా కొన్ని సమస్యలు వున్నాయి. తమ దృష్టికి ఒకటి రెండు తీసుకువస్తాను. ముఖ్యమైన కాన్‌స్టిట్యూషనల్ సమస్యలు వాటిలో వున్నప్పుడు తొందరపడి ఈ సమస్యను డిస్కషన్‌కు తీసుకువచ్చి, స్టడీ చేయటానికికూడా వీలులేకుండా చేస్తే ఎలా? కోనియోలో వున్న ఎమెండ్‌మెంట్ మాకు తెలియదు. అవకాశం లేకుండా ఇంప్లికేషన్స్ ఏమిటో తెలుసుకొనే అవకాశం సభ్యులకు లేకుండా ఇవాళ ఇంత తొందరపడి చేయడంకన్నా మళ్లా వాయిదా వేయడం మంచిదని మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—Now, I request the Chief Minister to reply to the debate on the First reading of the Bill.

శ్రీ జి. లచ్చన్న :—అయితే యిది వెనక్కు నెట్టివేయడంకాదా? గోవిందరావుగారు చెప్పినది తమకు తెలిసినదే. చట్టములో తప్పు ఉంటే

న్యాయస్థానం అది తప్పు అని నిరూపణ చేసినప్పుడు అది కప్పిపుచ్చుకొనుటకు మళ్ళీ ప్రయత్నం చేస్తున్నారు. Democratic గా న్యాయమైన పద్ధతిన సరిదిద్దుటకు ప్రయత్నించుటలేదు. ప్రభుత్వం వసూలు చేసినటువంటిది తప్పు అని కోర్టు చెప్పింది కాబట్టి దానిని వెనక్కిందమార్చుకొంటామని మళ్ళీ తేవడం యీ ప్రభుత్వానికి అలవాటైపోయినది. ఇప్పుడు మమ్ములను చీఫ్ మినిస్టరు గదిలోకి పిలిచారు. కాని ఆఫీసర్సు ఏమి చెబుతున్నారో చీఫ్ మినిస్టరుగారు ఏమి చెబుతున్నారో వారికే ఏమీ అర్థముకాని రీతిగా ఉన్నది. ౬%, ౬% బహు మానాలక్రింద మార్చడం, పేర్లు మార్చడం 'రైతు' అనేది మార్చి ఏజెంటు పేరు పెట్టి వసూలు చేయడం అంతా గజిబిజిగా ఉన్నది. అటువంటి యీ బిల్లు యిప్పుడే పాస్ కావాలని పట్టుబట్టడం మంచిదికాదు, న్యాయంకాదు.

(శ్రీ) కావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, అక్కడ చర్చకు రమ్మంటే మేము వెళ్ళాము. ఇందులో చాల ఇబ్బందులున్నవి. అసెంబ్లీ చుట్టూంగా ఆలోచించి legal matters కూడ బాగా clarify చేసుకొని comprehensive గా చేసి తేవాలి గాని హడావిడి చేస్తే మళ్ళీ చిక్కులు రావచ్చును. కనీసం దీనిని సెలెక్టు కమిటీకి అయినా పంపండి. మా వైపునే కాదు; Departmental వైపున కూడా వారు clear గా understand చేసుకొన వలసినస్థితి ఉన్నది. ఇప్పుడు postpone చేసి సెలెక్టు కమిటీకి పంపవలసినదిగా చెబుతున్నాను.

(శ్రీ) ఎ. మాధవరావు :— అధ్యక్షా! చీఫ్ మినిస్టరుగారు అందరినీ పిలిచినప్పుడు అమెండ్ మెంటుగురించి ఇదమిద్ధంగా ఆఫీసర్సు కూడ చెప్పలేక పోయారు; ఉన్న loopholes lacuna ఏవీ explain చేయలేకపోయారు. కనుక యిప్పుడు త్వరపడి దీనిని push up చేసేబదులు select committee కి పంపి ప్రతిపాయింట్ verify చేసుకొని జాగ్రత్తగా రూపొందించి తీసుకురావాలి. లేనిచో హైకోర్టుకు వెళ్లడం, వారుకొట్టివేయడం. మళ్ళీ retrospective effect తో అని తెవడం— యీ క్రమంలో కాకుండా శాశ్వతంగా ఒక పంథాలో ఆలోచించి తేవడం మంచిదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు:— అధ్యక్షా, మీరుచెబితే వింటారు; సెలెక్టుకమిటీ వేయనుసండి.

(శ్రీ) పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి గదిలో ఏమిచెప్పారో లీడర్సుకు అర్థంకాలేదు. అవతల వారికీ అర్థం కాలేదు. ఆ అమెండ్ మెంట్ ఏమిటో అందరికీ అర్థంకావాలి కదా? Sales tax పోయి purchase tax అంటున్నారు. ఆఁచేటో లోనియోఁతో ఉన్నదంటున్నారు. ప్రభుత్వం తేచ్చేది ప్రతిదీ హైకోర్టు కొట్టివేయడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్:— ఇటు వైపు వారికి (ప్రభుత్వం వైపు) బాగా అర్థం అవుతుంది; వారు చెప్పేది మీకు (ప్రతిపక్షాలు) అర్థంకాదు.

(శ్రీ పి. సుబ్బయ్య:-- వారికి అర్థం అయినదని చెప్పమనండి.

(శ్రీ ఎ. మాధవరావు:— వారికి అర్థంకాదు.

(శ్రీ కె. గోవిందరావు :— వారు మాట్లాడు కొన్నతరువాత అమెండ్ మెంట్ రూపములో తెస్తామన్నారు, మరి ఆ అమెండ్ మెంట్ ఏమిటో తేకుండ ఎట్లా అర్థం చేసుకొనడం? మాకు అర్థం కాదనడం సబబుకాదు. వారు అమెండ్ మెంట్ తెస్తే ఆలోచించడానికి అవకాశంఉన్నది.

Mr. Speaker:— It is being redrafted.

(శ్రీ కె గోవిందరావు:-- మేము స్టడీ చేయుటకు గంటగాని లేక అర గంటయినా మైముయివ్వాలి.

Mr. Speaker:— The Chief Minister has requested that it may be taken up towards the end. After that is re-drafted, it will be circulated to the Members; some time will be given to you; because you are experienced politicians you will understand it in no time; then you will discuss about it.

(శ్రీ కె. గోవిందరావు .— అలా అనకండి. There are certain things with legal implications and we require time to understand. Constitutional aspects కూడ ఉన్నవి; implications చూడాలిగదా ?

(శ్రీ సి. వి. కె. రావు:— వారుకూడ మాకు చెప్పారు గట్టిగా వాదించమని, oppose చేయమని చెప్పారు.

(శ్రీ ఎమ్ వెంకటనారాయణ :— అధ్యక్షా! తమరు చెప్పినట్లు యింకొక నెల్లాళ్లు మైము యిచ్చినా వారికి అర్థంకాదు. 20 రోజుల క్రిందట యిది వచ్చినప్పుడు మైముయివ్వడం జరిగింది. చీఫ్ మినిస్టరుగారు చెప్పారు. అసలు ఉద్దేశం చెరుకుపండించే రైతుమీద డైరెక్టుగా కొక్కు పడకుండ ఉండేట్లు, కలెక్ట్ చేసే ఏజంట్సుమీద పడేట్లుఉంటుంది తప్ప, వది ఎగ్గొట్టండి చెరుకు పండించి రిటా బెల్లంచేస్తే మీద కొక్కులేకుండ ఉడడం—దీని పరమ ఆశయా లన్ని జిల్లాలనుంచి వచ్చినవారు అడిగేది అదే కనుక ప్రభుత్వానికి రెవిన్యూ రాకుండ చేయడమే పరమ ఆశయంగా కలవారికి నెలకాదు, మూడు నెలలు యిచ్చినా అర్థంకాదు.

(శ్రీ ఎస్. వేమయ్య:— అధ్యక్షా! గౌ. సభ్యులకు నెల, రెండు నెలలు, మూడు నెలలు మైముయిచ్చినా అర్థంకాదని చెప్పడం సరైనదికాదు. అదిబాగు withdraw చేసుకోవాలి.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వెంకటనారాయణగారు చెప్పింది- నేను withdraw చేస్తున్నాను—వారు చెప్పింది.....

మిస్టర్ స్పీకర్ :—వెంకటనారాయణగారు చెప్పింది withdraw చేసినా చేసుకపోయినా మీరు (ముఖ్యమంత్రి) పెట్టింది withdraw చేసుకుంటే ఏ బాధ లేదు ! (నవ్వులు)

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అర్థం కాకపోవడం కాదు, బాగా అయినది.

శ్రీ జి లచ్చన్న :—ఆయన ఏకసంతగ్రాహి. ఆయన అంత అర్థంచేసుకొని చెప్పినదానిని మీరు (ముఖ్యమంత్రి) withdraw చేస్తానంటే ఎంత అవమానం? ముఖ్యమంత్రి నోటిలోనుంచి మాట రాగానే దాని పూర్తి భావం ఆయన మనస్సులో ముద్ర పడిపోతుంది. కనుక అది withdraw చేస్తామంటే ఆ గౌ॥ సభ్యునకు ఎంత అగౌరవం?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆయన అన్నది వ్యాఖ్యానంగా అన్నాడు; అర్థం కాదని కాదు, అర్థం కాలేదని అంటారనే భావంలో అన్నాడుగాని —

శ్రీ జి. లచ్చన్న :—ముఖ్యమంత్రిగారి ఆర్గ్యుమెంటు ఎలా ఉన్నదంటే— అది తప్పేగాని మరొక పది తప్పులు కలిపి చెప్పినమాట అన్నట్లున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆయన చెప్పినది మూడు నెలలయినా అర్థం కాదంటే—భావం అర్థం చేసుకోలేరని కాదు; అర్థం చేసుకోవాలనే మనస్తత్వం లేదు కాబట్టి —

శ్రీ జి. లచ్చన్న :—సభానాయకులకు జ్యోతిష్ శాస్త్రముకూడ వచ్చు ననుకోలేదు. మా మనస్తత్వంకూడ వారు రాత్రి నిద్రలో తెలుసుకోగలిగిన జ్యోతిష్ శాస్త్రం వారికి తెలుసునన్నమాట—

Sri K. Govinda Rao :—Is the hon. Chief Minister prepared to agree to the explanation given by Mr. Male Venkatanarayana? మాలే వెంకటనారాయణగారు చెప్పిన విషయం తమరు అంగీకరిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అది వినలేదండి. అధ్యక్షా, ఇపుడు డిస్కస్ చేసినాము. డిస్కస్ చేయకపోవటము, అర్థం కాకపోవటము కాదు పాయింట్. అక్కడ ఉన్నవారందరికి అర్థం అయినది. దానిప్రకారం ఒక అమెండ్‌మెంట్‌ను మేము వ్రాశాము. రోనియో అయిపోయింది. ఇస్తున్నాము కూడ.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఒక చిన్న ఎక్స్‌ప్లనేషన్. గతిలో మేము అందరం కూర్చున్నాము, అందరికి అర్థం అయినది, దానిప్రకారము తెచ్చిన అమెండ్‌మెంట్ అని చెప్పటం—అది సత్యానికి ఫేక్ట్స్‌కు దూరమైన సంగతి. మేము అనుకొన్న ప్రకారంగా తెస్తున్నాము అని చెబితే సరిపోతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అర్థం అయినది అని అన్నానుగాని దానిని మీరు ఒప్పుకొన్నారని అనలేదే.

శ్రీ జి. లచ్చన్న :—అందరికి అర్థం అయినది; ఆ అర్థమైనదానిప్రకారం అమెండ్‌మెంట్ తెస్తున్నాము అని చెబితే ఎట్లా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మేము ఏదైతే చెప్పినామో, ఆక్కడ లా ఆఫీసర్స్‌కాని మనవాళ్లుకాని ఏదైతే చెప్పినారో అది మనందరికి బోధపడింది.

అది కొందరు ఒప్పుకోవచ్చును; కొందరు ఒప్పుకోకపోవచ్చును. అది వేరే విషయము. అర్థం కాలేదు అనటం అది కరెక్ట్ అయిన మాట కాదు. అర్థం అయినమాట నిజమే. అది ఒకవిధమైనటువంటి ఆమోదము తో అమెండ్ మెంట్....

(శ్రీ జి. లచ్చన్న :—ఒకవిధమైనటువంటి ఆమోదము—అని మంత్రి గారు మృదువైన భాష తెచ్చిపెట్టి ఎందుకు ఊరికే యీ చర్చ, తర్జనభర్జన చేస్తారు? మాకు కావలసినది మేము పెట్టుకొంటున్నాము అని సూటిగా ఒకమాట చెబితే యీ తగువూ లేదుకదా. అక్కడ ఏకీభవమైన ఆమోదము లేదు అక్కడ ఏకీభవమైన ఆమోదము ఉన్నది చెప్పండి?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పోనివ్వండి—మేము మీకు అర్థము చేయించాలని.....

(శ్రీ జి. లచ్చన్న :—మాకు టోపీ కొట్టాలని ప్రయత్నం చేశారన్నమాట ఫేక్ట్. మీ టోపీ మాపీద పెట్టటానికి ప్రయత్నం చేశారు. కాని అది కుదరలేదు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎవరికి ఎవరు టోపీ పెట్టగలరు? ఎవరికి ఎవరు టోపీ పెట్టేవారు లేరు. అట్లా ప్రయత్నం నేను చేయను. చేసినా ప్రయోజనం లేదు. ఉన్నటువంటి విషయం—శాసనసభలో తర్జన భర్జన లేకుండా సాధ్యమైనంతవరకు అది మనం అండర్ స్టాండ్ చేసుకొని మీకుగాని మాకుగాని ఏదైతే మనస్సులలో ఉన్నదో దానిని ఎట్లా మనం సేఫ్‌గార్డ్ చేసుకోవాలనేటటు వంటి దృష్టితోనే ఆ సమావేశాన్ని పిలవటం జరిగింది. ఆపర్పస్ మేము ఎచీవ్ చేశామని మేము అనుకొంటున్నాము, అని అనుకోవలసినపనికూడ వారికి మనవి చేస్తున్నాను. మనం మిగతా క్లాజులు పరిశీలన చేస్తుంటే—అపుడు అమెండ్ మెంట్ ఇస్తాను. అది కన్సిడర్ చేయవచ్చును. అందులో ఏదైనా సాధకబాధకాలు ఉంటే చెప్పవచ్చును. అందులో ఎదైనా ఇల్లీగల్ ఉంటే, ఇబ్బంది ఉన్న విషయాలు ఉంటే చెప్పవచ్చును.

(శ్రీ ఎ. మాధవరావు :—మీరు ఒక అమెండ్ మెంట్ ఇస్తే—ఇప్పటికిప్పుడు మేము సులభంగా అర్థం చేసుకోటానికి వీలు వుంటుందా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీరంతా అష్టావధానం చేసే పెద్దలు. ఇది అర్థం చేసుకోలేమంటారా?

Mr Speaker :—The hon. Chief Minister may please reply to the points raised in the discussion on the first reading.

Sri K. Brahmananda Reddy :—I will reply to the points during the clause-war discussion. అధ్యక్షా, ఇపుడు నేను జనరల్ రిప్లయి కాకుండా క్లాజు బై క్లాజు చర్చవస్తుంది కాబట్టి—ప్రతి ఒక క్లాజుకు అమెండ్‌మెంట్స్ ఇచ్చినా, లేక గౌరవసభ్యులు ఏదైనా అనుమానం చెప్పినా—దాని విషయంలో సమాధానం చెబుతాను ఊరికే జనరల్ రిప్లయి చెప్పే దానికంటే పాయింట్ బై పాయింట్ అమెండ్‌మెంట్ బై అమెండ్‌మెంట్ చెబుతాను.

Sri K. Govinda Rao :—Now that we are proceeding with the consideration of this Bill, I am rising on a point of order.

అధ్యక్ష, నా పాయింట్ ఏమిటంటే- ఇది కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధంగా మనం తయారు చేసుకొంటున్నాము అని, నేను మొట్ట మొదటనే సబ్‌మిట్ చేశాను;—కొంత టైమ్ ఇచ్చి జాగ్రత్తగా దీనిని ఆలోచించుకొన్న తర్వాత దీనిని కన్‌సిడర్ చేయడం చాలా మంచిది అని. దీనిలో చాలా సమస్యలు ఉన్నవి అని, మనం నెమ్మదిగా తాపీగా ఆలోచించుకొని చేద్దామని అన్నాను. కాని, అలా కాకుండా జరిగిపోతున్నది. కాబట్టి నేనుఇక్కడ రెయిజ్ చేస్తున్న పాయింట్ ఏమిటంటే—మనం తెచ్చి ఇది మన కాన్స్టిట్యూషన్‌కు విరుద్ధంగా చేస్తున్నాము అన్నది నాయొక్క ఉద్దేశ్యము. ఎలాగ అంటే—మొట్టమొదట—ఆర్టికల్ 13లో ఏమిఉన్నదంటే—"The State shall not make any law which takes away or abridges the rights conferred by this Part and any law made in contravention of this clause shall, to the extent of the contravention, be void." తర్వాత ఆర్టికల్ 20 లో ఏమి ఉన్నదంటే—"No person be convicted of any offence except for violation of a law in force at the time of the commission of the act charged as an offence, nor be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force at the time of the commission of the offence."

Mr. Speaker :—You say it is against Art. 13 of the Constitution. Please try to enlighten me. If this amending Bill is against Art. 13 of the Constitution, the original Act itself is against the Constitution. Is it not ?

Sri K. Govinda Rao :—No, Sir.

Mr. Speaker :—What about the original Act ? Do you say that it is in accordance with the Constitution ?

Sri K. Govinda Rao :—It is in accordance with the Constitution.

Mr. Speaker :—This Bill seeks to amend some of the sections of the original Act. So, why do you say that it is in contravention of the Constitution ? How do you say that ? If you say that this Bill which is sought to be passed in contravention of Art 13 of the Constitution, then, the original act itself must be against the Constitution.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్ష, 3 వ క్లాజు ఉంది.

మిష్టర్ స్పీకర్ :— మూడవ క్లాజు వేరేచంగతి. He is saying that it is very amending Bill which seeks to amend the original Act is in contravention of Art. 13 of the Constitution.

(శ్రీ) వి. రత్నసభాపతి :—మెయిన్ యాక్టులో 30 వ సెక్షన్ ఉంది. అది పీనల్ సెక్షన్. ఆ సెక్షన్‌నుబట్టి—If one fails to pay, he is liable for punishment. It is a penal clause.

Mr. Speaker :— We will come to Art. 20 later on. The Member has raised one point. What he says is, the present clause which is sought to be passed is against Art. 13 of the Constitution.

Sri K. Govinda Rao :—I am trying to explain.

Mr. Speaker :—Let us first dispose of Art. 13. Art. 13 says: "The State shall not make any law which takes away or abridges the rights conferred by this Part and any law made in contravention of this clause shall, to the extent of the contravention, be void." 'That means, it shall not be in contravention of the fundamental rights, under this part. Your contention is that this amending Bill is against the spirit of Art. 13 of the Constitution. If you say that, that means the original Act which they want now to amend by this Bill must also be against the Constitution.

Sri K. Govinda Rao :—Not necessarily.

Mr. Speaker :—Why not? If this law is against the provisions of Article of the Constitution, then the original Act must also be against Article 13.

(శ్రీ) కె. గోవిందరావు :—ఎందుకో చెప్పుతాను.

Mr. Speaker :—We are not concerned with the effect of the amendments. Whatever the effect of the amendments may be, this Bill seeks to amend the original Act. How do you say this is against Articel 13 of the Constitution?

(శ్రీ) కె. గోవిందరావు :—అలా కాదు. Original Act లో లేని కొన్ని అదనపు అంశాలు వీరు తెచ్చారు. ఒక మాట చెపుతాను.

Mr. Speaker :—How do you say that this is against Article 13 of the Constitution?

(శ్రీ) కె. గోవిందరావు :—అది ఎలాగో నేను explain చేయాలి. The State shall not make any Law which takes away or abridges the rights conferred by this part...' అని ఉన్నది. By this amendment Bill the rights...conferred are being abridged or being taken away. That is my point.

Mr. Speaker :—What is the fundamental right of the citizen which is affected?

Sri K. Govinda Rao :—According to Article 20(1), "No person shall be convicted of any offence except for violation of a law in force at the time of the commission of the act charged as an offence nor be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force at the time of the commission of the offence." దీని సందర్భంలో నేను చెప్పవలసినమాట ఏమిటంటే— ఇప్పుడు ఈ Penal Provision మనం చేస్తున్నాము. ఇంతకుముందు 1-8-68 దగ్గరనుంచికూడ దీనికి.....

Mr. Speaker :—You are confusing one with the other. Article 20 says that no person shall be convicted without giving him an opportunity of being heard. That is one thing. The second thing is, no person shall be convicted of any offence except for violation of a law in force at the time ...(Sri Govind Rao :- At that time.) He cannot be committed without any reason or except in pursuance of some section or the other of the law. That is what it says.

Sri K. Govinda Rao :—'No person shall be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force at the time of the commission of the offence.' అని అంటే అర్థం ఏమిటి, what is the effect of those words. 1963వ సం లో రు.10వేలలోపల turn over ఉన్న అతను tax pay చేయవలసిన అవసరంలేదు. మనం క్రొత్తగా retrospective legislation చేసినందువల్ల ఈ amendment bill ద్వారా జరిగేది ఏమిటంటే—10 వేల లోపు turnover ఉన్నవారందరు అనాడు చెల్లించలేదు కాబట్టి యిప్పుడు penalty వేయడానికి అవకాశం వచ్చింది. అంటే దానినిబట్టి జరిగింది ఏమిటి ?

Mr. Speaker :—I am not able to understand. This Article is very clear by itself. What it says is, no person shall be convicted for any offence except for violation of a law in force etc. The second thing is, nor can be subjected to a penalty greater than that which might have been inflicted under the law in force. Now, they want to get a Bill passed under which, of course, they can make penal provisions.

శ్రీ బి. రత్నసభాపతి :—మీరు చెప్పినది వాస్తవమే, 68 వ సంవత్సరం నుంచి యిది retrospective effect యిస్తున్నారు. 1963 సంవత్సరంలో...

Mr. Speaker :—Whatever they do, they must do in pursuance of a law. Because there is no law, they are trying to get a law passed.

Sri B. Ratnasabhapathi :—Can a penalty be imposed with retrospective effect, Sir ? In 1963, a gentleman ought to have paid tax. According to amendment bill — 1938 సంవత్సరంలో మటుకు ఈ సెక్షన్ లేదు. ఇప్పుడు మనం అధికారం తీసుకుంటున్నాము. 68 సంవత్సరంలో నీవు బెల్లం తయారుచేసినదానికి ఇప్పుడు మేము ఈ చట్టం ప్రకారం పన్ను వేస్తున్నాము. ఈరోజు ఈ amendment pass అయి Act అయిన తరువాత 68 సంవత్సరంలో అతను produce చేసిన Jaggery పైన గవర్నమెంటు tax వేస్తే అతను కట్టడు. 68 సంవత్సరంలో ఈ సెక్షన్ లేదు. అప్పుడు offence కాదు. ఇప్పుడు amendment చేస్తున్నాము. కనుక యిప్పుడు కట్టకపోతే offence అవుతుంది. No penalty be imposed with retrospective effect ? It is only in civil law that you can collect anything with retrospective effect. Can penalty be imposed with retrospective effect ? As far as I have understood — I am not a lawyer — according to Section 30 of the main Act లో penal provision ఉన్నది. కనుక యిప్పుడు ఈ Amendment Bill pass అయిన తరువాత 63, 64, 65, 66 సంవత్సరాలలో tax కట్టకపోతే, కట్టడానికి fail అయినవాడ్ని—

He is liable for punishment. Can penalty be imposed with retrospective effect? Does it not offend Art. 20 of the Constitution?

Sri K. Govinda Rao:— There are a number of judgements to the effect that penalty cannot be levied according to a law which was not there in force.

Sri B. Ratnasabhapathi:— The penalty section was not in force at that time.

Mr. Speaker:— Art. 20 is very clear. The point raised by Mr. Ratnasabhaparhi is, can a person be convicted for an offence which was committed some years back according to the Bill which is now going to be passed?

Sri B. Ratnasabhapathi:— It was not an offence at that time.

Mr. Speaker:— Now, supposing, by passing this Bill, if you make that an offence, can a man be subjected to penal consequences for what he has done in the past? That is the point which we are trying to understand. At that time, there was no law; that I can understand.

Sri B. Ratnasabhpathi :— There is a Patna High Court Judgement.

Mr. Speaker: - Let us understand what the Chief Minister has got to say.

(*i*) *Groundnut.—Asiriya Mwitunde,* an African variety was introduced in this country during 1966-67. This variety gives more oil and yield than the indigenous varieties. During 1967-68, an area of nearly 2,834 acres has been covered

with this variety. Even under rainfed conditions, yields of nearly 12 quintals per acre have been recorded against the State average yield of about 3.5 quintals with the indigenous varieties. There is a programme to cover about 6,000 acres with this variety during 1968-69.

(*ii*) *Castor.*—A short duration mutant from H. C. 6 castor variety has been evolved at the Regional Research Centre PIRCOM, Rajendranagar and a programme for the multiplication of this variety has been taken up during 1967-68. The chief merits of this variety are that it has a short duration of 4 to 5 months as compared to 8 months duration of the existing varieties. Nevertheless, it has been found to give a yield of 7 quintals per acre under rainfed conditions. Under irrigated conditions yields upto 15 quintals per acre were also recorded in Rabi season. During 1968-69, it has been programmed to cover nearly 2,000 acres with this new castor variety. Scientists are very optimistic about the future of this variety, which is likely to regain for the country the first place in the world castor market which has been recently lost to Brazil.

(*e*) *Tobacco*:

Tobacco is one of the important commercial crops of the State. Andhra Pradesh contributes about 96% of the total exports of flue cured virginia tobacco from the country. Besides F. C. V. Tobacco, Andhra Pradesh produces exportable types of country tobacco and White Burley. The quality of tobacco produced and exported generally compared favourably with the tobacco produced in other countries.

Flue cured virginia tobacco is mostly produced in the Guntur-Godavari Belt and its neighbouring districts over an area of 3 lakh acres.

The production in recent years has increased from 160 million pounds to about 220 million pounds and by the end of 1970-71, it is expected that the target of 250 million pounds would be reached.

During the year 1968-69, it is envisaged to create an additional production potential of 12.5 million pounds of F.C.V. tobacco. In order to achieve this target, the following programmes are implemented:

(*i*) *Tobacco Extension Scheme.*—The scheme is in operation in Guntur, Krishna, West Godavari and East Godavari districts. The object of the scheme is to take up propaganda and demonstration work and also to educate the cultivators on scientific lines of tobacco cultivation and methods of harvesting, curing, handling and grading and also to effectively persuade them to grow suitable type of tobacco based on soil type.

(*ii*) *Centrally Sponsored Scheme for Development of Exportable Varieties of Tobacco.*—At the instance of the Government of India, the Centrally Sponsored Scheme for development of exportable varieties of tobacco in the light red soils of Kurnool and Nellore districts was introduced during 1966-67 with a view to increasing the production of F. C. V. Tobacco in the State and an area of 489 acres was covered. Subsidies on seedlings and pesticides upto 50% of the cost subject to a maximum of Rs. 20 per acre on each item were provided to the tobacco growers under this scheme. Besides this, a loan amount of Rs. 5,000 including a subsidy of Rs. 1,000 is also provided for the ryots under the scheme, towards contruction of barn for every 10 acres and also a loan amount of Rs. 5,000 including a subsidy of Rs. 1,250 is provided for the ryots towards digging of wells for every 8 to 10 acres.

During 1967-68, the Government have sanctioned the scheme for implementation in Kurnool, Nellore, East and West Godavari districts in an area of 5,000 acres. Besides this, exploratory trials are laid out in the districts of Srikakulam, Visakhapatnam, Krishna and Guntur to see if the soils are suitable for the growing of F. C. V. tobacco so that the cultivation may be extended to the aforesaid coastal districts.

During 1968-69, a target of additional 5,000 acres is fixed for coverage under F. C. V. Tobacco in the light and red soil areas.

(*f*) *Sugarcane*:

Sugarcane Development Scheme is in operation in the State with a view to improving the per acre yield of cane in the 29 cane growing taluks of the 8 selected districts of the State.

The target of additional production for the Fourth Plan is fixed at 15 lakh tonnes of Sugarcane to be produced over an area of 2.70 lakh acres by raising per acre yield of cane from 31.16 tonnes to 36.84 tonnes. The main emphasis in the scheme is on improving the irrigation facilities for sugarcane, as most of the areas under this crop are exposed to severe conditions of drought between March and July of each year. To ensure adequate irrigation during this period, it is envisaged in the scheme to encourage sinking of 12,280 surface wells and filter points in the plan period. Out of the targetted number of 12,280 wells, 10,522 wells are proposed to be sunk in the Sugar Factory Zones.

During the year 1968-69, it is proposed to create an additional production potential of 3.0 lakh tonnes of cane by intensive cane development work.

The Revised Sugar Policy and the Cane Price payable to the Cane Growers.—The revised Sugar Policy announced by the Government of India for the crushing season 1968-69 permits the Sugar Millers to sell 40% of their produce in the free market, subject to the condition that a quantity of 13 lakh tonnes of sugar will be taken over by the Government of India for distribution at controlled price. The purpose of allowing the sugar millers to sell 40% of their production in the open market is to enable them to compete with gur and Khandasari Manufacturers for the purchase of cane.

The Government of India have fixed the minimum cane price to be paid by the sugar factories in the State during 1967-68 season at Rs. 73.67 per metric tonne. In view of the partial decontrol of sugar, this Government have advised the sugar factories in the Co-operative Sector and the Nizam Sugar Factory to pay a price of Rs. 110 per metric tonne for this season. Most of the sugar factories in the private sector have also agreed to fall in line and pay this price for cane.

With the factories agreeing to pay a higher price as mentioned above, almost all the sugar factories are having fairly normal supplies of cane, and upto the end of December 1967, a total quantity of 5,54,496 tonnes of cane was crushed by the nineteen (19) Sugar Factories in the State as against 4,47,802 tonnes crushed during the same period of last year. The season is expected to close with a total crush

of 22 lakh tonnes of cane as against 16 lakh tonnes crushed in the previous year.

(*g*) *Horticulture*:

(*i*) *Integrated Grape Development Scheme in Andhra Pradesh.*—The area under Grape cultivation in Andhra Pradesh, particularly round about Hyderabad, is increasing rapidly. The most popularly grown variety is the "Anab-e-Shahi". On account of huge production under this single variety, the economic return for "Anab-e-Shahi" grapes is likely to decrease in the peak season. In view of this, the Department of Agriculture has recommended to the growers another good variety namely "Thompson Seedless".

Besides undertaking advisory work on the layout, planting, manuring, pruning, harvesting, packing, etc., a few research trials were also undertaken in growers' fields on the use of Gibbarellic Acid in improving the quality of grapes, on pruning and other cultural operations. Besides personal advice given to the Grape Growers on the spot, advice on monthly pruning and plant protection operations are being issued by the Grape Adviser.

(*ii*) *Cocoa Development Scheme.*—Cocoa is both a beverage and a food crop. It is used for manufacturing chocolates, cocoa powder, cocoa butter, etc. The shells of the beans are used as cattle feed or manure. Though introduced in India about 150 years ago, it is of recent origin in Andhra Pradesh. The performance of cocoa is reported to be very encouraging in Andhra Pradesh and also the produce is said to be of very good quality. The development of cocoa in Andhra Pradesh has been taken up as this new crop is of great importance as a foreign exchange earner and there are potentialities for the development of this crop in this State.

At present, cocoa products are being imported into our country and this scheme is intended to explore the possibilities of development of cocoa in the State, with a view to minimise the imports and if need be to export to other centres. For studying the performance of cocoa in Andhra Pradesh, a special development scheme was sanctioned in the year 1965 and the station was located at Sirigiddalapadu near Rampachodavaram an agency tract of East Godavari district.

Two types of Forestero variety of cocoa have been planted for study and so far 7,648 seedlings have been planted since 1st April 1967 in an area of 19.42 acres.

Minor Irrigation:

State Tube Well Scheme.—Under this scheme, power drills and handboring sets are supplied to farmers on hire for sinking tube-wells. There are 38 power drills with the department including a good number of old drills which have served their life period and need replacement. The demand for power drills is great. 746 bores were programmed to be drilled during 1967-68 and a target of 746 bores is fixed for the year 1968-69.

Deepening of Wells.—There are certain taluks in Rayalaseema and Telangana districts where drought is a chronic feature. The rainfall being low and substrata being rocky, the chances of forming tanks or installation of deep tube-wells for exploitation of underground water are very remote. The only measure that can be thought of for affording permanent relief to the people of these areas is deepening of open wells by rock blasting. There are 28 rock blasting units with the department for use on these areas. 336 wells are programmed to be deepened during 1967-68 and a target of 396 wells is proposed for 1968-69.

Soil Conservation on Agricultural Lands:

Dry lands are generally slopy and vulnerable to soil erosion losses. Large parts of these lands are subject to intensive rainfall particularly during the period when there is no crop on land. In view of the undulating surface and absence of vegetative cover during the crucial rainfall period, these lands are exposed to soil and water losses. Further this rainwater instead of becoming useful for crop production is wasted and lost as run-off. Along with the run-off water, the productive top soil is washed away depleting the nutrients of the soils. These water and soil losses can be prevented through systematic soil conservation programmes. It is therefore proposed to cover 4.00 lakh acres of agricultural lands under soil conservation programmes during the Fourth Five-Year Plan.

It is proposed to cover 0.65 lakh acres under soil conservation measures during 1967-68 and the programme for

1968-69 is to cover 0.95 lakh acres by utilising the assistance of land mortgage bank loan scheme.

Land and Ayacut Development in Nagarjunasagar Project:

The main object of the scheme is to reclaim the localised lands in the ayacut area under Nagarjunasagar Project with machinery. It was programmed to take up the levelling work with the machinery in those lands having slope of more than 2%. It was estimated that 230 machines would be required for this work. The Department has imported 101 bulldozers (including 5 graders) so far. A target of 15,250 acres was fixed for this year and during 1968-69 it is estimated that an area of 24,000 acres may be reclaimed with the existing machinery.

The Andhra Pradesh State Agro-Industries Corporation Ltd.:

It has been decided to set up an Agro-Industries Corporation in the State in order to accelerate the development of Agriculture and to ensure supply of various inputs, like farm machinery and improved agricultural implements etc., to the farmers. This Corporation would undertake provision of credit facilities besides organising proper sales and service facilities for farm machinery. All the agricultural engineering activities of the State are proposed to be transferred to this Corporation.

The Corporation has been registered on 5th March 1968 with an authorised capital of Rs. 2 crores share between the State Government and the Central Government in the ratio of 51 : 49 respectively.

Farmers' Forum:

The farmers' forum is a voluntary organisation established now at village level and ultimately linked up at District and State levels. The farmers' forum is an effective link between the farmers of the village and the technical departments. In a village all the farmers join in the forum for effective participation in the Agricultural Development activities which include better utilisation of various production inputs like water, seeds, fertilizers, Plant Protection and also in the techniques of cultivation of high yielding varieties of food

and commercial crops. This farmers' forum ultimately promotes their general economic growth by adoption of the new concepts and techniques of scientific development.

The programme for establishing the Farmers' Forum has been started during the year 1967-68 and so far these forums have been established in 1440 villages. It is proposed to cover the remaining villages in the following years.and thus create a strong farmers' organisation to deal with agricultural problems in the State.

Reorganisation of the District Administration:

The Government considered that if a single authority is created and entrusted with the responsibility at the District level for the fulfilment of the targets of economic growth of the district better results can be achieved.

The Government have accordingly ordered that there shall be a Zilla Development Board for each district with the District Collector as Chairman and the Chairman, Zilla Parishad as member. The Collector is now vested with certain functions and powers exercised by Heads of Departments for proper execution of the programmes. The Government have also constituted a State Development Board to review the work periodically once a quarter and finally to furnish a review annually on the economic growth achieved in each District to Government.

With the present change over at the District level a Deputy Director of Agriculture is appointed for each District to work as Personal Assistant to the District Collector for assisting him in agricultural development in each District and other officers of the Department in the district have been brought under the control of the District Collector.

Andhra Pradesh Agricultural University:

The Andhra Pradesh Agricultural University has decided to introduce Post-Graduate Courses leading to the award of M.Sc. degree in the subject of Foods and Nutrition in the Faculty of Home Science from the beginning of the academic year 1968-69. Steps are being taken to link and extend the Post-Graduate Programme of M.Sc. (Ag.) to the Agricultural Colleges at Bapatla and Tirupathi. Necessary action is being taken to introduce Post-Graduate Courses in four

more subjects, *viz.*, Anatomy, Physiology, Medicine and Surgery in the Faculty of Veterinary Science.

During the current academic year (1967-68), a Nursery School has been started in the College of Home Science and a new dimension has also been given to the work of the College of Home Science by the decision recently taken by the University to start some short courses for the benefit of adult women in subjects like Foods, Nutrition, Textiles and Clothing and Home Management..

Research:

The Andhra Pradesh Agricultural University assumed responsibility for Agricultural Research in Andhra Pradesh with effect from 1st July 1966, the date on which 41 Research Stations and 104 Schemes with the personnel working therein were transferred from the State Department of Agriculture. Subsequently on 1st May 1967, another 12 Research Schemes and Stations with the personnel working in them were also transferred from the Animal Husbandry Department.

A Research Advisory Council is being set up with Scientists and enlightened farmers to formulate programmes and advise the University on problems of farmers. Several co-ordinated schemes in collaboration with the Indian Council of Agricultural Research in important crops of rice, mesta (jute), pulses, Oilseeds, cotton, maize, soil and agronomic practices form part of the University Research Programme. The student research at Post-graduate level has been dovetailed to the problem oriented research and forms part of the over-all research programme.

Extension:

The Andhra Pradesh Agricultural University contemplates the establishment of Agricultural Extension Service for undertaking extension programmes covering the entire State of Andhra Pradesh. It proposes to extend the schemes on a phased programme. To start with, Extension Programme with 4 Subject Matter Specialists and 8 Block Level Extension Officers has been launched in Hyderabad district during 1966-67. With a view to intensify the extension activities under this project, a District Co-ordinating Committee

has been formed with the Director of Extension as Chairman. A scheme for extending the extension programme to the district of Chittoor has also been finalised and it is proposed to be implemented during the current year (1967-68) itself. The hundred National Demonstrations allocated by the Indian Council of Agricultural Research were successfully conducted during 1967-68 with encouraging results. A crop calendar is being issued for the benefit of the farming community.

All efforts are being made to integrate teaching, Research and Extension Programmes in this University. In this direction a significant step has been taken in making the Professor in subject the Head of the Department in his field charged with statewide professional responsibility for Teaching, Reserch and Extension Programmes in the other constituent Colleges and Research Stations in the State, in addition to the administrative control of the Department of the College in which he is located.

A Communication Centre is proposed to be established in collaboration with the Ford Foundation, with the main objects of preparing students at both Under-graduate and Post-graduate levels on basic elements of Agriculture communications theory and practice covering publications, visual technology etc., finding better methods for enlightening the farmers with the latest developments in Research and publication of outstanding works on agriculture especially those following from Research and other activities.

An integrated Farm Development Scheme was launched covering the entire area of 2,500 acres of land at Rajendranagar under the overall charge of a Farm Development Officer, so that the integrated scheme can serve the Colleges as well as the Research Units adequately and also bringing about greater utilisation of the available land for growing more crops.

Expansion of Co-ordinated Rice Project, Establishment of International Sorghum Project, Expanded Livestock Research Programme and Establishment of Farmers' Training Institute are some of the important projects under active consideration of the University.

మమకు కాల్ ఎటెన్షను మోషను ఇచ్చాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ, దీనిపొలిటికల్ ఇంపార్టెన్సు ఉన్నది. నేను [illegible] రోజులయినది. దాన్ని అవకాశం ఇప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—నేను దానిని చాలాసార్లు ఆన్సర్ చేసాను. ఈవిషయం రెండుమూడుసార్లు వచ్చింది. మీరు [illegible] స్టేట్‌మెంటు ఫైల్ చేస్తే...

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—ఒరిస్సా చీఫ్‌మినిస్టర్ అసెంబ్లీ ఫ్లోరుమీద చేశారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—మనకేసు ఇదివరకే మనవిచేశాను. ఇది ఎపుడో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది. It is not discussable. I am not prepared to sit for discussion of the issue at all, because it is there. అని నేను చెప్పాను.

re:Short supply of Kerosene

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, కిరసనాయిలు దొరకక ఇబ్బంది అవుతున్నది. మొత్తం జిల్లాలలో, హైదరాబాదుసిటీలోకూడ చాలా ఇబ్బందిగా ఉంది. దానినిగురించి నేను రూలు 74 క్రింద నోటీసుఇచ్చాను. అదిత్వరగా ఎడ్మిటు చేయించాలని కోరుతున్నాను.

(శ్రీ) పి. సుబ్బయ్య:—మన పారిశ్రామిక జనసంబధ శాఖామంత్రిగారు పదిరోజుల్లో ఎగ్రికల్చర్ లేబరర్స్‌కు రివైజుడు రేట్స్ గురించి స్టేటుమెంటు చేస్తామన్నారు. ఇంతవరకు స్టేటుమెంటు ప్రకటించలేదు. పదిరోజులైనది. ఆస్టేటుమెంటు దయచేసి ప్రకటిస్తారా?

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:—కిరోసిన్ సప్లయిమీద నేను కాల్ ఎటెన్షన్ ఇచ్చానండి.

మిస్టర్ స్పీకర్:—నాకు ఎట్లా జ్ఞాపకము ఉంటుంది? రోజు 20, 30 నోటీసులు పంపించి—నా నోటీసు ఏమైంది అని అడిగితే ఎట్లా చెప్పగలను? నాదగ్గర వచ్చేపైల్స్ అన్నీ రాత్రికి రాత్రియే డిసెపోస్ ఆఫ్ చేస్తాను. అది ఎడ్మిటు అయినదో, డిస్ ఎలో అయినదో మీకు ఎండార్స్‌మెంట్ వస్తుంది. హౌస్‌లో క్వశ్చన్ అవర్ అయిన తర్వాత, నా నోటీసు ఏమయినది, నానోటీసు ఏమయినది అని అడిగితే నేను ఏమి చెప్పగలను?

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి:—వారం రోజులైనది పంపి.

Mr. Speaker :—How can I remember? The very same day on which a file is sent to me, I pass the order and send it back to the office. I expect the office to send you an endorsement the next day or the second day. I have been asking the office to fix the date according to the convenience of members in matters which have been admitted.

అనుబంధము

వ్యవసాయ డిమాండు 1968-69

సభాపతి మహోదయా :

1968-69 బడ్జెటు అంచనాలలో వ్యవసాయానికి సంబంధించి రెవిన్యూ ఖాతాక్రింద రూ. 623,955 లక్షల మొత్తం డిమాండుకు కేటాయింపు ఉన్నది. అందులో రూ. 256.60 లక్షలు ప్రణాళిక క్రిందను, రూ. 367.355 లక్షలు ప్రణాళికేతరంగాను కేటాయించబడ్డాయి.

వ్యవసాయశాఖ కార్యకలాపాలు స్థూలంగా నాలుగు అభివృద్ధి విభాగాల క్రింద వర్గీకరించబడ్డాయి. అవేవంటే వ్యవసాయోత్పత్తి. చిన్ననీటిపారుదల, భూసార రక్షణ, భూమి ఆయకట్టు అభివృద్ధి.

వ్యవసాయోత్పత్తి

జనాభా శీఘ్రగతి పెరిగిపోతున్నందువల్ల, మొత్తంమీద ఆహారధాన్యాలు లోటుగా ఉన్నందువల్ల, వ్యవసాయోత్పత్తి స్థాయిలను అధికంచేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. ప్రస్తుతం మన ఉత్పత్తిస్థాయి ప్రపంచంలోకెల్లా తక్కువగా వున్నది. కనుక ఉన్నత ప్రమాణంలో ఎరువులను గ్రహించి అధికంగా పంట దిగుబడి నివ్వగల అధిక దిగుబడి రకాలను ప్రవేశపెట్టడం మన సమస్యా పరిష్కారానికి తోడ్పడగలదు. వ్యవసాయాభివృద్ధిరంగంలో ప్రవేశపెడుతున్న ఈ నూతన ప్రక్రియవల్ల భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తున్నది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిసాధనాలను,పరపతి సౌకర్యాలను సమకూర్చిననాడు ఆహారోత్పత్తి గణనీయంగా లభికంకాగలదు.

1965-66 లో ఆహారధాన్యాల ఉత్పత్తి ప్రాథమిక స్థాయి 78.48 లక్షల టన్నులు వుండగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడంద్వారా 1966-67 లో అదనంగా 6.08 లక్షల టన్నుల ఉత్పత్తిశక్తి సాధించబడింది. 1967-68 ఖరీఫ్ ఋతువులో ఆగస్టు, సెప్టెంబరులలో దాదాపు నెలరోజులు అనావృష్టి పరిస్థితులు ఏర్పడి, కోస్తాజిల్లాలలో ఈశాన్య ఋతుపవనాల వైఫల్యం వల్ల వర్షాలు లేకపోయినప్పటికి ఫలితాలు ప్రోత్సాహకరంగానే ఉన్నాయి. ఆ సంవత్సరం అదనంగా 6.34 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిశక్తి కల్పించబడగలదని ఆశించబడుతున్నది. వ్యవసాయశాఖ అమలుపరిచే వివిధ అభివృద్ధికార్యక్రమాలవల్ల ప్రత్యేకంగా 6.23 లక్షల టన్నుల అదనపు ఆహారధాన్యోత్పత్తిశక్తి కల్పించడమన్నది 1968-69 వ సంవత్సరపు కార్యక్రమం యొక్క ఉద్దేశం

అధిక దిగుబడి రకాల కార్యక్రమం

ఎక్కువ ఆహారపంట నిచ్చే రకాల కార్యక్రమం 1966-67 లో మొదటి సారిగా ప్రవేశపెట్టబడింది. ఈ కార్యక్రమంక్రింద ఉత్పత్తి సాధనాలను ముఖ్యంగా రసాయనిక ఎరువులను, తెగుళ్ళ నివారణ చర్యలను, నేర్పుతో వినియోగించుకో వల్సివుంటుంది. ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సక్రమ రీతిలో వాటిని ఉపయోగించాలి. మామూలు రకాలవలెకాకుండా ఈ అధిక దిగుబడి రకాలు ఎక్కువ ఎరువులను గ్రహించి ఎక్కువ పంటను ఇస్తాయి అధిక దిగుబడి రకాలను పెంచడంద్వారా ఏడాదికి పౌక్టారు ఒక్కింటికి 8 నుండి 10 టన్నుల ధాన్యం పండించవచ్చని నిరూపించబడింది. ఫిలిప్పైన్స్‌కు చెందిన "ఐ. ఆర్. ఎస్. వరి" మనదేశంలో 1966-67 రాబీపంటకాలంలో ప్రవేశపెట్ట బడింది. "అద్భుత వరి"గా పర్ణించబడిన ఈరకం రాష్ట్రి రైతాంగాన్ని బాగా ఆకర్షిస్తున్నది. ఈరకం వరివేసి సరైనపద్ధతులను అవలంభించడంవల్ల ఎకరాకు 52.5 క్వింటాళ్ళు లేక ఎకరం ఒక్కింటికి 5.25 టన్నుల అత్యధిక నిరపుపంట లభించింది. నిజామాబాదుజిల్లా, సీరంపల్లి గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీకాంతరెడ్డి 1967-68 ఖరీఫ్ పంటకాలంలో ఈరికార్డును సాధించారు. 1967-68 రాబీకాలం ఆఖరులోగా 2 లక్షల ఎకరాలకు పైగా ఈ రకం పంటను పండించాలని తలపెట్టబడింది. 1968-69 లో 7 లక్షల ఎకరాలలో ఈ రకపు వరి పండించడం జరుగుతుందని ఆశించబడుతున్నది.

మనరాష్ట్రం 1970-71 నాటికి 29.0 లక్షల ఎకరాలను అధిక దిగుబడి పంటరకాల కార్యక్రమం క్రిందకు తీసుకురావాలని ఆశిస్తున్నది. ఇందులో 21.0 లక్షల ఎకరాల్లో వరి, 5.00 లక్షల ఎకరాల్లో సంకరజొన్న, 2.00 లక్షల ఎకరాల్లో సంకర సజ్జ, 1.00 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న పండించబడుతుంది. నాల్గవ ప్రణాళికాంతం నాటికి అన్ని కార్యక్రమాలక్రింద కి 80 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తి శక్తిని ఏర్పాటుచేయాలన్నది లక్ష్యంకాగా, అధిక దిగుబడి రకాల క్రిందనే చాదాపు 18 లక్షల టన్నుల అదనపు ఉత్పత్తిశక్తి కల్పించబడు తుంది. 1968-69 లో 20.25 లక్షల ఎకరాలను అధిక దిగుబడి రకాలక్రిందికి తీసుకురావాలని తలపెట్టబడింది. ఇందులో 15 లక్షల ఎకరాలలో వరి, 3 లక్షల ఎకరాల్లో సంకరజొన్న, 1.50 లక్షల ఎకరాల్లో సంకర సజ్జ, 0.75 లక్షలఎకరాల్లో సంకర మొక్కజొన్న వేయబడుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గాను విత్తనాలు, రసాయినిక ఎరువులు, తెగుళ్ళ మందులు, పరపతి మొదలైనవి రైతులకు సకాలంలో అందజేయబడతాయి. ఈ కార్యక్రమం నిమిత్తం కేంద్రప్రభుత్వం రసాయనిక ఎరువులను ప్రత్యేకంగా కేటాయించింది.

విత్తనాల క్షేత్రాలు

మూల విత్తనాల సరఫరా విషయంలో మనరాష్ట్రాన్ని స్వయం సమృద్ధం చేసే ఉద్దేశ్యంతో ఈశాఖ వివిధ జిల్లాలలో 31 పెద్దతరహా రాష్ట్రి విత్తనాల వుత్పత్తి క్షేత్రాలను నెలకొల్పింది. గిట్టుబాటుగాలేని చిన్నతరహా విత్తనాల క్షేత్రాలను, కౌలుకిప్పబడిన క్షేత్రాలను 1967-68 లో మూసివేసిన తరువాత

6,214 ఎకరాల (అంటే 3,165 ఎకరాల మాగాణి, 3 050 ఎకరాల మెట్ట) భూమిలో మూల విత్తనాలను ఉత్పత్తి చేయడంకోసం వాటిని ఏర్పాటుచేయడం జరిగింది. ఇవి వివిధ అభివృద్ధి దశలలో ఉన్నాయి.

మేలురకం ఆహార ధాన్యాల విత్తనాల అభివృద్ధి పంపిణీ :

మంచి విత్తనమువల్ల ఉత్పత్తి 10 నుంచి 15 శాతం పెరగటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ శాఖ రైతులకు అవసరమైన పరిమాణాల్లో స్వచ్ఛమైన, మొలకెత్తగల విత్తనాలను సకాలంలో సరఫరా చేయడానికి తగిన చర్యలను తీసుకుంటున్నది. రాష్ట్ర విత్తనాల అభివృద్ధి క్షేత్రాలలో మూల విత్తనాలను అభివృద్ధిచేయుడమే కాకుండా, శాఖీయ సిబ్బంది పర్యవేక్షణ క్రింద రిజిష్టరయిన విత్తనాల ఉత్పత్తిదారులు తమ కమతాల్లో మూల విత్తనాలను అభివృద్ధి చేయడానికి కూడ ఈ శాఖ ప్రోత్సహిస్తున్నది.

1967-68 లో అధిక దిగుబడి రకాలకు చెందిన 22,650 టన్నుల వరి, సంకర మొక్కజొన్న, జొన్న, సజ్జ విత్తనాలను; వరి, చిరుధాన్యాలు పప్పు ధాన్యాలు 22,725 టన్నుల మామూలు మేలురకం విత్తనాలను పంపిణీ చేయడానికి ఈ శాఖ తలపెట్టబడింది. మామూలు మేలురకాల కార్యక్రమం క్రింద పాత ప్రాంతాలతోపాటు క్రొత్త ప్రాంతాలనుకూడ సాగుచేయాలని తలపెట్టబడింది. 1968-69 లో అధిక దిగుబడి రకాల కార్యక్రమం క్రింద 24.450 టన్నుల విత్తనాలను, మామూలు మేలు రకాల క్రింద 27,470 టన్నుల విత్తనాలను అందజేయాలని సంకల్పించబడింది.

విత్తనాల స్టోర్లు :

ఆహారోత్పత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికిగాను రైతులకు మేలురకం విత్తనాలను, తెగుళ్ళ మందులను మేలురకం వ్యవసాయ పనిముట్లను, రసాయనిక ఎరువులను అనుకూల ప్రదేశాలలో సరఫరా చేయడం ఎంతైనా అవసరం. కనుక ప్రతి బ్లాకులోను ఒక విత్తనాల స్టోరును నిర్మించడానికి తలపెట్టబడింది. ఇంతవరకు 422 విత్తనాల స్టోరులు నిర్మించబడ్డాయి. మిగిలిన 5 విత్తనాల స్టోరుల నిర్మాణం వివిధ దశలలో ఉన్నది. 31-3-1968 నాటికి నిర్మాణం పని పూర్తికాగలదు. ఇంకేకాకుండా మూల విత్తనాలు, పనిముట్లు, మొదలయిన వాటిని నిల్వచేయడానికిగాను ప్రతి పెద్ద తరహా విత్తనాల క్షేత్రం వద్ద విత్తనాల స్టోరును నిర్మించడానికి తలపెట్టబడింది. ఇంతవరకు 14 విత్తనాల స్టోర్లు నిర్మించబడ్డాయి. 1967-68 లో 5 విత్తనాల స్టోర్లు నిర్మించబడుతున్నాయి. 1968-69 లో 7 విత్తనాల స్టోర్లు నిర్మించబడతాయి.

ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర విత్తనాల సంస్థ స్థాపన :

స్వచ్ఛమైన, మొలకెత్తగల విత్తనాలను ఉపయోగించడంవల్ల పంట ఏపుగా పెరుగుతుంది. కాబట్టి ధృవీకృత విత్తనాలను రైతులకు సరఫరా చేయవలసి వుంటుంది. కనుక స్వచ్ఛమైన, మొలకెత్తగల విత్తనాలను అధిక విస్తీర్ణంలో వేయడం ఎంతైనా అవసరం. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యనిర్వాహక

బృందం ముఖ్యమైన పంటలకు సంబంధించి ధృవీకృత విత్తనాలను సరఫరా చేయడంకోసం రాష్ట్రస్థాయిలో విత్తనాల సంస్థను స్థాపించాలన్న ప్రతిపాదనలకు అనుకూలతను వ్యక్తపరచింది. ఈ నిర్ణయాన్ననుసరించి, కేంద్ర ప్రభుత్వం అందజేసిన మాదిరి పథకంలో సూచించిన పద్ధతుల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాల సంస్థను స్థాపించడానికిగాను ఒక పథకం రూపొందించబడింది. 1968-69 లో ఇందుకుగాను తాత్కాలికంగా రూ. 2 30 లక్షల నామమాత్రపు కేటాయింపు చేయబడింది.

రసాయనిక ఎరువుల సరఫరా పరిస్థితి :

1967-68 లో నత్రజని ఎరువుల క్రింద 10 లక్షల టన్నుల అమ్మోనియం సల్ఫేటు పంపిణీ చేయడానికి తలపెట్టబడింది. కాగా కేంద్ర ప్రభుత్వం 7.93 లక్షల టన్నులను కేటాయించింది. 31-12-1967 నాటికి మన రాష్ట్రానికి 5.57 లక్షల టన్నుల అమోనియం సల్ఫేటు సరఫరా చేయబడింది మిగతాది కూడా ఈ ఆర్థిక సంవత్సరం చివరి పావుసాలులో అందగలదని ఆశించ బడుతున్నది. సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నందువల్ల ఎరువుల పంపిణీ కార్యవిధానాలు సరళీకరించబడ్డాయి. నత్రజని ఎరువులను పంపిణీచేసే సరళీకృత కార్యవిధానాల క్రింద, నిల్వచేసిన ఎరువులనుండి రాష్ట్రకోటా ఎరువులను మిశ్రితంచేసే సంస్థలతోసహా సహకార, ప్రైవేటు వ్యాపారులకు 70 : 30 దామాషాలో ప్రత్యేకించబడుతున్నది. రైతులకు ఎట్టి పర్మిట్లుగాని లేకుండానే ఎరువులను పంపిణీ చేయడానికి అన్ని పంపిణీ ఏజన్సీలను అనుమతించటం జరిగింది. ఈ సంవత్సరం 5,90,687 టన్నుల అమ్మోనియం సల్ఫేటు రైతులకు పంపిణీ చేయబడింది. భారత ఎరువుల సంస్థ 50 శాతం ఉచిత అమ్మకాలనుండి లభ్యం చేసిన 33,715 టన్నుల పరిమాణంకూడా ఇందులో చేరి ఉంది. గత సంవత్సరం అదేకాలంలో పంపిణీచేసిన 3,31,645 టన్నుల పరిమాణంతో పోల్చిచూస్తే ఈ పరిమాణం అధికంగానే ఉన్నది. 1968-69 లో 11 5 లక్షల టన్నుల అమ్మోనియం సల్ఫేటును పంపిణి చేయడానికిగాను భారీ ఎత్తున కార్యక్రమం తలపెట్టబడి ది. కేంద్ర ప్రభుత్వం మన రసాయనిక ఎరువుల అవసరాలను తీర్చగలదని భావించబడుతున్నది.

సస్యరక్షణ

నాల్గవ ప్రణాళికా కాలంలో 150 లక్షల ఎకరాల ప్రాంతాన్ని సస్యరక్షణ చర్యల క్రిందికి తీసుకురావాలని కార్యక్రమం రూపొందించబడింది. ఇది మొత్తం సాగు ప్రాంతంలో దాదాపు 50 శాతం ఉంటుంది. 1966-67 లో 70 లక్షల ఎకరాలను, 1968-69 లో 90 లక్షల ఎకరాలను కీనిక్రిందికి తేవాలని లక్ష్యంకాగా 1968-69 సంవత్సరపు లక్ష్యం 110 లక్షల ఎకరాలు

సస్యరక్షణ శిక్షణ కేంద్రం, హైదరాబాదు :

కేంద్ర ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సహాయంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1968 ఫిబ్రవరిలో హైదరాబాదులో సస్యరక్షణ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖల అధికార్లకు, సహాయకులకు ఈ కేంద్రంలో

శిక్షణ ఇవ్వబడుతుంది. సస్యరక్షణలో తమ అనుభవ పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దొరవను పెంపొందించుకొనే అంశానికి ఈ శిక్షణలో ప్రాధాన్యత ఈయబడింది.

అంతవరకు ఈ కేంద్రంలో 60 మంది వ్యవసాయ అధికారులు, బ్లాకు అభివృద్ధి అధికారులు, 152 మంది వ్యవసాయ విస్తరణాధికారులు, 61 మంది అసిస్టెంటు వ్యవసాయి ఇంజనీర్లు, 64 మంది వ్యవసాయి ఇంజనీరింగు సూపరవైజర్లు శిక్షణ పొందారు.

పెద్ద ఎత్తున తెగుళ్ల నివారణ జరపడానికి ఉపయోగించే వివిధ సస్య రక్షణ పరికరాలను వాడుక చేయడంలో వ్యవసాయ శాఖకు, పంచాయితీరాజ్ శాఖకు చెందిన గ్రామ స్థాయి క్షేత్ర సిబ్బందికిగల పరిజ్ఞానాన్ని సామర్థ్యాన్ని పెంపొందించే అవసరంకూడ ఎంతో వున్నది. ఈ తరగతి సిబ్బంది తమతమ ప్రాంతాలలో తెగుళ్ల నివారణకు ఉపయోగించే స్ప్రేయర్లు, డస్టర్లను ఉపయోగించే పద్ధతులను, వాటి నిర్వహణను మెళుకువగా తెలిసిఉండాలి. ఈ కార్యం నిమిత్తం హైదరాబాదులోని సస్యరక్షణ శిక్షణ కేంద్రం జిల్లా కేంద్ర కార్య స్థానంలోకూడ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఇంతవరకు మహబూబ్‌నగర్, వరంగల్లు, కరీంనగర్, నల్గొండ, మెదక్ జిల్లాలు ఐదు ఈ కార్యక్రమం క్రిందకు వచ్చాయి. ఈ 5 జిల్లాలలో సస్యరక్షణ పరికరాలను ఉపయోగించడంలో 184 మంది గ్రామసేవకులు, 110 మంది ఫీల్డు మన్‌లు, 57 కామ్‌గర్లు, మేస్త్రీలు, 12 మంది ఇంజనీరింగు ఆపరేటింగు సిబ్బంది శిక్షణపొందారు.

1968–69 లో 50 మంది అధికారులకు, 120 సహాయకులకు శిక్షణ ఇవ్వడానికి కార్యక్రమం రూపొందించబడింది. దీనికి అదనంగా, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామసేవక్‌లు, శాఖీయ క్షేత్ర సిబ్బంది ఉపయోగార్థం సస్యరక్షణకు సంబంధించిన ఇదమిద్ధమైన విషయాలలో స్వల్పకాలిక శిక్షణ కోర్సులు జరుపబడుతాయి. ఈ శిక్షణ కార్యక్రమం క్రింద సుమారు 360 మంది తాబేదారీ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

సస్య రక్షణ క్రింద కేంద్ర ప్రతిపాదిత పథకాలు:

(ఎ) తెగుళ్ల, చీడల నివారణ:—వేరుశెనగ పంటకు ఎర్రగొంగళి పురుగు తెగులు ఆంధ్రప్రదేశ్‌లో అంటువ్యాధి రూపంలో ప్రబలే తీవ్రమైన పంట తెగుళ్లలో ఒకటి. విత్తు నాటినప్పటినుండి కాయ ఏర్పడే వరకు ఈ తెగులు అన్ని దశలలోనూ వస్తుంది. సకాలంలో అరికట్టకపోయినట్లయితే, ఇది తీవ్రమైన అంటువ్యాధిరూపంలో లక్షల ఎకరాల వేరుశెనగ పంటను నాశనం చేస్తుంది. లక్షలలో ఉండే గొంగళి పురుగులు ఒక చేనునుండి మరొక చేనుకు, ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి గుంపులుగా తరలిపోతాయి. ఈ తెగులును నివారించడం ఏ ఒక్క వ్యవసాయదారునికి గాని లేక వ్యవసాయదారుల సమూహానికి గాని సాధ్యంకాదు. ఆ కారణంచేత ఈ తెగులు నివారణ చర్యలను పెద్దఎత్తున ఒక విధమైన ఉద్యమ ప్రాతిపదికపై ఏదో ఒక ఏజెన్సీ ఆధ్వర్యం క్రింద నిర్వహించవలసి వున్నది.

1963-67 లో ఆంధ్రప్రదేశ్ లో తెగుళ్ల నివారణకోసం రూ. 3.00 లక్షల ఖర్చు అయ్యే కేంద్ర ప్రతిపాదిత పథకం మంజూరు చేయబడింది. ఈ పథకం క్రింద వేరుశెనగ పండే 65,000 ఎకరాలకు ఎర్ర గొంగళి పురుగు తెగులు నివారణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుపరచడం జరిగింది. 1966-67 లో ఈ నిర్వహణ మూలంగా ప్రకాశంలో తెగులును అనేకచోట్ల అరికట్టగా పంటలు ఈ తెగులు బారినుండి రక్షించబడినాయి.

(ఖ) ఎలుకల నిర్మూలన :— 1967-68 సంవత్సరంలో ఎలుకల నిర్మూలన పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 3.60 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వర్తింపజేస్తూ 1.7 మిలియన్ల ఎకరాలలో ఎలుకల నిర్మూలన కార్యక్రమం అమలు జరుగుతుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలో సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం

రాష్ట్రములో పశ్చిమ గోదావరి జిల్లాలోని సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం ఏడు సంవత్సరాల నుండి అమలు జరుగుతున్నది. వ్యక్తిగత ఉత్పత్తి ప్రణాళికలు ఆధారంగా రైతులకు మేలురకం విత్తనాలు, ఎరువులు, తెగుళ్ల మందులు వంటి వాటిని సరఫరా చేయడానికి, రైతులకు పరపతి సౌకర్యం కలిగించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశిస్తున్నది. ఇంతేకాకుండా రైతులకు సాంకేతిక సహాయంకూడా కలుగజేయబడుతుంది. ఈ కార్యక్రమం ప్యాకేజి పద్ధతిలో జరుగుతుంది.

తాడేపల్లిగూడెంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన భూసారాన్ని పరీక్షించే ప్రయోగశాలలో నేలలను పరీక్షించి ఆయా పంటలకు వాడవలసిన ఎరువులను సిఫారసు చేస్తారు. ఈ కార్యక్రమ విజయాన్ని వరి పంట కొత్త ప్రయోగాల ఫలితాల్నిబట్టి తెలుసుకోవచ్చును. వరిపంటలో ప్రాక్టికల్ స్థాయి ఉత్పత్తికంటె 28 శాతం పెరుగుదల కనిపించింది. ఇతర పంటలకు సంబంధించి దిగుబడి 16 శాతం నుండి 80 శాతం వరకు పెరుగుదల ఉన్నది. నాలుగో ప్రణాళికా కాలం అంతానికి సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమంలో వరి ఉత్పత్తి స్థాయి 40 శాతం మేరకు పెంచడానికి కార్యక్రమం రూపొందించబడింది.

సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం, మెట్టసాగు పథకం

1969 ఖరీఫ్ పంట సీజను నుండి ప్రవేశపెట్టబడి సవరించిన ప్యాకేజి కార్యక్రమంగా వ్యవహరించబడుతున్న సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం నాలుగో ప్రణాళికా కాలంలోకూడ కొనసాగుతుంది. ఈ కార్యక్రమం తూర్పు గోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, కృష్ణా, నిజామాబాదు, వరంగల్లు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో దాదాపు 68.8 లక్షల ఎకరాల ప్రాంతంగల 117 తిరిగి ఏర్పరచిన బ్లాకులకు వర్తిస్తుంది. సాంకేతిక సలహాలు ఇవ్వడం పంటల ఉత్పత్తిలో అనుసరించదగు ప్యాకేజి పద్ధతులు సూచించడంతో పాటు, పంట ఉత్పత్తి ప్రణాళికలు ఆధారంగా రైతులకు

విత్తనాలు, ఎరువులు, మందులు, పరపతి సౌకర్యాలు మొదలైనవి సమకూర్చడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది.

సవరించబడిన ప్యాకేజి పథకం క్రింద రైతులకు ఈ క్రింది ప్రోత్సాహకాలు అందజేయబడుతున్నాయి :

(i) మిశ్రమ ప్రదర్శన ప్లాట్లు, పెద్ద తరహా ప్రదర్శన ప్లాట్లు ఏర్పరచడానికిగాను సమితి బ్లాకుకు ఒక్కొక్కదానికి రూ. 1,500 ల మొత్తం, ఎరువుల పరిశీలన ప్లాట్లను ఏర్పరచడానికిగాను అయ్యే ఖర్చు నిమిత్తం ప్లాటు ఒక్కింటికి రూ. 30 ల చొప్పున.

(ii) శాస్త్రీయ ప్రదర్శన ప్లాట్లకు అవసరమైన రైతు సామగ్రిని సరఫరా చేసేందుకయ్యే ఖర్చు నిమిత్తం సమితి బ్లాకు ఒక్కింటికి రూ. 100 లు.

(iii) ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన గ్రామాలకు బహుమతులు ఇచ్చే నిమిత్తం సమితి బ్లాకు ఒక్కింటికి రూ. 250 లు.

(iv) చేతితో ఉపయోగించే సస్యరక్షణ సామగ్రి, పరికరములు మున్నగు వాటి ఖర్చు నిమిత్తం ప్రతి సమితి బ్లాకుకు రూ. 450 లు.

సాంద్ర వ్యవసాయ ప్రాంతాలలో నిర్వహించిన పంటకోత ప్రయోగాలను బట్టి ఎరి దిగుబడిలో 17 నుండి 21 శాతం వరకు పెరుగుదల ఉన్నట్లు తెలియవచ్చింది. సాంద్ర మెట్ట వ్యవసాయ కార్యక్రమాల క్రింద, అనంతపురం, అదిలాబాదు జిల్లాలలోని తిరిగి ఏర్పరిచిన బ్లాకులలో 1968 రాబీ కాలం నుండి చిరుధాన్యాలు రాగి, జొన్న, పప్పు ధాన్యాలు, శనగలు కాకుండ ప్రత్తి, వేరుశనగ పంటల సాంద్ర సాగుబడి కార్యక్రమం ప్రవేశపెట్టబడింది, తగినన్ని ప్రయోగాలు జరిపిన మీదట, వర్షాభావంగల ప్రాంతాలలో ఈ క్రింది మెట్టసాగు పద్ధతులు రూపొందించబడినాయి.

(ఎ) పొలం గట్లు వేయడం.

(బి) చదును చేయడం.

(సి) కాంటూర్ సాగు.

(డి) చీలిక పంట, మిశ్రమపంట.

(ఇ) మూడు సంవత్సరములకు ఒకసారి లోతుగా దున్నడం.

(ఎఫ్) వీలైతే ప్రతి సంవత్సరం ఎకరా ఒక్కింటికి 5 బళ్ళ పశువుల ఎరువును వేయడం.

(జి) వరుసలలో విత్తడం.

(హెచ్) ఎడం ఎడంగా తక్కువ విత్తనాలు నాటడం,

(ఐ) అంతరసాగు, కలుపు తీయడం.

1966-67 లో ఈ రెండు జిల్లాలలోని ప్రదర్శన ప్లాట్ల ఫలితాలు మెట్ట పంటల ఫలసాయంలో 15.5 శాతం వరకు పెరుగుదల సూచించాయి. ఈ కార్యక్రమాన్ని 1968-69 లో కూడా కొనసాగించడానికి ఉద్దేశించబడింది.

బహుళమైన పంటల ప్రదర్శనలకు కేంద్ర పతిపాదిత పథకం

కేంద్ర ప్రభుత్వం కోరికపై 1967-68 నుండి బహుళమైన పంటల ప్రదర్శన పథకం అమలు జరుపబడుతున్నది. ప్రస్తుతం ఒంటి లేక రెండు పంటలు పండిస్తున్న ప్రదేశాలలో రెండు లేక మూడు స్వల్పకాలిక పంటలను పండించడం ద్వారా లభ్యమయ్యే నీటి వనరులను అత్యధికంగా ఉపయోగించుకోవడమే ఈ పథకం ఉద్దేశం. బహుళమైన పంటల పద్ధతిని నీటి పారుదల ప్రాంతం మొత్తానికి వర్తింపజేసి పంట ఉత్పత్తి పెంచడానికి ఈ పథకం ఉద్దేశిస్తున్నది.

1967-68 లో 300 మూడు పంటల ప్రదర్శన ప్లాట్లను ఏర్పాటు చేయడానికి కార్యక్రమం రూపొందించబడింది. నాలుగో ప్రణాళికా కాలం అంతానికి 1,500 ప్రదర్శన ప్లాటులు ఏర్పాటు చేయబడతాయి. ఇందులో రాష్ట్రమండలి సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం, సాంద్ర వ్యవసాయ ప్రాంత కార్యక్రమం అమలులో ఉన్న జిల్లాలలో 2/5 వ వంతు ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాల క్రిందకు, 3/5 వంతు మేలు రకాల క్రిందకు వస్తాయని ఆశించబడుతున్నది. 1968-69 లో 400 ప్రదర్శన ప్లాటులు ఏర్పాటు చేయబడతాయి.

ప్రదర్శనల ఖర్చులో 50 శాతం వరకు సబ్సిడీ ఇవ్వడానికి పథకంలో ఏర్పాటు ఉన్నది. సహాయం ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాల విషయంలో రూ. 750 లకు, మేలు రకాల విషయంలో రూ. 440 లకు పరిమితమై ఉంటుంది.

ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు (వాణిజ్య పంటలు)

(ఎ) ప్రత్తి:

సుమారు 9 లక్షల ఎకరాలలో పండింపబడే ప్రత్తి పంట మన రాష్ట్రంలోని ముఖ్యమైన వాణిజ్య పంటలో ఒకటి. నాలుగో ప్రణాళిక ప్రారంభంలో ప్రాతిపదిక స్థాయి ప్రత్తి ఉత్పత్తి 1.81 లక్షల బేళ్ళు. దానిని నాలుగో ప్రణాళిక అంతానికి 2.92 లక్షల బేళ్లకు పెంచాలని సంకల్పించబడింది.

1967-68 లో 22,200 బేళ్ళ అదనపు ఉత్పత్తి సాధించాలని ఆశించబడింది. 1968-69 లో ఈ క్రింది పథకాలు చేపట్టడం ద్వారా 22,200 బేళ్ల అదనపు ఉత్పత్తిని సాధించాలని ఉద్దేశించబడింది.

I సమన్వయీకృత ప్రత్తి అభివృద్ధి పథకం:—ఇది మూడో ప్రణాళిక నుండి చేపట్టబడిన ప్రత్తి అభివృద్ధికి సంబంధించిన ప్రాతిపదిక పథకం. ఈ పథకం క్రింద ప్రత్తి విత్తనాల అభివృద్ధి, ప్రత్తి పంట సాధారణ అభివృద్ధి చేపట్టబడింది. నాలుగో ప్రణాళిక ప్రతి సంవత్సరంలోను స్వచ్ఛత కాపాడే నిమిత్తం ప్రత్తి పండే ప్రాంతంలో 3.00 లక్షల ఎకరాల మేర మేలురకం విత్తనాలు వేయడానికి ఉద్దేశించబడింది. ఇందుకోసం 31,000 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేసి పంపకం చేయడానికి సంకల్పించబడింది. ఈ పథకంలో ఒక భాగంగా,

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో నీటి పారుదలద్వారా సండించే ప్రత్తిని 7,500 ఎకరాలలో వేయడానికి ప్రతిపాదించబడింది.

(II) సీ–ఐలెండ్ ప్రత్తి ఉత్పత్తి :–1/16 అంగుళాలు అంతకు మించి పింజ పొడవుకల మేలైన నిడుపాటి పింజ రకం ప్రత్తి మన దేశంలో కొరతగా వున్నది. ప్రతి సంవత్సరం అమెరికా, ఈజిప్టు మున్నగు దేశాలనుండి ఈ రకం ప్రత్తి 50 కోట్ల రూపాయల విలువజేసే 8 లక్షల బేళ్లు దిగుమతి చేసుకోబడుతున్నాయి. నిడుపాటి పింజ ప్రత్తి విషయంలో స్వయం సమృద్ధి సాధించడానికి 1.3 అంగుళాల పింజ పొడవుగల సీ ఐలెండ్ లేక అండ్రూస్ ప్రత్తి కర్నూలు జిల్లాలోని తుంగభద్ర ప్రాజెక్టు క్రింద విజయవంతంగా చేపట్టబడింది. దీని నుండి 80 నుండి 100 కౌంట్ల నూలు తీయవచ్చును. ఈ రకంవల్ల ఎకరానికి 500 కిలోల దిగుబడి వచ్చుటచే రూ. 1000 ల నికరలాభం చేకూరింది. 1967–68 లో 650 ఎకరాల ప్రాంతంలో ఈరకం ప్రత్తిని వేయడం జరిగింది. అనంతపురం జిల్లాలోని తుంగభద్ర ప్రాజెక్టు ఎగువకాలువ ప్రాంతం ఎర్రనేలల్లో దీని సాగుకు ప్రయోగాత్మక చర్యలు చేపట్టబడినాయి. 1968–69 లో ఈ ప్రయోగాత్మక చర్యలు మహబూబ్‌నగర్ జిల్లాకు కూడ విస్తరింపచేయబడుతాయి.

(III) వరి పొలాలలో పి. 216 ఎఫ్. రకం ప్రత్తి :—పి. 216 ఎఫ్. ప్రత్తి మేలైన మధ్య రకం పింజగలది. దీని పింజ పొడవు 0.93 అంగుళం. దూది శాతం 33. దీనితో 36 కౌంట్ల వరకు నూలు తీయవచ్చు. ఇది కృష్ణా డెల్టాలో విజయవంతమైంది. గోదావరి డెల్టాలో కూడా విస్తరిస్తున్నది. 1967–68 లో 82,000 ఎకరాల మేర దీనిని వేయడానికి ఉద్దేశించగా 1968–69 లో 1.00 లక్ష ఎకరాలలో వేయడానికి సంకల్పించబడింది.

(IV) అదిలాబాదు, గుంటూరు జిల్లాలలో వర్షాధారంతో పండే ప్రత్తికి సంబంధించిన ప్యాకేజి పథకం :—ఈ పథకాన్ని అదిలాబాదు జిల్లాలో 10,000 ఎకరాలలోను, గుంటూరు జిల్లాలో 5,000 ఎకరాలలోను అమలుపరచడానికి సంకల్పించబడింది. నమ్మకంగా నీటి సరఫరా జరిగే ప్రాంతాలలో ప్రత్తి ఉత్పత్తిని అధికతరంచేయడానికి ఉద్దేశించిన కేంద్ర ప్రతిపాదిత పథకంలో ఒక భాగంగా ఇది చేర్చబడింది.

(V) మూల విత్తనాలను, ప్రాతిపదిక విత్తనాలను ఉత్పత్తిచేయడానికి సంబంధించిన పథకం :–మేలు రకాల ప్రత్తికి సంబంధించిన మూల విత్తనాలను, ప్రాతిపదిక విత్తనాలను ఉత్పత్తి చేయడంకోసం కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద ప్రతి సంవత్సరం 1050 ఎకరాలమేర మూల విత్తనపు క్షేత్రాలు, 110 ఎకరాలమేర ప్రాతిపదిక విత్తనపు క్షేత్రాలు నిర్వహింపబడుతున్నాయి.

(VI) ప్రత్తిపై సాంద్ర సస్యరక్షణ చర్యల ప్రదర్శనను నిర్వహించడానికి సంబంధించిన పథకం :–కేంద్ర ప్రభుత్వం స్టేటు మంత్రి శ్రీ ఎ. ఎస్. పిండే అధ్యక్షతన 5–6–1967 తేదీన క్రొత్త ఢిల్లీలో ప్రత్తి అభివృద్ధి, పరిశోధన కార్యకర్తల సమావేశం జరిగింది. చీడలకు సంబంధించి నిరోధక చర్యలు యితర నివారణ చర్యలతోపాటు 6 పర్యాయాలు మందులు చల్లినట్లయితే ప్రత్తి పంట

దిగుబడి క్రమంగా అధికంకాగలదని ఆ సమావేశంలో తెలియజేయబడింది. అటువంటి చర్యలను అమలుజరపడంవల్ల అద్భుతమైన ఫలితాలు కన్పించాయి, వ్యవసాయదారునకు గణనీయంగా నికర లాభాలు చేకూరాయి. ఉత్పత్తిదార్లు నస్య సంరక్షణ చర్యలు సంపూర్ణంగా అమలు జరిపినట్లయితే తమ పొలాలలో కూడా అధికోత్పత్తి సాధించగలరని నిరూపించిచూపే నిమిత్తం భారీఎత్తున ప్రదర్శనలు జరపడానికి సంకల్పించబడింది. నిర్ణయించిన గరిష్ఠ ప్రమాణంలో రసాయనిక ఎరువులను ఉత్పత్తిదారు సొంత ఖర్చుతో వేయాలి. కాగా నస్య సంరక్షణకై వాడే రసాయనిక పదార్థాల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. నీటి పారుదలద్వారా పండించే పంటల విషయంలో ఎకరానికి రూ. 100 లు, వర్షాధారంతో పండించే పంటల విషయంలో ఎకరానికి రూ. 50 ల విలువచేసే నస్యరక్షణ రసాయనిక పదార్థాలు ఉత్పత్తిదారులకు ఉచితంగా శాఖీయ డిపోలద్వారా సరఫరా చేయబడతాయి నీటి పారుదలతో సాగుచేసే ప్రతి పంటకు ఎనిమిదిసార్లు మందుచల్లడం, వర్షాధారంతో సాగుచేసే ప్రతి పంటకు నాలుగుసార్లు మందులుచల్లే నస్యరక్షణ మెడ్యూలు పాటించబడుతుంది. ప్రతి పండించే ప్రతి ప్లాటు విస్తీర్ణం లభ్యతనుబట్టి 50 ఎకరాలు లేక అంతకంటే తక్కువ వుంటుంది. మన రాష్ట్రంలో నీటి పారుదలద్వారా, వర్షాధారంపైన పండించే ప్రతి పంటలకు ఒక్కొక్క దానికి 1968-69 లో 15 ప్లాట్లు కేటాయించబడినాయి. అవి రాష్ట్రంలో వివిధ డివిజన్లలో ఏర్పాటు చేయబడతాయి

పైన తెల్పిన సాంద్ర విస్తృత సాగు చర్యల ద్వారా 1968-69 లో 22,200 బేళ్ల అదనపు ఉత్పత్తిని సాధించాలని సంకల్పించబడింది.

(బి) మెస్తా:—

మూడవ ప్రణాళికాంతానికి మెస్తా క్రింద సాగైన ప్రాంతం 2.40 లక్షల ఎకరాలు. దీనిలో 4.90 లక్షల బేళ్ల ప్రతి పండించబడింది. ఈ క్రింద తెల్పిన సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలను అమలు జరపడంద్వారా నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 1.10 లక్షల బేళ్ల అధికోత్పత్తి సాధించడానికి ఉద్దేశించ బడింది

(i) ఏ. ఎం. వి. 1 మేలు రకం మెస్తా విత్తనాల పంపిణీ ;

(ii) ఎకరం ఒక్కింటికి 20 పౌన్ల నత్రజనికై అమోనియం సల్ఫేటు వేయడం ;

(iii) ఎకరం ఒక్కింటికి 10 కి. గ్రా. ల చొప్పున ఆకులపై యూరియా చల్లడం.

1967-68 కార్యక్రమం 6 500 బేళ్ల అదనపు ఉత్పత్తికై ఉద్దేశించ బడింది. 1968-69 కి నిర్ణయించిన లక్ష్యం 13,500 బేళ్ళు.

(శ్రీ) పి. సుబ్బయ్య :—కిరోసిన్ చాలా ముఖ్యమైన విషయం. గ్రామాలలో కిరోసిన్ లేక బాధగా ఉంది. వారం రోజుల క్రిందట నోటీసు పంపిస్తే ఇంత వరకు రాలేదు. అది ఎడ్మిట్ అయినదో, లేదో, కూడ రాలేదు. లేబర్ మినిష్టర్ గారు ఎగ్రికల్చర్ లేబర్స్‌కు రివైజ్డ్ రేట్స్ గురించి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

Mr. Speaker :—You get it in the usual course. If it is admitted you will get it.

Smt. J. Eswari Bai :—I have sent a short-notice question, Sir.

Mr. Speaker :—You have sent a short-notice question regarding the kerosene supply in the city. It has been admitted under rule 74. It will be called tomorrow or day after. Some other hon. Member, Sri K. S. Narayana also has sent a question regarding scarcity of kerosene supply. That also is admitted under rule 74.

It looks as though that after question hour, the next hour is to put questions to the Speaker and then get the information.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : NEED TO PROVIDE TELUGU TEACHING FACILITIES TO ANDHRAS WHO ARE RESIDENTS OF MADRAS

(శ్రీ) పి. రామచంద్రారెడ్డి (ఆత్మకూర్) :—అధ్యక్షా, మద్రాసు స్టేట్‌లో ఉంటున్న కొన్ని లక్షల ఆంధ్ర విద్యార్థులకు తెలుగు నేర్చుకొనటానికి మన ప్రభుత్వంవారు ఏదైనా సౌకర్యాలు కలుగజేస్తున్నారా? ఈ మధ్య మద్రాసు ప్రభుత్వమువారు తలపెట్టిన ద్విభాషా సూత్రంవల్ల మన తెలుగువారు చాలా నష్టపడగలరని తలుస్తాను. 1965 లో ఒక జి. ఓ లో భాషా అల్ప సంఖ్యాకులకు మాతృభాషలో విద్యా సౌకర్యాలు కలుగజేశారు. కాబట్టి మన ప్రభుత్వము వారు మద్రాసు ప్రభుత్వముతో మాట్లాడి అక్కడి తెలుగు విద్యార్థులకు నష్టం కలుగకుండా చేయవలెను. ఇపుడు మద్రాసులో మైలాపూర్ కేసరి హైస్కూలు, టి. నగర్ కేసరి హైస్కూలు, హోసూరు తాలుకాలో సుమారు 15 హైస్కూల్సు 300 ఎలిమెంటరీ స్కూల్సులో తెలుగు బోధిస్తున్నారు. ఆ తెలుగు బోధించే స్కూల్సుకు మన ప్రభుత్వము తరపున కొంత గ్రాంట్ యిచ్చి, ఆ స్కూల్సులో తెలుగు రద్దు చేయకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. వైస్ ఛాన్సలర్ గారు (శ్రీ) లక్ష్మణస్వామి మొదలియార్ గారు కాలేజీలలో చదువు వారికి ఇతర భాషలవారికి వసతి సౌకర్యం కలుగజేయవలెనని 1968 ఫిబ్రవరి 16 వ తేదీన కౌన్సిల్‌లో మాట్లాడుతూ అన్నారు. అంతేగాక ఏ భాషను ఎవరిమీదను రుద్దరాదన్నారు. 8-5-67 లో మద్రాసు ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం వారు ఒక సూచన ఇస్తూ ప్రజలు ఫలానా భాషను మాట్లాడకూడదు అని నిర్బంధించరాదని స్పష్టంగా సూచించారు. కాబట్టి మన తెలుగు వారికి

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—కమిటీని వేయవలసిందే. వేస్తారని అనుకుంటాను. అంతకంటె crucial point అడుగుతున్నాను. భూములు ఎవరికి న్యాయంగా రావాలో వారికే చెందడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం చేసే ప్రకటన sincere అనే వేనూ తీసుకుంటాను. ఇక్కడ ఎంత గట్టిగా చెబితే, అంత గట్టిగా వెళ్లగొట్టడానికి అక్కడ ప్రయత్నం చేస్తారు. అది ఉన్న సమస్య. క్రిందటిసారి మనవిచేసాను. ముఖాదాపై పర్దతి రద్దు చేస్తున్నాము అన్నారు. ఏజెన్సీ ఏరియా వారికి తప్పితే plains నుండి వెళ్లిన వారు ఉండవచ్చును అని ఉన్నది. అడ్డతీగెల, రంపచోడవరం, ఇంకా శ్రీకాకుళం జిల్లాలోను బైటవారు వెళ్ళి అక్కడ వారిని వెళ్ళగొడుతున్నారు. ఆఫీసర్లు వారిని support చేస్తున్నారు. ప్రభుత్వం ఏదో చేస్తున్నాము అంటారు. Possession పోతే land ఎట్లా ఇస్తారు? ఆ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. కమిటీకూడా వేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దాదాపు 10, 15 రోజులుగా ఇది దినం వింటున్నాము. ఒక కమిటీ అనేది వేస్తే బాగుంటుందిదా అని నా humble request.

(శ్రీ) బి. రత్నసభాపతి :—మంత్రిగారిని పంపడానికి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. Various shades of opinion ఇక్కడ కనబడుతోంది. House తరపున ఒక కమిటీ పంపడం అవసరం అని మనవిచేస్తున్నాను.

Sri K. Brahmananda Reddy :—This is not an opportune time at all Sir, for a Committee with various political parties to go into the matter. The Government are seized of the matter and it is a law and order problem. Then, it is a welfare problem. We will consider.

(శ్రీ) బి. రత్నసభాపతి :—ఇప్పుడు చెప్పిన statement కు ముఖ్యమంత్రిగారు ఇదివరకు చెప్పిన statement కు contradiction ఉన్నది. The situation is serious and is becoming more and more serious. The seriousness is not confined to only Government and it is not merely a law and order problem. It has got a big history behind it.

Sri K. Vijayabhaskara Reddy :—I request that the call attention regarding the misuse of funds and defalcation of accounts in the Visakhapatnam District Co-operative Marketing Society, Vijayanagaram may be taken up on the 14th March 1968.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

FURTHER INFORMATION ON L. A. Q. No. 4619 ANSWERED ON 7-3-68

Sri V. B. Raju :— Sir I beg to place on the Table of the House a copy of the Statement containing further information regarding the distribution of Rs. 33 lakhs sanctioned from the famine Relief Fund, referred to in the answer to L. A. Q. No 4619 Starred, answered on 7th March, 1968, as promised by me.

Mr. Deputy Speaker :—Paper laid.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఇందులో famine relief క్రింద 89 లక్షలు శాన్క్షన్ చేసినట్లు చెప్పారు. గుంటూరు జిల్లాలో ఏదైనా శాన్క్షన్ చేసారా? ఇక్కడ ఏమీ కనపడ్డంలేదు.

శ్రీ వి. బి. రాజు :—87 లక్షలు ఎక్కడెక్కడ ఇచ్చినామో ఆ జిల్లాలకు సంబంధించి information ఇచ్చాను, అందులోలేని జిల్లాలకు ఇవ్వలేదు, పంచాయతీరాజ్ క్రింద drinking water కు వేరే ఉన్నది, అది వేరే చెబుతాను.

Sri D. Venkatesam :—It is learnt that the Chittoor Famine Committee is insisting on 10% public contribution for the famine relief works. Whether any instructions have been given by the Government insisting upon 10% public contribution? If not, I request the hon. Minister to issue instructions to the Famine Committee not to insist on 10% public contribution.

Sri V. B. Raju :—The hon. Member has raised this point and has mentioned it to me. In this matter I have asked the Secretariat to address the Collector to know whether any insistance has been made. I will look into that.

శ్రీ పి. సుబ్బయ్య :—పోయినసారి రివిన్యూ మంత్రిగారు కూడా యిట్లాంటి 10% కంట్రిబ్యూషను వచ్చినప్పుడు నామకార్థము వేసినాము 10% కాదని ఆఫీసర్సుకు యిన్స్ట్రక్షన్సు యిస్తామని చెప్పి ఉన్నారు. పునర్విచారణ చేసి డిపార్టుమెంటును కనుక్కుంటే తెలుస్తుంది డ్రాట్ యాఫెక్టెడ్ ప్రాంతాలలో 10% లేదు. దానిని తెలుసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు కనుక్కొనవలసినదని కలెక్టర్సుకు వ్రాయవలసినదని చెప్పానుకదా.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నీళ్ళుతోడడానికి కావలసిన మెషినరి తెప్పించుకొనడానికి చర్య తీసుకొనకపోతే వేసవిలో యిబ్బంది అవుతుంది. బిహారునుంచి, ఉత్తర ప్రదేశ్ నుంచి, మన రాష్ట్రంలో సింగరేణి కాలియరీసు నుంచి తెప్పించవలసి ఉంది. ఏమిచర్యతీసుకున్నారో చెప్పవలెనని కోరుతున్నాను.

శ్రీ వి. బి రాజు :—4 రిగ్సు ఉత్తర ప్రదేశ్ నుంచి తెప్పిస్తున్నాము. They can actually bore for 300 wells in an year. That was the capacity. మొబిలైజు చేయడానికి ప్రయత్నిస్తున్నాము. బిహారునుంచి 8 రిగ్సు తెప్పించడానికి కరెస్పాండెన్సు జరుగుతున్నది. గవర్నమెంటాఫ్ ఇండియావారు ఒక ఆఫీసరును పంపించమన్నారు. సర్వ ప్రయత్నాలు జరుగుతున్నవి. I think, we will succeed in getting a few rigs. I can only tell you later on.

శ్రీ ఎ. మాధవరావు :—మెట్ట తాలూకాలలో లోన్సు వసూలు చేయము అని చెప్పారు. రావూరు తాలూకాల లోన్సు గట్టిగా వసూలు చేస్తున్నారు. ఇక్కడకు వచ్చేముందు మీతో మనవి చేయాలని రైతులు చెప్పారు. ఆ లోన్సు వసూళ్లను నస్పెండు చేస్తారా?

Sri V. B. Raju :—If he sends me a note I will certainly ask the Collect or not to proceed that way.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1968-69

VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND NO. XXIII CO-OPERATION Rs. 2, 14, 21,000

(శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, కోఆపరేటివు ఉద్యమం ఉత్కృష్టమైన ఆశయాలపైన ఆధారపడి ఉన్నటువంటి ఉద్యమం. ఇది ఒక శతాబ్దం మునుపే జర్మనీలో ప్రప్రథమంగా ప్రారంభించడం జరిగింది. ఆ రోజు యే ఆశయములతో యే ఉద్దేశ్యములతో దీనిని ప్రారంభం చేశారో యీ రోజు ఆ ఆశయములకు యే రూపు వచ్చిందో చూస్తే చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఈ రోజు మనం యే దేశ చరిత్ర యెత్తుకున్నా యే దేశంయొక్క అభివృద్ధి కార్యక్రమాలను యీ రోజున చేసినప్పటికికూడా కో ఆపరేటివ్ మూవుమెంటును ఆధారం చేసుకుని అభివృద్ధి కావడం చూస్తున్నాము. ఇటు క్యాపిటలిస్టు దేశాలు తీసుకోండి, డెమోక్రసీను తీసుకొండి లేక కమ్యూనిస్టు దేశాలు తీసుకోండి, లేక మధ్యరకంగా నియంతృత్వ దేశాలు తీసుకోండి యే దేశాల అభివృద్ధి చూసినప్పటికికూడా కోఆపరేటివ్ ప్రిన్సిపులు, కోఆపరేటివ్ సంస్థలను ఆధారం చేసుకొని చేయడం చూస్తున్నాము. అధ్యక్షా. ప్రప్రధానంగా మనం యీ ఉద్యమం గురించి ఆలోచన చేసేటప్పుడు యీ ఆశయములను నెరవేరడానికి ప్రప్రథమంగా మూల కారణాలు యేమిటి, కావలసిన ప్రాతిపదికలు యేమిటి అనేది ఆలోచన చేయవలసి ఉన్నది. అధ్యక్షా, యీ రోజున తమకు తెలియనిది ఏమీ లేదు. సహకార ఉద్యమం అనేది మొట్టమొదట మనిషి, మానేజిమెంటు చేసేటటువంటి వ్యక్తి యొక్క గుణగణాలపైన ఆధారపడి ఉంటుంది. అంటే ఆనెస్టీ అన్నమాట. ఆనెస్టీని ఆధారం చేసుకుని సంస్థలకుకూడా రూపం ఇచ్చారు. అసలు మొట్టమొదట యీ ఆశయములను అమలు జరిగేరోజులలో కోఆపరేటివ్ ఉద్యమానికి స్వరూపం తెచ్చే రోజులలో మొత్తం వెస్టరన్ యూరోపు అంతా ప్రభుత్వానికి యేమీ సంబంధం లేకుండా కోఆపరేటివ్ ఉద్యమం నడిపారు. ఈ రోజున కూడా అమెరికా, వెస్టరన్ యూరపులో కోఆపరేటివు సంస్థలకు ప్రభుత్వానికి యేలాంటి సంబంధం లేదు. ఈ ఉద్యమం కమ్యూనిస్టు దేశాలకు వచ్చేసరికి మరొక రూపం పొందింది. కమ్యూనిస్టు రాజ్యాలలో కోఆపరేటివు సంస్థ ప్రధానంగా ఉంది. వ్యవసాయం, పారిశ్రామికరంగం కోఆపరేటివ్ సిద్ధాంతం పైన ఆధారపడి తయారు చేశారు. రాగా రాగా అది సొసైటీ అడ్వాన్సు దాకా వెనిక్కు కోఆపరేటివు, అడ్వాన్సుడు కోఆపరేటివు అని రెండు రకాలుగా తయారై ప్రభుత్వ యంత్రాంగంలో మెర్జి అయినది. భోతే. డెవలపింగ్ కంట్రీస్ మన దేశం లాంటి దేశాలలో యీ ఆశయాలతో మొట్టమొదట ప్రారంభించి యీ రోజుకి యెంత తేడా ఉందని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజున కోఆపరేటివు సంస్థ ప్రభుత్వంలో ఒక డిపార్టుమెంటు అయిపోయింది. నేను

అంటున్నాను, అందువల్లనే యీ రోజు యీ సంస్థలో ఉన్న లోపాలు బయటకు రావడానికి కారణమైనది. ఏరోజు నైతే ప్రభుత్వం కోఆపరేటివు సంస్థలలో తన అధికారిని పెట్టి ఆ అధికారి ద్వారా నడిపించడానికి ప్రయత్నం చేసినారో ఆనాటి నుంచి మిగత ప్రభుత్వ యంత్రాంగంలో యే లోపాలున్నాయో అటువంటి లోపాలే యీ సంస్థలో కూడా రావడం జరిగింది. అందువల్లనే యితర డిపార్టుమెంటులలో యితర ఫిల్ సాఫ్ యాక్టివిటీస్‌లో ఖర్చు పెట్టేడబ్బును యేవిధముగా దుర్వినియోగం చేస్తున్నారో అదే విధముగా దుర్వినియోగం జరిగి ఉపయోగపడకుండా పోతున్నది. ఆ తరువాత చాలా విషయాలున్నాయి. మొట్టమొదటమంత్రిగారు తమ ఉపన్యాసంలో షార్టు టర్మ్ మీడియం టర్మ్ లోన్సు గురించి చాలా గొప్పగా చెప్పారు, అధ్యక్షా. పోయిన సంవత్సరం 30 కోట్లరూపాయల వరకు ఖర్చయినదని, యీ సంవత్సరం 10 కోట్ల వరకు పెంచి రైతులకుకావలసిన లోన్సు ఫెసిలిటీసు కలిగిస్తామని చెప్పారు. దాదాపు 1952 సంవత్సరంనుంచి యింతవరకు ప్రభుత్వం చేసిన కార్యకలాపం అంతా పర్యవేక్షణ చేస్తే మొత్తం రూరలు యేరియాలో రైతులకు యెంత తలసరి కోఆపరేటివు సంస్థల ద్వారా లేక ప్రభుత్వ రివిన్యూ డిపార్టుమెంటు ద్వారా తక్కావీ లోన్సు అభివృద్ధి కార్యక్రమాలకు రుణం యెంత చెందుతుందని ఆలోచన చేస్తే 10 % కంటె పెచ్చు రావడం లేదు. ఎంతో కృషి చేశారు. ఎక్కడెక్కడనుంచో డబ్బు తీసుకువచ్చారు. కాని రైతుకు చెందేది 10 % కంటె యెక్కువలేదు. 90 % యుషూరియస్ లెండర్సు మనీ లెండర్సు దగ్గర తీసుకుంటున్నారు. ఈ 10% అయినా సక్రమంగా సహకార సంస్థల ద్వారా రైతులకు చెందుతున్నదా అంటే అది కూడా తెలుసు. విలేజి కోఆపరేటివు సొసైటీలనుంచి సెంట్రలుబ్యాంకి వరకు పైన కొంతమంది గుప్పిట్లో పడిపోయి వచ్చినటువంటి డబ్బు సక్రమంగా కష్టపడి పండించే రైతుకు చెందడం లేదు. అందువల్లనే రైతు యెంతకృషి చేసినప్పటికి వర్షాలు పడినప్పుడు పండడమే గాని మనిషి కృషి వల్ల ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల గాని సహాయం వల్లగాని అధికాహారోత్పత్తి అధికంకావడానికి వీలులేని పరిస్థితి ఉంది. ఆ తరువాత యింకొక విషయం మంత్రిగారు చెప్పారు. మార్కెటింగు సొసైటీలలో ప్రభుత్వం చేస్తున్న కృషి రైతులకు యే విధముగా సహాయకరంగా ఉంటుందో చెప్పారు. చాలా ఆశ్చర్యకరమైన విషయం. ఆంధ్రదేశంలో ఉన్నటువంటి మార్కెటింగు సొసైటీలు యే విధముగా నడుస్తున్నాయో తెలుసును. అందులో మా జిల్లా ఒకటి. చాలా ఘోరమైన పరిస్థితి మార్కెటింగు సొసైటీలు మొట్టమొదటినుంచి యే విధముగా పని చేస్తున్నాయో ఎలక్షనయి యీ అసెంబ్లీకి వచ్చినప్పటి నుంచి తమ దృష్టికి తీసుకు రావడానికి ప్రయత్నం చేశాను. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ సరియైన సమాధానాలు మంత్రిగారు గాని ప్రభుత్వంగాని యివ్వడం జరగలేదు. దాదాపు నాలుగైదు ప్రశ్నలు కాలెటన్సను నోటీసులు యివ్వడం జరిగింది. మా జిల్లాలో మార్కెటింగు సొసైటీలలో గోడౌన్సులో ఉన్నసరుకు యే విధముగా వినియోగపడుతోందో తమ దృష్టికి తేవడానికి యెన్నిసార్లు ప్రయత్నం చేసినప్పటికి ఒక విషయం మట్టుకు నెగ్గగలిగానని సంతోషిస్తున్నాను. మంత్రిగారు మొన్ననే ఒక రిపోర్టు

హౌసులో టేబిలుపైన పెట్టారు. ఇది 24-7-67 తారీఖున ఒక కాలెట్షను నోటీసు యిచ్చాను. దానిపైన విచారణ జరిపించారు. కడపజిల్లా మార్కెటింగు సొసైటీ ఆధ్వర్యాన గోడౌన్సులో యెక్కడెక్కడ యెంతెంత సరుకు ఉందో డిఫిసెట్సు ఉన్నాయో నెలసరి యెంత మిగిలిందో రైతులకు యెంత పోయిందో అన్ని విషయాలు ఖచ్చితంగా చెప్పవలసినవిగా మంత్రిగారిని అడిగాను. రెండు మూడుసార్లు చర్చ కాగా దానిపైన ఎంక్వయిరీ జరిపించారు. ఆ ఎంక్వయిరీ రిపోర్టు అసెంబ్లీలో చదవడములో నాకు అర్థము కాలేదు. ఆ రిపోర్టు అసెంబ్లీలో పెట్టిన తరువాత ఇప్పుడు అర్థమవుతోంది. Paper placed on the Table of the House pursuant to the assurance given by the hon Minister during the discussion on Call Attention Notice on 24-7-1967 రామచంద్రన్ అనే డెప్యూటీ రిజిస్ట్రారు ఎంక్వయిరీ చేశారు. నేను call attention notice ఇచ్చినపుడు ఖచ్చితముగా చెప్పాను. ఆ జిల్లాలో వున్న ఆఫీసర్సుతో ఎంక్వయిరీ చేయిస్తే నిజము తేలదు. మొత్తము అందరు ఆఫీసర్సు ఒక రకముగానో, ఇంకొక రకముగానో వారికి లోబడ్డారు. అందువల్ల వేరేజిల్లా నుంచి staff తీసుకుని ఎంక్వయిరీచేయిస్తే రైతులకుఎంత ద్రోహముజరిగినది తెలుస్తుందని మనవిచేశాను. అటువంటిది చేయకపోగా ఇక్కడి నుంచి ఆఫీసరును పంపారు.వీరు అక్కడకు పోయి అక్కడున్న staff ను తీసుకొని ఎంక్వయిరీ మొదలు పెట్టారు. ఆక్కడ 13 సెంటర్సు వున్నవి. ఆ రిపోర్టులోని ఒక భాగము చదువుతాను. There were 10 centres covering 50 godowns with about 1, 50,00 bags. వీరు test weighment చేయడానికి అక్కడున్న సరుకును verifiy చేయడానికి పోయినప్పుడు ఒక లక్షా 50 వేల బస్తాలువున్నవి అన్ని godowns లో 13 సెంటర్సు 50 go downs ఇటువంటిది 6 రోజులలో ఒక ఆఫీసరు ఎంక్వయిరీ చేశారు. ఎంత లోప భూయిష్టమైన ఎంక్వయిరీ అయినప్పటికి అందులో ముఖ్యమైన విషయాలు బయటపడినవి. వీరు మొదట కడప గోడౌన్‌కు పోయారు. ఆ రిపోర్టులో వున్న భాగము చదువుతాను. During test-weighment of standardised bags at Cuddapah in the District Marketing Society అమ్మోనియం ఫాస్ఫేటు రు. 5775 55 పైసలు విలువ చేసేది కన్పించ లేదు. 12 మెట్రిక్ టన్నుల ఫాస్ఫేటు deficit కన్పించినది. అమ్మోనియం నైట్రేట్‌లో 9.024 మెట్రిక్ టన్నులు అంటే 4616 రూపాయల విలువ కల్గినది deficit ఇట్లా 2,3 వున్నవి total deficit 27.162 మెట్రిక్ టన్నులు రు. 13989.03 పైసలు విలువ గలిగినది కన్పించ లేదన్నమాట ఇది ఒక మార్కెటింగ్ సొసైటీ గోడౌన్‌లో రెండవ మార్కెటింగ్ సొసైటీ గోడౌన్‌లో During the test-weighment of standardised bags at Muddanur, A. Subramaniam Chary has pointed out in his confidential report on 21-6-1967 the following irregularities. During the test weighment of standardised bags at Muddanur he has noticed shortages given below :— సూపర్ ఫాస్ఫేటు 500 bags వున్నవి. ఒక్కొక్క bag లో 100 kgs. ఒక్కొక్క bag లో ఒక్కొక్క కిలో deficit అంటే మొత్తము 500 kgs. deficit వున్నట్లు చెప్పారు. అమ్మోనియం సల్ఫేటు 100 kgs వున్న bags 103 వుంటే ఒక్కొక్క bag లో 4 kgs deficit కన్పించినది. మొత్తము

412 kgs deficit అమ్మోనియం సల్ఫేట్ దాదాపు 1089 bags వుంటే ఒక్కొక్క bag కి 2 65 kgs తక్కువ కన్పించినది. మొత్తము 9276 kgs deficit దాని విలువ 2000/- రూపాయలపైగా వుందని చూపించారు చైర్మన్ గారి స్వంత ఊరు అయిన కమలాపురంలో weighment చేశారు. ఇక్కడ verification చేసేటప్పుడు ప్రతి బంధకాలు వచ్చినవి అని మనవిచేస్తున్నాను. అయినప్పటికి Senior Inspector చాల ధైర్యసాహసాలతో verification చేయడం వల్ల ముఖ్యమైన విషయాలు బయటపడినవి. In respect of Kamalapuram depot, he has reported that the result of test-weighment of Ammonium Sulphate of 50 kgs. and 100 kgs. bags revealed shortages of 4.77 and 1.25 kgs. on an average. The total deficit of Ammonium Sulphate aggregate to 4.650 tons valued at Rs. 2 thousand and odd. He also recommended that the amount should be recovered from the persons concerned. ఇట్లా 8 godowns లోవున్న deficit సంగతి నాదగ్గరవున్నది. ఎంక్వయిరీ జరిగిన వారు ఒకటిచెప్పారు. ఒక godown లో 18 వేలరూపాయల పైన, ఇంకొక godown లో 5 వేల చిల్లర, మూడవ godown లో 4 వేల చిల్లర deficit కన్పించినవి. మిగతా godowns verification చేస్తే ఇంతకంటె పెద్ద మొత్తాలు deficit కన్పించే అవకాశము వుంది అని అందులో తెలియచేశారు. 6 రోజులలో వే verification ని మూసివేయడము జరిగింది. తరువాత enkuiry గాని, verification గాని జరగలేదు. అయితే ఈ రిపోర్టులోనే ఇంకొక పేజీలో చాల విచిత్రమైన విషయాలు తెలియచేశారు. The Stock Verification Officer has brought out in his Special report another irregularity noticed by him. i. e., cash sales of Chemical Fertiliseres to individuals without permits.. he has stated that prior to the commencement of the stock verification he asked the Depot Managers of Muddanur and Kamalapuram depots to produce the last bills for checking. He stated that the Depot Managers failed to produce permits of V. L. Ws for such sales. He noticed very heavy cash sales to individuals during the period from 23- -1967 to 3-4-1967. When he asked for production of permits for the above sales, the Depot Managers produced only a few number of permits. The total sales effected during the period 23-3-1967 to 3-4-1967 in respect of Chemical fertilisers at Muddanur depot alone are listed below :—

UREA	—	1,704 bags.
AMMONIUM SULPHATE		854 ,,
CALCIUM NITRATE		108 ,,
TOTAL :		2,666 ,,

This quantity in terms of cash will come to Rs. 8 3,966.19. ఇది ఒక ప్రొసీజరు లేకుండా, V. L. W. గాని, Block పెర్మిషనుగాని లేకుండా list లేకుండా disburse చేసిన మొత్తము ఇది అధ్యక్షా. In Kamalapuram depot also he has notice a that cash sales of 1,758 bags amounting to

Rs. 55,034 were effected during the period 23-3-64 to 2-4-67. These are details :—

Urea	990 bags	
Ammoniunm Sulphate	443 „	
Calcium Ammonium	276 „	
Ammonium Sulphate Nitrate	47 „	
Total	1,758	Amount : Rs. 45,034

The Depot Manager has produced some permits in certain cases only in support of the sales. The Inspector Auditor has reported that these permits were returned by the V. L. Ws. on a quarter-sheet of paper. This is very important, Mr. Speaker, Sir. వాటికి printed forms వున్నవి. Prescribed forms వున్నవి. అవన్నీ లేకుండా quarter sheet of paper పైన 55 వేలరూపాయల విలువ గల్గిన sales వారు అక్కడ పెట్టారు. ఆతరువాత కొన్ని ముఖ్యమైన observation వున్నవి. While making his observation, thestock verification officer has further stated that there was revision in the full prices of Chemicals Fertilisers. The rates of Chemical fertilisers have been increased from 6-4-67. The Stock Verification Officer feels that these cash sales were shown by the Depot Manager in respect of the deficiency continued from previous periods in order to fee himself from the burden of paying enhanced rates. ఇందులోవున్న ముఖ్యమైన రహస్యముఅది. అంతవరకు జరిగిన sales అన్నీ 6-4-1967వ తేదీవరకు పరిమితముచేయాలి వారిలెక్క ప్రకారము, అంటే 6-4-67 నుంచి కేంద్రప్రభుత్వము యిచ్చేసబ్సిడీని వారు withdraw చేయడమువల్ల ఆ తేదీనుంచి ఎక్కువధరలకు యూరియాగాని, అమోనియముగాని అమ్మవలసిన అవసరము వుంది. అలాంటిది 6-4-67 తరువాత అమ్మవలసినస్టాకును ముందుగా అమ్మివేసి ఆ enhanced rate నుంచి తప్పించుకోడానికి ఇలాంటి తప్పుడు లెక్కలు తయారుచేశారు. దీనిని మంత్రిగారినోటీసుకు తీసుకునివచ్చాను. ఒకలక్ష 89 వేల రూపాయల సేల్సు ఇలాంటివి జరిగినవి. దీనిలో 30 వేల రూపాయలు enhanced rate కట్టవలసిన అవసరము వుండేది. ఆ 30 వేలు కూడ ప్రభుత్వానికి ఎగవేయబడింది. 30 వేలు accounts లో లేవు. అది ఏమైనది అని అడిగే వారులేరు. ఆ 30 వేలు రూపాయలు అందరికి పంపకము అయినది. ఈ రోజుకు ఎంక్వయిరీ అట్లాగేవున్నది. Call Attention Notice ద్వారా క్వశ్చన్ను ద్వారా ప్రభుత్వదృష్టికి తెచ్చాను. నేనువేసినక్వశ్చనుకు 24-7-67 న సరియైన జవాబు ఇవ్వలేదు. ఆరోజునుంచి ప్రయత్నముచేస్తే ఈరోజుకు సరియైన answer వచ్చింది. ప్రతి godown లో కొన్నివేల రూపాయలు దుర్వినియోగము చేయబడిందని ఆ రిపో

ర్టులో ఖచ్చితముగాచెప్పారు. అన్ని godowns లో test weignmentచేసినట్లయితే ఎన్ని వేల రూపాయలు దుర్వినియోగము అయినదో తేలుతుంది అని ఆరిపోర్టులో చెబితే ఇంతవరకు ఎంక్వయిరీ జరగలేదు. ఇంకా ఘోరమైనవ్యవహారము జరిగింది. 31-3-67 న హైకోర్టువారు మేనేజిమెంటు ఎన్నికలు సక్రమమైన పద్ధతిలో జరగ లేదని చట్టవిరుద్ధమైన పద్ధతులతో జరిగిందని వేసే ఎలక్షన్సు జరగాలని జడ్జిమెంటు ఇచ్చారు. నేను దీని గురించి ప్రశ్న వేస్తే మంత్రిగారు ఆ గోజు సరైన సమా ధానం ఇవ్వలేదు. తరువాత హైకోర్టు తీర్మానం ప్రకారం ఎలెక్షెడ్ బాడిని setaside చేసిన తరువాత వారు వైదొగిన తర్వాత మళ్ళీ గవర్నమెంటు ఒక కమిటిని నామినేట్ చేసింది. అది మరీ ఘోరమైన విషయం. ఎవరిపై చార్జెస్ వున్నాయో ఎవరిపై విచారణ జరిగిందో ఆ వ్యక్తినే మళ్ళీ ఆ కమిటీకి చైర్ మన్‌గా చేసి ఆ సొసైటీని వారికి అప్పగించారు. పొద్దుటూరు గోడౌనులో ఎన్ని బస్తాలు డెఫిసిట్ వున్నవని నేను ప్రశ్న పంపితే వ్యవసాయ మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. మళ్ళీ అడిగితే అదంతా మొత్తం 20 పేజీలు వుంటుంది. నాకు పాసాన్ చేయమన్నారు. ఇంతవరకు అది నాకు రాలేదు. ఆ సమాధానం, మంత్రిగారిరిపోర్టుకలిపిచూస్తే అంతా అర్థం అవుతుంది. ఎన్నిలక్షల రూ.లు డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీలో తినేశారోతెలుస్తుంది.వీరుచేసినతతంగం యింకోటివుంది. యూరియా. సల్ఫేటు, కెమికల్ ఫర్టిలైజర్సు అన్నీ వైజాగ్, కాకినాడ రేవుల నుండి వస్తాయి. వాటిని వాగన్స్ ద్వారా కాని లారీల ద్వారా కానీ రవాణా చేస్తారు. మార్కెటింగు సొసైటి ప్రెసిడెంటు కౌండర్స్ పిలచి ఇవ్వాలనే ప్రొసీ జర్ వుందికాని ఇంతవరకు కడప డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీ కౌండర్సు పిలచి లోయస్ట్ కౌండర్ కు ఇచ్చిన పాపాన పోలేదు. ఎప్పుడూ ఒక కంపెనీకే పోతున్నది. ఎప్పుడు కృష్ణా జిల్లాలో, బెజవాడలోని కృష్ణావే లారీ సర్వీసుకే పోతున్నది. టన్నుకు 12 నయాపైసలు ఒక కిలో మీటర్‌కు కోట్‌చేసినవారు వున్నారు, 11 పైసలు చేసిన వారున్నారు. 14 పైసలు కోటుచేసిన వారున్నారు. అయినా 16 పైసలు కోట్‌చేసే కృష్ణాజి కంపెనీకే పోతున్నది. కౌండర్స్ open చేసేటప్పుడు కౌండర్ కోట్ చేసిన వ్యక్తులందరూ వుండాలి. వారి సంతకాలు తీసికోవాలి. వారి సమక్షంలో open చేసి ఈ కారణాల వల్ల ఫలానా వారికి ఇస్తున్నామని చెప్పి ఇవ్వాలి. గుంటూరులో కాని, అనంతపురంలో కాని నెల్లూ రులో కాని, కడపలోకాని ఏ D. M. S. అయినా ఈ arocedure follow అయినదా అని అడుగుతున్నాను. దానికి సరైన సమాధానం మంత్రిగారు ఇవ్వాలి. నాకు కడప జిల్లా మార్కెటింగు సొసైటి విషయం తెలుసు కనుక చెబుతున్నాను. ప్రతి దానిలో కూడ దుర్వినియోగం జరగటం చూస్తున్నాము. మార్కెటింగు ఫెడరేషన్ అనేది మార్కెటింగు సొసైటీలు అనేవి రైతులు ఉత్పత్తి చేసే ధాన్యం అమ్ముడుకు కాని, కొనుగోలుకు కాని ఒక లింక్‌గా ఫంక్షన్ చేయ వలసివుంది కాని అవి తమ బాధ్యతను నిర్వర్తించ కుండా దుర్వినియోగ పరుస్తున్నవి. ఈ మార్కెటింగు సొసైటీలలో honesty అనేది లేదు. ఇంటర్నేషనల్ ఫెయిర్‌లో కూడా చాలా ముఖ్యమైన విషయాలు మన దృష్టికి వచ్చాయి

(శ్రీ) సి వి. కె. రావు (కాకినాడ):—Fourth five year plan అని ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఈ fourth five year plan ఎప్పుడు ప్రారంభం అవ్వ తుందో చెప్పగలరా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పటి thinking ప్రకారం 1969 April నుంచి 74 March end వరకు Fourth five year plan అని అంటున్నారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—సాగార్ సాగర్ [illegible] వచ్చేటప్పటికల్లా అక్కడ ఉన్నటువంటిది 540 యే లవుతుంది [illegible] తాత్కాలికమైనటువంటిది ఒకటి dam మానిరి కట్టారు. [illegible] సంవత్సరాలలో దెబ్బతిని పోతుంది. దానిని బెంచ్ సర్ ఫేస్ చేసి. alternative గా strong గా కట్టడానికి యిప్పుడు వేసిన scheme లో ఉన్నదా. ఉంటే అది commence చేస్తారా? లేక ఉన్నదానితో సంతృప్తిపడదాము అనే అభిప్రాయం ఉన్నదా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—ఉన్నదానితో సంతృప్తిపడటం అనే question లేదు. This will go on continuously.

(శ్రీ) పి. సుబ్బయ్య:—Funds లేవని work tempo తగ్గింది. Tempo check up చేసుకున్నట్లయితే చప్పకుండా 50 feet అనేది ఎప్పటిలో [illegible] పూర్తిచేయవచ్చు. Funds లేవని Project Officers అంతా గోల పెడుతున్నారు. అందువల్ల పని చాల మందకొడిగా జరుగుచున్నది. అందుకని నిధులు 50 feet వచ్చేంతవరకైనా ప్రభుత్వం యివ్వడానికి పూనుకుంటుందా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:—ఉన్నంతవరకు తంటాలు పడుతున్నాము. ఈ సంవత్సరం 450 lakhs or 480 lakhs యిచ్చినాము. Next year 350 lakhs యిస్తున్నాము. Work ఆగే question లేనేలేదు. అది continuous గా proceed అయిపోయింది. June 1968 కే 2035 అయింది. By the end of 1969 March, probably, we would have spent about Rs. 25 crores-half of the amount or a little more than half.

CONSTRUCTION OF BIGGER PROJECTS BY THE DEPARTMENT

1498—

* 2061 Q.—Sri P. Pitchaiah (Palwancha) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government will consider to carry out the work of bigger projects and other constructions through the Department itself (as was done during the reigion of Sagara, Sri Rama and Pandavas) instead of through contractors who out of love of excessive profits and in collusion with Officers are putting up constructions of doubtful durability for works for which heavy amounts are charged by them (but not even half of it is spent by them on workers), as a remedy for the solution of unemployment problem in the State ;

(b) whether the Government are aware of the tragic wastage of funds consequent to the malpractice on the part of highly qualified

Rice miller ఏవిధంగా మోడరనైజ్ చేయాలనేది ఆలోచిస్తున్నారు. National waste మనం తగ్గించుకోవాలి. పాడిని రైగా మార్కెటింగ్‌ని ఆంధ్రప్రదేశ్‌లో 100 రైస్‌మిల్స్ ఏర్పాట్లు చేసినట్లుంది. వాటిలో percentage of out turn ఎంత అని అడుగుతున్నాను. ఈనాడు ప్రయివేటు మిల్స్‌లో దాదాపు 70% out turn వస్తున్నదని తెలుస్తున్నది. Co-operative ఆధ్వర్యాన స్థాపించిన మిల్లులో 66% కంటే ఎక్కువ ఎందుకు రావటం లేదని అడుగుతున్నాను. ఆంధ్రలో కాని తెలంగాణాలోకాని మొట్టమొదట ఈ rice mills స్థాపించేముందు ఎవరు ఆధునిక పద్ధతిలో, మంచియంత్రాలు తయారు చేస్తున్నారో తెలుసుకొన్నారా? నాకువచ్చిన information ప్రకారం తెలంగాణానుండి వచ్చిన rice mills చాలా అధ్వాన్నంగా మిషన్స్ ఇన్‌స్టాల్ చేయటంలో పరమదుర్మార్గమైన మార్గాలు అవలంభించారని తెలుస్తుంది. హైదరాబాదు పరియాలో రైస్ మిల్స్ మాన్యుఫాక్చరర్స్ ఎక్కడైనా వున్నారా అని అనుమానం కల్గుతున్నది. మనంస్థాపించిన 100, 110 రైస్‌మిల్లులో ఎన్ని సక్రమంగా పనిచేస్తున్నాయి? వాటివల్ల ఎంత national waste జరుగుతున్నదో ఆలోచించారా? వాటినన్నిటిని సక్రమమార్గంలో నడిపిస్తే ఆహార ధాన్యాల కొరత వుండదని మనవిచేస్తున్నాను. మంత్రిగారు పాస్‌పోర్టు వ్యవహారం అమలుజరుపుతామని చెప్పారు. ఈ రోజు రైతులకు రుణాలు దొరకటం చాలా కష్టంగా వుంది. అసలు లాండ్ మార్టి గేజ్ బ్యాంకుద్వారా మనం పంపిణీ చేస్తున్న రుణాలు సక్రమంగా సకాలంలో రైతులకు అందజేయాలంటే వారి properties కి సంబంధించినంత వరకు ఏ విధమైన చిక్కులు లేకుండా చేసేపద్ధతిలో ఈ పాస్‌పోర్టులుపెట్టాలన్నారు. కాని యింతవరకు ఆకళింపుచేసుకోవడమేగాని మంత్రిగారు ఒక రూపం యిచ్చి, ఒక బ్రోసీజరు తయారుచేయలేదు. ముఖ్యం అయినప్పటికీ యీ passport పద్ధతి బయటకురాకపోవడం శోచనీయం. Agriculture Refinance Corporation నుంచి ఎంత డబ్బు వచ్చినా, ఆ డబ్బు Land Mortgage Banks ద్వారా కొద్ది మందికి మాత్రమే,—పెద్ద పెద్ద భూస్వాములకు, పెద్ద కమతాలవారికి మాత్రమే దొరుకుతున్నది. Land evaluation కు సక్రమ పద్ధతి లేకపోవడంవల్ల మధ్య తరగతి రైతులకు, చిన్నవారికి డబ్బు అందకపోవడం జరుగుతోంది; ఋణం తీసుకొనుటకు కావలసిన solvency లేదనే argument పైన ఋణాలు ఇవ్వడం లేదు. కనుక passport కు సక్రమమైన పద్ధతిలో త్వరలో ఒక బ్రోసీజరు ఏర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri P. Narsa Reddy (Nirmal) :— Mr. Speaker, Sir, I am supporting the Demand presented by the Minister for Co-operation.

The co-operation, Mr. Speaker, it is said that it is a way of life. As such, any amount of Government interference or initiative may have to be looked into a special context. The human element is there in all activities where the Co-operative Movement is engaged in. As such, since we cannot say human nature as it is perfect in all its speheres, so also we cannot say the Co-operative Movement as

such in our country is perfect in all respects. So also it cannot be regulated by any administration or specific injunctions, limiting the capacity or activities under certain boundaries. Because, the life as you know is regulated by virtues and not by any specific injunctions. Somebody say that all Societies Marketing Societies or any other Societies are dis-honest. I would say that view is very limited in approach. Because, if that is the approach or that is the basic attitude, then we will have to say the human nature itself is dishonest. So in a socialistic society, where the vast masses of humanity have to be pulled out of misery and ill-development and in all the economic inactivities, it is necessary that this Movement will have to be brought forward whether anybody likes it or not. To take a stand that the Societies as such would not be sincere enough in their work, would be just like putting barriers in the progress of the Co-operative Movement. I would say that in the country at large apart from Andhra Pradesh itself, there have been some limitations but that limitations would not be of the Movement itself but the human element. So, to put the blame on the Government or on any particular individual Society is not good. We have to search ourselves whether in the approach we have other problems are we sincere enough or not. The Marketing Societies in the State, I would say Sir, in the recent times, have been endeavouring to do its lot. It may not have perfection, I admit. But neper the less they are trying to do their best in the limited sphere of their rights and duties. An instance of such, the Hon'ble Minister has given in his statement, showing the amount of the business, the Co-operatives have done in the last 3 or 4 years in all the spheres i. e. rice, paddy and maize etc. So far as the Co-operative Movement is concerned, if it is regulated properly and the human element working in the Co-operative Societies do the work honestly and diligently, then the poor farmer or the marginal cultivator can get his due. So far as the Co-operative Societies are concerned, according to the recent policy of the Government that the Societies in our State specially in Telengana were given the Maize export, has benefited to a large extent not only to the farmers in the State but also it has helped the Marketing Societies in Telengana area to the extent of 13 Societies to have a good basis to do further business in helping a farmer to get good price. You are aware Sir, that about 3 years back, the price of Maize was low as Rs. 40 to Rs. 45. Until the Co-operatives entered the field, there was no worth mentioning price due to the farmers. It was due to Co-operative Societies, the farmers got a price of Rs. 70 and round about Rs. 85 maximum. So, I would say that the Societies have done a great effort and did well in giving better price to farmer and in stabilising their own resources.

In this connection, I would like to invite your attention to the All India Grain Dealers' rally here some time back where they have said that if the Co-operatives are in the business, there is not only the farmer that is suffering but also the consumer and their powerful media not only caught the view of other merchants here but some of our public representatives—M. L. As and MPs. They have tried their level best to see that the Marketing Societies are deprived of such facilities extended by the Government with the result many

writ petitions were filed in the High Court by engaging powerful Lawyers to see that the Marketing Societies do not proceed further. The merchants' community probably have thought that in case the Co-operative Movement comes forward in all its might and in all its quality, then the merchants would have no way out and they cannot continue their sucking the blood of the farmer. With this the mobilisation continued and to a certainextent, they have been successful. So, I would say, that in order that the poor farmer or a marginal cultivator in our State has to be benefited, it is but necessary that the Marketing Societies in the State will have to be encouraged whatever short falls or short comings there might be in the personnel here and there and should not be taken as an yardstick and made a view that the Co-operatives should be scrapped and put an end to the Movement. If we do so, that would be going contrary to the Socialism. We are going on the path of Socialistic pattern of Society and in the name of Socialism, for the benefit of cultivators so many speeches have been made and so many theories are propounded. But when the question of actually putting it into practice comes, everybody tries to fall on the Marketing Societies. I admit Sir that there have been some short comings. So far as the Co-operative Societies are concerned, I remember a saying in Urdu गरीब को बीबी सब की भाभी That means— Poor man's wife is everyboyd's sister-in-law. So everybody who wants some topic, they will try to find out some Society doing some bad business somewhere in the corner of the State and make benefit out of it. I would respectfully submit that we are trying to put the clock back. If we naturally put our Co-operative Societies in better foundations and takes them on a better path, it would naturally benefit the downtrodden. I would say Sir, that all of those who try to criticise these Societies, may try to manage with one and try to put it up on correct lines rather than trying to find fault with the movement.

So far as distribution of fertilizers by the Marketing Societies is concerned, I would draw your attention. Recently the Government has announced that private trade would be allowed and about 40 per cent of the fertilizers in the District be given over to the private people and about 65 per cent to the District Co-operative Societies. I would say that these Societies have done the distribution fairly well. But nevertheless the restrictions of the Government in giving an upper hand to V. L. Ws, or Extension Officers over the Taluk Societies and District Societies in distributing fertilizers to any farmer has handicapped the Societies. Now the Government has realised the position and scrapped the entire thing which has been in vogue previously and the Societies have been given a free hand in the distribution of fertilizers. However bad a Society may be, Sir, I would say that the fertilizers can reach the remotest corner through a Co-operative Society only. We cannot blame the merchant also because he is not there to do any service or carry out orders of the Government He will have his own shop or any such thing at certain place and the farmer has to get fertilizer or any such thing required from him. The Co-operative Societies are said to be under the patronage of the Government in the matter of distribution of fertilizers. I would say that it has received a step-motherly treatment in

as much as the interest that the Government is charging and the administrative charges of Rs. 6 or 6½ per ton on all the fertilizers that are sold and even on the stocks that are accumulated the interest being taken is against a fair principle and I would say that the Government should extend all greater benefits or relaxations and should not impose any such administrative charges on the Societies.

One aspect which is very beneficial to the farmer Sir, i. linking credit with marketing. The hon. Minister has said that so far as this aspected is concerned, it has been the All India Policy The credit facilitiesnow provided by the Co-operatives are only 14 percent. Since 1951 to 1968, the development that we could do was, from 3per-cent, we have come up only to 14 per cent that too covering 0 per-cent of population in our State, by this credit system. In order that greater credit is available to all, various suggestions have been made by various all India conferences that there should be effective process by which the credit could be linked with market ng and as such, necessary steps may be taken in that respect Sir. A policy has been followed by all the States that of formulating credit assistance to the Marketing Societies. So far as our State is concerned, in the last two years, out of 14,000 Societies that were existing in 1965, only 7,450 were affiliated to Marketing Societies. According to current statisties, out of 14,000 and odd Credit Societies as many as 11,000 are affiliated with Marketing Societies. Mere affiliation would not yield good results because the loaning method and the recoveries have not been encouraged in our State compared to Madras and Maharashtra. In other States, the loan recoveries through this method of linking credit with Marketing have been considerably increasing from year to year where as in our State it has gone down from year to year and in 1966–67, I believe there is no recovery at all through this system i.e. through the Marketing Societies. So, I would respectfully submit that Government will have to take necessary steps in improving this method of linking credit with marketing and in order that the poor farmer or a marginal cultivator would get a better deal in the Co-operative Societies in the matter of credit, it is necessary that the present system should be changed on the pattern of the system that is followed in Japan. In Japan, there are two distinct perspectives in regard to agriculture. One is so far as agriculture improvement and Projects are concerned, the Government will undertake it and so far as impots, supply of credit and every thing i.e. daily requirements of an agriculturist are concerned, they are done by the Agricultural Co-operatives under the Farming Guidance Project Schemes. It looks to all the needs of the farmer in supplying credit etc. and as far as organisation is concerned, there is no limit for the number of units or Societies in a particular village. We have got a procedure that a Society having the option, can admit any Membr it likes. For the success of the Co-operative Movement, we may adopt the Japanese method of having several Societies in a village and coordinated to one Agricultural Village Co-operation and then to see that the admission of Members or running the credit etc Therefore, I would submit that the Japanese method of credit in the rural areas is very important and that method has to be followed. Otherwise, this 14 per cent of coverage will not be satisfactory.

About Telengana services, I would say, that there has been an agitation by the former Hyderabad State Senior Inspectors and also the Assistant Registrars. The Senior Inspectors have been equated with Senior Inspectors of former Madras State due to which there has been some injustice, though they have been equated because of similar emoluments, duties, functions and qualifications. So far as Assistant Registrars are concerned, it has been decided that they should be placed above the C.S. Rs. Both these two things have not beelooked into by the Government. I would submit through you that the Government may take action with greater courtesy and helping hand because after all, there are only two such cadres left and their agitation in the High Court would not be good.

Thank you.

(శ్రీ) కె. ప్రభాకరరావు:—అధ్యక్షా, కోఆపరేటివ్ డిపార్టుమెంటులో ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఆశించిన మేరకు ఫలితాలు దక్కటంలేదు. కారణం ఏమిటంటే—యీ సొసైటీలలో పదవులు ఆక్రమిస్తున్న పెద్దలు కొన్ని తరాలపాటుగా వారే ఉండటం, వారి ఆశ్రితులకు, స్నేహితులకు, మిత్రులకు ఆ లాభం అందించటం జరుగుతున్నది. అవసరం ఉన్న రైతులకు ఆ ఫెసిలిటీస్ అందటంలేదు. ఆ సౌకర్యాలు రైతులకు దూరంగా ఉంటున్నవి. మంత్రిగారు రేడికల్ రిఫారమ్స్ తీసుకువచ్చి ఆఫీస్ బేరర్స్ 2 టరమ్స్, 3 టరమ్స్‌కన్నా ఎక్కువ ఉండకూడదు అని రిస్ట్రిక్షన్ పెడితేగాని ఒక పెద్ది ఎట్‌మాస్‌ఫియర్ కలుగదని మనవి చేస్తున్నాను. సెంట్రల్ బ్యాంక్‌లో ఒకే వ్యక్తి డికేడ్స్ తరబడి ప్రెసిడెంటుగా ఉండటం జరుగుతున్నది. ఆయనయొక్క అనుయాయులు తప్పితే ఇతరులు ఎవరూ యీ సొసైటీలో ప్రవేశించటానికి అవకాశం లేకుండా పోతోంది. ఆయన తన మిత్రులను ఆదుకోవడంకోసం loans అన్నీ కేవలం కాగితంమీద తిరగ్రాతలువాసి adjustment చేయడం జరుగుతోంది. ఇలా జరగడంవల్ల కొన్ని కోట్లాది రూపాయలు మనకు బకాయిలు ఉండిపోవడం జరుగుతున్నది. For instance—నెల్లూరు సెంట్రల్ బ్యాంకు సుమారు 70 లక్షల రూపాయలు due పడి ఉన్నదని విన్నాము. కొద్ది రోజుల క్రితం చానికి elections కూడ stay చేయడం జరిగింది అనుకుంటాను. Special officer ను వేశారు. వారు within short time 20 lakhs collect చేయడం జరిగింది. కాబట్టి special officers regime ఉంటేనే dues ఉన్నటువంటి Banks లో మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో—కొద్ది కాలంపాటు Special Officers ను continue చేసి మిగిలినటువంటి 40, 50 వేల రూపాయల dues వసూలు చేయడానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. కోనసీమలో Pilot schemes పెట్టి Societies కు long term lease, 10 సంవత్సరాలకు Lanka land lease ఇవ్వడం జరిగింది కాని కొద్ది లంకలు కోనసీమలో ఉండే, central delta లో ఉండే తాలూకాకు చెందనటువంటివి, రామచంద్రపురం తాలూకాకు చెందనటువంటివి ఉండడంవల్ల వాటిని long term lease యివ్వకుండా short time lease one year, two years lease యివ్వడం జరుగుతున్నది. Two years lease యివ్వడంవల్ల lease period అయిపోయిన వెంటనే ప్రక్కన ఉన్నటువంటి

డుండగులు ఆ భూములలో ప్రవేశించి cash crops అవి ఉన్నట్లయితే దూడలు వగైరా తోలి వాటిని ధ్వంసం చేయడం జరుగుతోంది. కాని actual గా అక్కడ ఉన్నటువంటి రైతాంగం అంతా చాల enthusiastic గాను machinery zeal తోను పంటలు పండించడం జరుగుతోంది. Commercial crops నువ్వులు banana మొదలైనటువంటి పంటలు వాళ్ళు చక్కగా పండిస్తున్నారు. ఈ విషయంలో మంత్రిగారికి ప్రత్యేకంగా ఆ రైతులను తీసుకువెళ్ళి మనవి చేయడం కూడ జరిగింది. సత్వరమే వారికి 10 years lease యిచ్చేటట్లుగాను, long term loans కూడ యివ్వవలసిందని కోరుతున్నాను. ఎందుచేతనంటే cash crops పండించాలంటే water supply కావాలి. Filter points అవి వేయాలంటే వాళ్ళకు loans వగైరా యిస్తే నేగాని వెలువడడంలేదు. Long term loan యిచ్చినట్లయితే filter points వేసి ఎక్కువ పండించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తప్పకుండా వారికి ఈ మేలు చేయాలని కోరుతున్నాను. Land Mortgage Banks విషయంలో భూమిమీద ఎవరైనా తనఖా పెట్టుకోవాలని అంటే ఎన్ని సంవత్సరాలు అయినప్పటికీ అప్పులు రావడంలేదు. ఇదికూడ Central Bank లాగానే పదవులను ఆక్రమించుకొన్న పెద్దలు సంవత్సరాల తరబడి ఉండడం వాళ్ళు ప్రజలయొక్క శ్రేయస్సు దృష్టి కాకుండా వాళ్ళ రాజకీయాలు, letter-pads మీద President అని వేసుకోవడం తప్పితే ప్రజలకు ఏ విధంగాను ఉపయోగ పడనటువంటి వ్యక్తులు చాలమంది ఉన్నారు. మా అమలాపురమునకు సంబంధించిన విషయాలు మంత్రిగారితో మనవిచేయడం జరిగింది. ఆయననే మళ్ళీ ప్రత్యేకంగా ప్రెసిడెంటుగా వేసి ఏదో కమిటీ వేసుకోమని చెప్పారు. ఆయనకు interest ఉన్నటువంటి directors కు agendas in time వెడుతున్నాయి. ఆయనకు interest లేనటువంటి వ్యక్తులు ఎవరైనా directors గా ఉన్నట్లయితే వాళ్ళకు meeting అయిపోయిన మరునాడు ఎజండాలు అందడం జరిగింది. ఇటువంటి వ్యక్తులు ఆ field లో ఉండడంవల్ల ప్రజలకు ఏమి మేలు జరగదు కాబట్టి యిటువంటి విషయాలలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని మంత్రిగారు ఏదైన ఒక reform తీసుకురావాలని కోరుతున్నాను. Young legislators ఎవరైనా వచ్చి represent చేశారు అంటే ఆ మాటలకు weight యివ్వాలని కోరుతున్నాను. కేవలం graeyhair politicians కాకుండా, young legislators కు black ను black గాను, white ను white గాను represent చేసే capacity ఉంటుంది, twist చేసే capacity వారికి ఉండదు. ఈ విషయంలో కూడ యిటువంటి అనర్థాలు జరుగుతున్నాయి. అక్కడ ఉండే ప్రజలకు Land Mortgage Banks లో డబ్బు దొరకడం లేదని మంత్రిగారికి చెప్పడం జరిగింది. అయినప్పటికీ మంత్రిగారు, వారికి ఏ pressures ఉండడంవల్లనో ఎందుచేతనో అది ఖాతరు చేయడంలేదు. అక్కడ అన్యాయాలు జరగడం మొదలు పెడుతున్నాయి. Special Officer regime ఉన్నా ఫరవాలేదు. Special Officer regime లో good amount of work అక్కడ turnover

శాఖ. చాలమందికి loans యివ్వడం జరిగింది. కనీసం ఆ Special Officer regime అయినా continue చేయమని కోరుతున్నాను. In the best interests of the people credit pass-book system ను క్రిందటిసారి budget session లో మంత్రిగారికి చెప్పడం జరిగింది. It is a laudable proposition. అది limelight చూడడానికి ఎన్నాళ్లు పడుతుందో చెప్పలేదు. మంత్రులు ఈ శాఖలో ఉండవచ్చును. మరల యింకొక శాఖలోకి మారవచ్చు. కొత్తమంత్రి ఎవరైనా ఈ శాఖలోకి వచ్చారంటే యిది cold storage లోకి పోతుంది. మళ్ళీ limelight చూసే అవకాశం ఉండదు. ఇలాంటి enthusiastic ministers ఉన్నారు కాబట్టి as early as possible దాని defects సమిటో rectify చేసి, అది limelight చూసే అవకాశం కలిగించి పేద రైతాంగానికి ఉపయోగపడేలా చూడమని చెపుతున్నాను. Co-operative Marketing Societies ను కూడ యిదివరకు ప్రకాశం పంతులుగారి time లో ఉండేటట్లుగా Producer cum Co-operative Societies పెట్టి ఎక్కువగా పండించే రైతుకు తగిన ధరలు గిట్టేటట్లుగాను, ప్రజలకు సరుకులు అందుబాటులో ఉండేటట్లు చేయవలసిందని కోరుతున్నాను. తూర్పుగోదావరి జిల్లాలో especially కూడా Central delta లో commercial crops, Fruits ఎక్కువగా పండించే అవకాశం ఉన్నది. మా లంక భూములలో banana, jack fruits, మామిడిపండ్లు యింకా అనేకమైన పండ్లు పండించడం జరుగుతున్నది. కొన్ని లక్షలు, కోట్లాది రూపాయలు వెలువ అయిన పండ్లు పండించడం జరుగుతోంది కాని దానియొక్క లాభం రైతుకన్నా మధ్యనఉన్న దళారీలు, commission agents కు పోతున్నది. కాబట్టి Fruit Growers Society ఒకటి మా Central Delta లో పెట్టమని గతంలో నేను మంత్రిగారికి మనవిచేయడం జరిగింది. ఈ విషయంలో తప్పకుండా వారు ప్రత్యేక శ్రద్ధవహించి మా Central delta లో Fruit Growers Society, Co-operative Marketing Society పెట్టించాలని కోరుతున్నాను పండిన పండ్లు త్వరగా పాడై పోవడానికి అవకాశం ఉన్నది. మాకు export అంతా రాజమండ్రి railway station నుంచి జరుగుతుంది. ఎక్కువరోజులు అక్కడ పండ్లు నిలవ ఉండడంవల్ల కుళ్ళిపోయి damage జరగడానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా కుళ్ళిపోవడంవల్ల రైతుకు విపరీతమైన నష్టం జరుగుతోంది. ఒక Cold storage Plant రాజమండ్రిలో establish చేయమని కోరుతున్నాను. Super Bazar విషయంలో, అది సక్రమంగా నడుస్తుందని ఆశించేవాళ్ళలో నేను ఒకడిని. ఇవి యింకా తొందరగా thickly populated cities లో పెట్టమని కోరుతున్నాను. ఇవి పెట్టేటప్పుడు ఒక విషయం గ్రహించమని కోరుతున్నాను. ఇందులోకూడ ఎక్కువగా mismanagement జరుగుతున్నట్లుగా వినడం జరుగుతోంది. అవన్నీ rectify చేయాలంటే youngsters తో కూడిన కమిటీస్ వేసి ఎక్కువ importance youngsters కు యివ్వమని నేను request చేస్తున్నాను. Super Bazar లో అమ్మేటటువంటి commodities లో కొన్ని, inferior commodities ను కూడ తీసుకువచ్చి అక్కడ పెట్టడం జరుగుతోంది. అటు వంటివి జరగకుండా మీరు, minister గా visit చేసినట్లు కాకుండా ఒక

common man గా all of a sudden వెళ్ళి అక్కడ ఉండే products ను మీ అంతట మీరుగా తనిఖీచేసి, లేకపోతే మీ యింటిలోకి అవసరమైన సరుకులు కూడ అక్కడనుంచి తెప్పించుకొని అని పరీక్ష చేసి అవసరమైన సూచనలు చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. Super Market లో యింకొక defect ఉన్నది. అమ్ముడుకాకుండా ఉండే సరుకు ఏదైన ఉన్నట్లయితే, పిస్తాపప్పు, జీడిపప్పు యిట్లాంటివి ఏవో మిగిలిపోయి ఉండే వీటిని నిత్యావసర వస్తువులతో club చేసి compulsory గా కొనమంటున్నారు. అది common man కు luxury అవుతుంది. వాళ్లు భరించరానటువంటి వస్తువు అవుతుంది. ఇటువంటివి club చేసి compulsory గా కొంచేసే శనగపప్పు అమ్ముతాను లేకపోతే మరొక వస్తువు అమ్ముతాను అనడం జరుగుతోంది. ఇటువంటి compulsion లేకుండా free market ఉండేటట్లు చేయాలని కోరుతున్నాను. Taxi Drivers Co operatives యిదివరకు విజయవాడలోను, కాకినాడలోను పెట్టడం జరిగింది అనుకుంటాను. మా Central Delta ఒక isolated area floods వచ్చినట్లయితే complete గా main land నుంచి isolate అయిపోయి ఉంటాము. మాకు railway conveyance గాని మరొక conveyance గాని లేదు. Bridge పడినప్పటి నుంచి main land తో మాకు ceqnections ఉండడానికి అవకాశం ఉన్నది. అక్కడ అనేకమైన private taxies ఉన్నాయి. ఎక్కువ business ఉంటుంది కాబట్టి Taxi Driver. Co-operative Socitey, Riksha Pullers' Co-operative Societyమూ Central Delta లో పెట్టమని మంత్రిగారిని కోరుతున్నాను. Taddy Tappers కు తెలంగాణా area లో co-operative society facilities కలిగించారు. అదే facility ఆంధ్ర area లో కూడ కలిగించాలి. Prohibition scrape చేయడం definite గా జరిగినట్లయితే మరీమంచిది. పొడిగించడం జరిగినట్లయితే Toddy Tappers Co-operative Society facilities అక్కడకూడ extend చేయమని కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, గౌరవనీయులైన సహకార శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ కోఆపరేటివ్ విధానముతో ఎలా ముందుకు వెళుతున్నది మంత్రిగారు వివరం చేశారు. మన ప్రభుత్వం యొక్క ఉద్దేశంగాని, భారత ప్రజల ఆకాంక్షగాని ఏమిటంటే—సోషలిజం స్థాపించుకోవాలని. సోషలిజం స్థాపించుకోవాలంటే—అందుకు సహకార ఉద్యమం ప్రథమ సోపానం. ఈ ప్రథమ సోపానాన్ని సాధించాలంటే, ప్రభుత్వం ఒక్కటే సాధించలేదు. ప్రజలు, ప్రజానాయకులు, పార్టీలు అందరూ కలిస్తేనేగాని యీ సహకార ఉద్యమం శీఘ్రంగా అభివృద్ధికావడానికి అవకాశాలు వుండవు. మొదట్లో యీ ఉద్యమం కేవలం సహకారం పైననే ఆధారపడి వుండేది. రానురాను, రైతులకు ఋణాలు యివ్వడం ప్రారంభమైన తరువాత, రైతులోకం మేలుకోవడం జరిగింది. ఈ ఉద్యమమును ఉపయోగించుకొని, తమ

జీవితాలను చక్కదిద్దుకొనడానికి వారు యిప్పుడు ప్రయత్నించడం జరుగుతున్నది. దానితోబాటు, సహకార మంత్రిగా వచ్చిన గౌరవనీయులు విజయ భాస్కరరెడ్డిగారికి దీనిలోని లోటుపాట్లు అయినకు బాగా తెలుసు. దీనిని చక్కదిద్ది, ముందుకు తీసుకువెళ్ళడానికి వారు సర్వవిధాల ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రయత్నం వలన చక్కబడుతుందిగాని మాటలతో, విమర్శలతో చక్కబడడానికి ఆస్కారం లేదని మనవిచేస్తున్నాను. ఆయా ప్రాంతాలలోని ప్రజానాయకులు, ప్రజా సేవకులు యీ రంగములో ఎక్కువ శ్రద్ధ తీసుకొని కో-ఆపరేటివ్ స్టోర్సుగాని, సంఘాలుగాని, అక్కడ ఎటువంటి అన్యాయాలు జరుగకుండా, ప్రజలకు యీ ఉద్యమం ఉపయోగపడే పద్ధతిలో జరిగేటట్లు వారు చూడవలసివుంటుంది. అంతేగాని, కేవలం ఉపన్యాసాలతోను, విమర్శలతో, మాటలతోను మాత్రం యీ పనిజరిపేరదని నేను మిత్రులకు ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. మంత్రిగారికి యీ విషయాలన్నీ చక్కగా తెలుసు. ఎక్కడెక్కడ ఎవరెవరు ఏమి చేస్తున్నారనేది కూడా వారికి తెలుసు. వారు రైతులు, ఇతర ప్రజల యీ ఉద్యమము వలన ఎక్కువ ఉపయోగాన్ని పొందే అవకాశము కలుగజేస్తారని ఆశిస్తున్నాను. అంతేగాక, అగ్రికల్చర్ రిఫినాన్సింగ్ కార్పొరేషన్ నుండి వచ్చే సహాయంలో 90 పర్సెంట్ వ్యవసాయాభివృద్ధి కొరకు వినియోగిస్తామని చెప్పినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను.

ఇంకొక విషయం నాగార్జునసాగర్‌లో ప్రయత్నం చేశారు. ఒక సంవత్సరంలో 65 పర్సెంట్ కల్టివేషన్ క్రిందకువస్తే అది చరిత్రను సృష్టించడమే. అయితే రాయలసీమకు సంబంధించి మాత్రం ఒక మాట యీ సందర్భంలో చెప్పాలి. భైరవానితిప్ప ప్రాజెక్టు విషయం వున్నది. అది యీనాటికీ రాలేదు. కాబట్టి, అగ్రికల్చర్ రి-ఫైనాన్సింగ్ కార్పొరేషన్ ద్వారా వెనువెంటనే యీ కార్యక్రమమును తీసుకుని, అధికోత్పత్తి తోడ్పడ వలసినదిగా నేను కోరుతున్నాను.

ఇంక, వ్యవసాయ పనిముట్లకు సంబంధించిన విషయమున్నది. సమయానికి ఎరువులు యివ్వరు; కావలసిన పనిముట్లు యివ్వరు అనేది ఒకటి వున్నది. దీనికి సంబంధించి ఒక వర్కుషాపు పెడతామని అయిదారేళ్లుగా అంటున్నారు. మంత్రిగారు యిప్పుడు ముందుకువచ్చి అటువంటిది ఏర్పాటుచేసి, రైతులకు అందజేస్తామంటున్నారు. చాలా సంతోషం. అయితే యీ సందర్భంలో ఒక విషయం మాత్రం వారు దృష్టియందువుంచుకొనవలసివున్నది. ఇటువంటి వీవి ఏర్పాటు చేసినప్పుడయినాసరే, కొంత దూరం వెళ్ళిన తరువాత ఉద్యోగులు యివి నష్టదాయకమని, వీటివలన లాభం లేదని, ఫెయిల్యూర్ అని, నిరూపించడానికి ప్రయత్నిస్తూ వుంటారు. అందువలన, యీ విషయాన్ని మనసులో వుంచుకుని, రైతులకు సహాయకరంగా వుండేవిధంగా దీనిని ఏర్పాటు చేసి, అధికోత్పత్తికి తోడ్పడవలసినదిగా కోరుతున్నాను. అప్పుడు రైతాంగానికి చాలా సహాయం చేసినవారవుతారని మనవిచేస్తున్నాను.

ఇకపోతే, నాలుగవ ప్రణాళికలో 600 ప్రాథమిక సహకార సంఘాలు పెట్టి యిస్తామంటున్నారు. రాయలసీమ శాశ్వత ఋణగ్రస్తం. అక్కడ రైతు కూలీలకు బొత్తిగా పని లేదు. ఇటువంటి సంఘాలను గనుక రాయలసీమలో ఎక్కువగా ఏర్పాటు చేసినట్లయితే అక్కడి వారికి కొంతవరకు పని దొరకడానికి అవకాశమేర్పడుతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం తప్పకుండా యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుంటుందని కూడా ఆశిస్తున్నాను. రాయలసీమకు యీ విషయంలో ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి, పీటని అధికంగా అక్కడ ఏర్పాటు చేయవలసినదిగా మరొకసారి కోరుతున్నాను. అనంతపురంజిల్లాలో రెండేళ్లక్రిందట రిజిస్టర్ అయినప్పటికీ, ఆది ఎట్లా పని చేయాలో వారికి చెప్పలేదు; వారికి తగు సహకారం అందజేసినట్లుగాలేదు. కాబట్టి, యీ సందర్భంలో నేను ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా ఒకటి కోరుతున్నాను. అసలు యీ సొసైటీస్ పెదలకొరకు, పెద్దల కొరకా? అని అడుగుతున్నాను. పేదల కొరకే అయినట్లు యితే యివి ఏవిధంగా పని చేస్తున్నవి? పేదలకు ఎంతవరకు సహాయపడుతున్నవి? ఏ సంఘాలలో ఎంత మంది సభ్యులు వుంటున్నారు? వారు ఏవిధంగా పని చేస్తున్నారు? యీ విషయాలన్నీ కూడా దృష్టిలోకి తీసుకుని జాగ్రత్తగా ఆలోచించవలసివున్నది. లేకపోతే, ప్రభుత్వం యింత డబ్బు ఖర్చుపెట్టి పీటని ఏర్పాటు చేసినప్పటికి, ఎవరికైతే సహాయం అందవలసివున్నదో వారికి మాత్రం అందకుండాపోయే ప్రమాదమున్నదని మనవిచేస్తున్నాను. ఈ పట్టా పాస్‌బుక్స్ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అమలు చేయవలసివున్నది. దీనివలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని మనవిచేస్తున్నాను. దీనిని ఉద్యోగులు ఫెయిల్యూర్ అని ప్రూవ్ చేయడానికి ప్రయత్నిస్తారని, అందువలన ఎన్ని కష్టనష్టాలు ఎదురయినప్పటికికూడా దీనిని తప్పకుండా అమలు జరపడానికి మాత్రం ప్రయత్నించవలసినదిగా మరొకసారి వారిని కోరుతున్నాను. ఇంక, యీ సొసైటీలు ఏ విధంగావున్నాయి? ఇవి ప్రజలకొరకా? పెత్తనం చెలాయించే వారికొరకా? అని నేను అడుగుతున్నాను. రాష్ట్రచేనేత సహకార బోర్డుకు అధ్యక్షులుగా ఉన్న మిత్రుడు చిట్టా వెంకటస్వామిగారి సొసైటీలో ఎంతమంది సభ్యులు వున్నారో తెలుసుకోవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. 28 మంది సభ్యులు లేరు. 28 మగ్గాలులేవు. ఆయిన కొత్తలచ్చిని సొసైటీ పుట్టించారు. దానిలో సెలిగేట్‌గా వచ్చి పెత్తనం కావాలని ప్రయత్నం చేసి, పెత్తనం సంపాదించాడు. ఆ గ్రామస్థులు వారు అక్కడ వుండడానికి వీలులేదంచే ఆక్కడ రాజీనామా యిచ్చి, ఉరవకొండలో ఒక కొత్త సొసైటీ 28 మంది సభ్యులతో, 24 మగ్గాలతో వుండగా ఆక్కడి 13 మందితో ఒక సొసైటీ ఏర్పాటుచేసి దానికి సెక్రటరీ అయినాడు. ఈ విధంగా చేనేత కార్మికులకు వ్యతిరేకంగా వుండేవారు, చేనేత ఉద్యమానికి వ్యతిరేకంగా వుండేవారు కేవలం పెత్తనం కొరకు యిటువంటి పనులు చేస్తూ ఫాల్స్ సొసైటీస్ నిర్మించుకొంటున్నారు. నేనీమాట అంటున్నందుకు కొటయ్యగారికి కోపం రావచ్చు. మా వైపు జరుగుతున్న విషయాలను నేను చెబుతున్నాను. ఒక కమిటీని నియమించి యీ సొసైటీలో ఏమి జరుగుతున్నదో పరిశీలించి చేయవలసినదిగా

engineers with Indian & Foreign degrees who allot contracts to influential leaders, and also deceive both Government and the public by charging percentages:

(c) if so, the reason for not taking action against them; and

(d) the possibility of rectifying the above situation?

Sri K. Brahmananda Reddy :—(a) Big projects are normally done through contractors. However, whenever found necessary and feasible departmental execution of specific items of work is also resorted to.

(b) No, Sir. Action will be taken if such instances are brought to notice of the Government.

(c) & (d) Do not arise.

పెద్ద ప్రాజెక్టు contractors ద్వారా చేయిస్తారు ఎప్పుడైనా అవసరం అయితే సాధ్యమైనప్పుడు కొన్ని ప్రత్యేకమైన items departmental execution కూడ జరుగుతుంది.

(బి) లేదు. ఏదైనా ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తే action తీసుకోబడుతుంది.

(సి. డి) ఉత్పన్నం కాదు.

(శ్రీ పి. పిచ్చయ్య :—కలియుగం వచ్చిన దగ్గరనుంచి పద్ధతి అంతా మారింది. కష్టపడి పని చేసే కూలి వాళ్ళ పొట్టగొట్టి ప్రభుత్వం యొక్క డబ్బును దుర్వినియోగం చేస్తూ contractors బాగు పడుతున్నారు. ఇది స్వంతంగా ఎందుకు చేసుకూడదు? contractor బాగుపడి అతలు లతలు సంపాదించుకుంటూ ఉన్నాడు. బాగా చదువుకొని ఉత్తీర్ణులైన ఉద్యోగులందరిని కూడబెట్టి వాళ్లతో సంప్రదించి పూర్వకాలపు పద్ధతి staff ఉంటుంది. jeep ఉంటుంది. అన్ని అవకాశాలు ఉండి స్వతంగా పనిచేసే మార్గాలు చూస్తే ప్రజలు కూడ ఉత్సాహపడి పనిచేస్తూ ఉంటారు. అట్లాంటి విధానం తీసుకు రావడంలో ఏమైన అభ్యంతరం ఉన్నదా? పూర్వకాలంలో రాముడు, సగరుడు మొదలైన వాళ్లు చేసినట్లుగా.

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—కలియుగం పోనీ ఏమి జరిగిందో నాకు తెలియదు. కలియుగం ఎప్పుడు వచ్చినదో కూడ తెలియదు. దీనిలో కొంత సులువు ఉన్నది. Tenders పిలుస్తారు. Lowest tender యిస్తూ ఉంటారు. పేదవాళ్ళు అనే question arise కాదు. Contactor చేసినా, ప్రభుత్వం చేసినా labour ను ఉపయోగించుకోవలసి ఉంటుంది. వాళ్ళకు యివ్వవలసిన wages యివ్వవలసి యుంటుంది. Works ను supervise చేయడం departmental Officers కు సాధ్యం అవుతుంది. సాధారణంగా departmental execution వచ్చినప్పుడు ఖర్చు ఎక్కువ అవుతుంది తప్ప తక్కువ అయ్యే question లేదు. అందులో Priliminary Organization ప్రతిచోట build up చేయాలి. ఒక Labour Organizastion పెట్టాలి. Material Organizaton పెట్టాలి. Storing పెట్టాలి. దానిపైన checking పెట్టాలి. వీటన్నిటి అవసరం ఏర్పడుతుంది. కొన్నిసార్లు ఏవైతే control cammoditis ఉన్నాయో,

నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటువంటి చేనేత కార్మికులకు స్థలిరేకంగా పనిచేసే చిన్నపరిశ్రమను, పోసంచేసే వారిని పరిరక్షించడానికి మంత్రిగారు పూనుకోవాలని కోరుతున్నాను. రిబేటు అంటున్నారు. ఇది సక్రమంగా వారికి అందుతున్నదా? అంతేగాక, మిల్లు బట్టలకు సంబంధించి పున్న రేట్లను దృష్టిలో పెట్టుకొని చేనేత కార్మికులకు కూడా ఆ అవకాశాలను కలుగజేయవలసివున్నది. ఈ రిబేటుగాని, యితరత్రా యిచ్చేవి మధ్యవర్తులకు పెడుతున్నవి. అది కనిపెట్టాలి. ఈ దొంగలను పట్టుకోవాలి. హరిజన హాస్టల్సు పేరిట హాస్టల్సులోను, చేనేత కార్మికుల పేరిట సొసైటీలోను, యీ విధంగా కొంతమంది ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. ఒక కమిటీని నియమించి తప్పకుండా యీ విషయాలన్నీ ఎంక్వయిరీ చేయించాలని నేను మరొకసారి కోరుతున్నాను. వద్దాచాయీ ఫాల్స్ సొసైటీలన్నింటిని రద్దుచేసి, సరియైన పద్ధతులలో సహకార సంఘాలను నడిపిస్తూ పేదప్రజలకు తోడ్పడవలసినదిగా కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు హృదయపూర్వక నమస్కారములు అందజేస్తూ యింతటితో సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ) ఎ, మాధవరావు:—దిప్రూఫ్ ఆఫ్ పుడ్డింగ్ యీజ్ ఇన్ యీటింగ్ అనే సూత్రాన్ని బట్టి చూచినట్లయితే యీనాడు యీ సహకార సంఘాలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనేది తెలుస్తుంది. ఈ కోఆపరేటివ్ సొసైటీలు—యీ ఇన్‌స్టిట్యూషనులు ప్రజలను పెనుభూతమువలె పెంటాడుతున్నాయని నాకు అనిపిస్తున్నది. ఈ నాడు ఏ ఒక్క కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషను అయినా సక్రమంగా నడుపుతున్నదిదా రాజ్యంలో అని మంత్రిగారు చెప్పగలిగినదీ వుందా అంటే లేదని స్పష్టంగా చెప్పవలసివుంటుంది. అంతేగాక, రాష్ట్రంలో సాధారణ ఎన్నికలకంటె ఎక్కువ పోటీలతో దీనికి డైరెక్టరులుగా వస్తున్నారుటే ఇందులో ఏమీ లాభం లేకపోతే ఎందుకు అట్లా వస్తున్నారు? ఈ నాడు డైరెక్టరులుఅంతా సక్రమంగా, నవ్యంగా పరిపాలించాలనే దృష్టితో వాటిలోకి పెడితే—ఇది ఆశాజనకంగా వున్నాయా? ప్రజాసేవ చేయాలనే దృక్పథమే వున్నట్లయితే ఇంత పెంటాడి, పోటీలమీద డైరెక్టర్సుగా రావాలనే కోరిక ఎందుకు వస్తుందని? అందువల్ల, ఇందులో ఏదో లాభదాయకమైనది వున్నది అనిపిస్తోంది. రాష్ట్ర సహకార సంఘాలగురించి యీ మధ్య నేనొక ప్రశ్న పంపించాను. అది డిజర్వ్ అయినదనుకోండి. మూడు ప్రశ్నలున్నాయి, యీనాడు నేను మాట్లాడడానికి అదే ఆస్కారంగా తీసుకుంటున్నాను. అవి యివి. How many co-operative institutions including banks are functinoing in the State, and from out of them how many are running in loss and how many in profit, during 1955 to 1956? What are the reasons therefor? Whether the Government propose to reconsider about the constitution and also tightening up the measures for efficient running? ఈ ప్రశ్నలకు గౌరవనీయ మంత్రిగారు సమాధానం చెప్పగలిగితే యీ సహకార సంఘాలవల్ల లాభదాయకంగా వుంటుంది, లేకపోతే లేదు. అనిపిస్తుంది. ఏ సందర్భంలోకూడ ఫినాన్షియల్ కండక్టింగ్ ఆఫ్ బిజినెస్ డైరక్టర్సు చేతిలోగాని, ప్రెసిడెంటు చేతలోగాని వుండకూడదనేది నా అభిప్రాయం. దీనిని రికమెండేటితి

బాడిగానే వుంది, డబ్బు యివ్వవలసివచ్చినప్పుడు దానివల్ల లాభనష్టాలు ఆలోచించే పంధాలో వుంచి ఒక ఆఫీసరును వేసి ఆ ఆఫీసరు మీదనే లయబిలిటీస్ రెస్పాన్సిబిలిటీస్ ఫిక్సప్ చేసి పరిపాలించేటట్లుగా చూడాలి. లేకపోతే రాష్ట్రీకరణ భారం సంఘం వల్ల లాభం వుండదు. మార్కెటింగు అసోసియేషన్సు పెట్టారు. ఈ మధ్యనే మన రాష్ట్రంలో కలీనగర్ గురించి ఎన్నో ప్రశ్నలు వేశాము. దానివల్ల ఏమీ లాభం లేదు కాని నష్టం వర్ధిల్లింది. డైరెక్టరులంతా కూడ భూములు కొనడం—ఎయిర్ కూలర్స్, ఐస్ కూలర్స్ కొన్నవారు లాభం పొందడం జరుగుతోంది ఇది ఒక తంతు. లాండ్ మార్టుగేజి బాంకులద్వారా యిచ్చే డబ్బు ఎవరైతే బినామిగా వుంటారో, ఎవరైతే నామినల్‌గా ఉండి ప్రపంచంలో మనుషులు కనిపించకుండా వుంటారో వారిపేర్లమీద పోతోంది. అయితే, దీనిని గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా అంటే ఎవ్వరూ కూడ పట్టించుకోడంలేదని పిస్తోంది. చేనేత సహకార సంఘాలద్వారా ఏమైనా పని చేయగలిగామా. వారికి రూపాయగనైనా సహాయపడగలిగామా అంటే అదేమీ లేకుండాపోతున్నది. ఈ సహకార సంఘాలవల్ల నయాపైస వంతు కూడ లాభం లేకుండాపోతోందని అందరూ ఒప్పుకోక తప్పదు. పరిపాలించేవారి—డైరెక్టరుల లక్ష్యం కూడ యిదే. కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్సు పరిపాలించే అధికేతలను అడుగుతున్నాను—ఒక కాగితం అక్కడకు పోతే రెండు సంవత్సరాలకుకూడ పైకి రాదు. రిజిష్టరు పోస్టులో ఒక కాగితం పంపిస్తే వారినుంచి బయటకు రాదు. నేను స్వానుభవంతో చెబుతున్నాను. ఎవరైనా చెబితే చూడరు. ఆడిట్ చేస్తున్నారు—ఏమి చేస్తున్నారు? ఆడిటు చేస్తే ఎంత లాభం, ఎంత నష్టం అనేది ఎవరైనా చూడగలరు. ఈ ఆడిట్ డిపార్టుమెంటు కూడ కేవలం బూటకంలా తయారైందనిపిస్తోంది. అక్కడ పరిపాలించే అధ్యక్షులు, డైరెక్టరులు—వీరంతాకూడ నాటకరంగలెజీకీలు బొమ్మలవలె వుంటున్నారు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పరిపాలన చేయడానికి ఆస్కారం వుండదు. చేసినా, అక్కడ వారిని వుండనివ్వరు: గత రెండు సంవత్సరాల క్రిందట కావలి వాస్తవ్యులైన సబ్ రిజిష్ట్రారుగారో, డిప్యూటీ రిజిష్ట్రారుగారో—వారు కాకినాడలో ఏమైపోయారో తెలిసినదే. సక్రమంగా పరిపాలించే ఆఫీసరుకు సౌకర్యం వుండదేమోననిపిస్తోంది. వారు ఎంతసేపూ వారి భార్య, పిల్లలనుగురించి అలోచించుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాష్ట్రస్థాయిలో రెండే రెండు రకాలు—చేయదలుచుకుంటే యీ కోఆపరేటివ్ సిస్టములను అబాలిషు చేయండి, దీనివల్ల లాభం లేనపుడు యీ నష్టాన్ని ఎందుకు భరించాలి అని అడుగుతున్నాను. కాళ్లు, చేతులు పుట్టుకతో వచ్చినవే అయినప్పటికీ మధ్యలో కుళ్ళిపోతే ఖండించి తీరాలి. నా సలహా ఏమంటే—యీ కోఆపరేటివు డిపార్టుమెంటును మొత్తముగా ఛేదించాలని, జిల్లా పరిషత్తులు చేధించారు—ఎం. టి. రాజుగారి కమిటి రికమెండేషనులతో, ఇది కూడ అట్లా చేయాలి. ఈ కోఆపరేటివు సొసైటీలను మొత్తం అబాలిషు చేయవలసినదే లేదా మేము కోఆపరేటివు సొసైటీలను అబాలిషు చేయము. ఇచే మా పంథా, ఇది ప్రథమసోపానము, యీ సహకార ఉద్యమం—సోషలిస్టు పాట్రను ఆఫ్ లైఫ్‌లో అన్నట్లయితే కట్టుబాటుగాతీర్చి

దిద్దడానికి ఒక ప్రణాళిక అయినా ఆలోచించాలి. నా దృష్టిలో రెండు మార్గాలు వున్నాయి. డబ్బుయిచ్చినప్పుడు ఆడబ్బు వసూలుచేయుటకు డైరెక్టరు సొంత జవాబుదారీమీద వసూలు చేసే పద్ధతిలో గవర్నమెంటు ఒక ప్రణాళిక వేయకపోతే దీనివల్ల లాభములేదు. Let there be fixity of functions and for this let there be fixity of responsibility either on the officers or the directors of those persons who run these institutions. The liability is being tossed from one to the other; one says that the President is responsible and another says that the Secretary is responsible ; in between the two, Government funds are being swindled away. I know as an advocate that there are a number of cases where even though lakhs and lakhs of rupees have been eaten away by these people, nothing is being done because the court is not in a position to fix the responsibility. Why don't you change the bye-laws ? Why should there be a bye law which does not guarantee equity ? Why should there be no common pattern for the entite Rashtra as such ? ఇప్పుడువుండే పరిస్థితులలో యీవైనా ఎవరికి అనుకూలంగా వారు పెట్టుకునేటట్లుగా వారు ప్రతిపాదించుకొనే టట్లుగా—ఆలోచించేటట్లుగా చేస్తున్నారు. కోఆపరేటీవు ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా పెట్టుబడిగాని, కంట్రిబూషన్సుగాని—డబ్బు సద్వినియోగము ఎట్లా కావాలనే దానినిగురించి మంత్రిగారిముందు కొన్ని ఉంచుతున్నాను. కోఆపరేటీవులోన్సు యిచ్చినచోట్ల 80 పర్సంటు మనషులు ఎవరైనదీకూడ గుర్తించడానికి వీలులేని పరిస్థితులలో, ఆస్థిపాస్థులు లేనివారికి యిస్తున్నారు. ఈనాడు ఆడబ్బు ఎట్లా రావాలి ? ప్రజలు లాభపడుతున్నారా, లేదా, ప్రజలకు ఇబ్బంది కరంగా వుందా, లేదా అనే ప్రశ్నను ఒకఎత్తు. నిజంగా వారు లాభపడి గవర్నమెంటుకు డబ్బు రాకపోతే పరవాలేదు డబ్బు middleman తింటున్నప్పుడు ప్రభుత్వం దానిని ఎందుకు ఆలోచించడం లేదో తెలియకుండా ఉన్నది. నాకు ఒకటే కనపడుతోంది. ఈనాడు మనలను పరిపాలించే అధినేతలు land mortgage banks, కోఆపరేటివ్ సొసైటీలు అనే రెండు pedals మీద ఆధారపడి ఉన్నారు. ఈ రెండు, జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు కూలిపోయినప్పుడు రాజ్యాంగం నడిపించే అధినేతల శక్తి సామర్థ్యాలు ఉండిపోతాయని అనుకుంటున్నారు. ఎవరికి ఎన్ని అభిప్రాయాలున్నప్పటికి cooperative institutions కు సంబంధించిన డబ్బును పోనివ్వవద్దు. Bylaws pass చేసేటపుడు జాగ్రత్తగా చేయండి. ప్రభుత్వం ఏమైనా చేసేటపుడు కోర్టులున్నాయనే సంగతి మరచిపోతారు. కోర్టులలో కొట్టివేస్తారు? ముందే ఎందుకు ఆలోచించరు? ఆలోచించిన సక్రమంగా సవ్యంగా డబ్బు పోకుండా పదిలంగా ఉంచండి. మొదలు నేను అడిగేది ఈ cooperative institutions abolish చేయండి అని ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

(శ్రీ) ఎ. రాంరెడ్డి (దుగ్గిరాల) :—అధ్యక్షా, కోఆపరేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూన్నాను, కోఆపరేటివ్ సెక్టర్ అనేది ఈ రోజున ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎంత ప్రాముఖ్యత వహించినదో అందరికి తెలిసినదే,

సహకారం అంటేనే ఒకరి కొకరు ఇచ్చి పుచ్చుకుని mutual understanding తో ఒకరినొకరు అర్థం చేసుకుని చేసేది. ఈనాడు ఈ సహకారం అనేది పరిమిత పద్ధతులలో ఏనియోగించకుండా పరిస్వార్థం కోసమో దుర్వినియోగంచేసుకోడం జరుగుతోంది. ప్రజాస్వామ్యవ్యవస్థలో గ్రామీణ రైతాంగానికి చేబదులు అందరికి కూడా వెన్నెముకగా వారి నిత్యజీవితంలో ఉపయోగపడవలసిన వ్యవస్థ కొంత మంది వ్యక్తులచేతులలో గుత్త ఆధిపత్యంగా చెలామణి అవుతున్నది. దాని ని గురించి ప్రజాసామాన్యంలో ఏ విధమైన అభిప్రాయాలు ఉన్నాయో ఆలోచిస్తే ఈ వ్యవస్థ మనదేశంలో ఏ విధంగా చెడ్డపేరు సంపాదిక లిలి ఉన్నదో అర్థం అవుతుంది. దానిని సరిదిద్దుకోవలసిన అవసరం మనకు ఉన్నది. గ్రామాలలో మల్టి పర్పస్ సొసైటీలు ఉన్నాయి. అవి ఎవరో ఒకరి చేతులలో గుత్త ఆధిపత్యం క్రింద ఉన్నాయి. వారి ప్రాపుకు సంబంధించో కుటుంబానికి సంబంధించో అధికారంలో ఉంటారు. పంచాయతీ బోర్డు ఎలక్షన్లు మాదిరిగా సామాన్యునికి ఈవ్యవస్థ నడిపేవ్యవహారం కాని అవకాశంకాని ఈ రోజులలో కలగడం లేదు. మేజర్ పంచాయతీ అయినా మైనర్ పంచాయతీ అయినా పంచాయతీ ప్రెసిడెంటు అతనిపై Executive Officer ఏ విధంగా ఉండి అదుపు ఆజ్ఞలలో పెట్టే గవర్నమెంటుకు పంచాయితీకి ఒక విధమైన tixt గా ఉంటున్నారో ఆ విధమైన వ్యవస్థ సహకార సంఘంలో లేదు. మెంబర్లకు తెలియకుండా అప్పులు తీసుకొని వ్యాపారంకోసం ఉపయోగించుకొనే పరిస్థితులను కూడా గ్రామాలలో చూస్తున్నాము. Group Executive Officers ను మైనర్ పంచాయతీలకు ఏర్పాటుచేయలనే పథకం ప్రభుత్వానికి ఉన్నది. ఆ వ్యవస్థవచ్చి నపుడు వారికి సహకార సంఘాలపై ఆధిపత్యం ఏర్పాటుచేస్తే, వారే ఎలక్షన్లు జరిపితే, సెంట్రలు బ్యాంకునుంచి సొసైటీలకు పరపతి కలుగజేసే అవకాశం కల్పిస్తే సామాన్య రైతాంగానికి ఒక విధమైన అవకాశం కలుగుతుంది. ఆ విధమైన ఆధిపత్యం కలుగజేయకపోతే సొసైటీ ప్రెసిడెంట్లకు ఏ విధమైన భయం, భీతిలేకుండా వారిస్వార్థానికి ఉపయోగించుకొనే అవకాశం కలుగుతోంది. Pass Books System ఎప్పటినుంచో ఏర్పాటు చేస్తామని గవర్నమెంటు చెబుతున్నారు. అదిఏర్పాటుచేస్తే సామాన్య జనానికి pass books తీసుకువెళ్లి loan తీసుకోడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే లోన్ తీసుకోవాలంటే చాలా ఆర్భాటం చేయడం, సామాన్య రైతులకు అవకాశం లభించకపోవడం చూస్తున్నాము. మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమంత్రిగారు కూడా శ్రద్ధతీసుకొని చేస్తున్నట్లు వింటున్నాం. విజయభాస్కర్‌రెడ్డిగారు ఉత్సాహంగా ఉన్నారు, సత్వరంగా pass books introduce చేసి అందరికి ఎక్కువఅవకాశం కలిగేట్లు చేస్తారని కోరుతున్నాను. లాండ్ మార్టుగేజ్ బ్యాంకులు తాలూకాకు ఒక్కటి కూడా లేనిస్థితిఉంది. తాలూకాకు ఒకటి, రెండు కాకుండా ప్రతి ఫిర్కాకు ఒకటి ఉండవలసిన అవసరం ఉన్నది. గ్రామీణ ప్రాంతాలలో లాండ్ మార్టుగేజ్ బ్యాంకుల అవసరం ఈ మధ్యనే గుర్తించారని తెలుస్తున్నది. ఈ వ్యవస్థలో ప్రతి రైతు సూపర్ వైజర్‌ను తీసుకువెళ్లి భూమి తనఖాపెట్టి అప్పుతీసుకోవాలంటే సామాన్యమైన విషయం

కాదు. ఇంకా విస్తృతంగా బ్యాంకులు పెట్టుకోడానికి ఫిర్కాకు ఒక్కటైనా ఏర్పాటు చేసి రైతులకు ఎక్కువ ఋణాలుఇచ్చి అధికోత్పత్తికి సహాయ పడాలని ప్రభుత్వాన్ని కోరుకున్నాను. Tenants. Co-operative Societies కొన్నింటికి బంజరుభూములు ఇస్తున్నామను. వారు sub-lease ఇచ్చుకుంటున్నారు. భూస్వాములేమరల వారినుండి తీసుకొని అనుభవించే అధికారం పొందుతున్నారు. వేదతరగతి వారు సహకార సంఘాలద్వారా చేసుకుంటారని అనుకుంటే గుత్తాపద్ధతి కలిగిన భూస్వాములకు ఇస్తున్నారు. ఈ విధంగా sub-lease కు ఇచ్చినట్లయితే అది మన నోటీసుకు వస్తే దానిపై చర్య తీసుకునే ఏర్పాటు చేస్తే వారికి కావలసిన ఇరపతి సౌకర్యాలు కలుగజేస్తే వారికి ఇచ్చిన భూమినుండి వారే ఎక్కువ ఫలసాయం అనుభవించే అవకాశం వస్తుంది. సహకార rice mills పెట్టారు, Private enterprise కూడా ఉన్నది. సహకార rice mills పై ప్రభుత్వం గుత్తాధిపత్యం కలిగి ఉన్నది. వాటిని ఏవిధంగా నడిపించినా ఫరవాలేదనే అభిప్రాయం వస్తోంది. సహకారం సంగతి అట్లా ఉండగా ఇవి వ్యాపార అవసరాలకు ఎక్కువగా ఉపయోగపడుతున్నవి. ఈ విధంగానే సహకార sugar mills ఉన్నాయి. ప్రభుత్వానికి 51% షేర్లు ఉంటే మయటవారికి 49% షేర్లు ఉంటాయి. 51% ఉన్న ప్రభుత్వానికి నష్టం చూపెట్టడానికి 49% ఉన్నవారు గవర్నమెంటు వ్యవస్థను ఉపయోగించుకోడానికి ఈ mixed economy ఉపయోగపడుతుంది. వీటిని private enterprise కో public sector కో complete గా ఇవ్వండి. ఈ mixed economy క్రింద సహకార సంఘాలకు ఇవ్వడం ఒక బ్లాక్‌మార్కెట్‌గా తయారవుతున్నది. ఇది ఏవిధంగాను మంచిదికాదు తగినటువంటి పరపతిఇవ్వడం ఉంటుంది; దానివల్ల సామాన్యమైనవారికి కూడా ఉపయోగం జరుగుతుంది డిస్ట్రిక్ట్ మార్కెటింగు కో ఆపరేటివ్ సొసైటీలున్నాయి. రసాయనిక యెరువులు వారికి యిష్టంవచ్చినటువంటి వారికి యిస్తున్నారు. ఈ మధ్యకాలంలో చూస్తూనే ఉన్నాం స్పెషల్ ఆఫీసర్సును వేసి వారి యిష్టంవచ్చినట్లు చేస్తున్నారు తప్పితే గవర్నమెంటుకుగాని ప్రజా ప్రతినిధులకుగాని తెలిసి ఉండేటట్లు చేసే పద్ధతిలేదు. సొంతవ్యాపారంగా మార్కెటింగు సొసైటీలను వినియోగించడం చూస్తున్నాము. అటువంటి వారిమీద గవర్నమెంటు చర్య తీసుకోవాలి. మార్కెటింగు సొసైటీలలో కృత్రిమ ఎరువులలో మట్టి లిపి రైతులకు యిచ్చే పరిస్థితి గ్రామాలలో యేర్పడినది. అటువంటివి జరగకుండా సహకారశాఖ మంత్రిగారు శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు యెక్కువ శ్రద్ధ తీసుకుని చెక్ చేసి సామాన్య గ్రామాలలోని రైతులకు యెక్కువ ఉపయోగపడగలరని ఆశిస్తూ యీ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకటరత్నం (సాంపారు):—అధ్యక్ష మహోదయా, సహకారశాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మన ఆంధ్రదేశంలో ఉండే గ్రామాలలో 91 గ్రామాలకు సహకార సంఘాలను యేర్పరచినారని అందులో 55% జనాభా సభ్యులుగా

ఉంచినారని చెప్పి కృషిచేస్తున్న సహకార శాఖామాత్యులు అభినందనీయులు. వివిధ సహకార సంఘాలు నెలకొల్పడం జరుగుతున్నది. వ్యవసాయ సహకార సంఘాలు యెక్కువగా యేర్పాటు చేయవలసిన అవసరము యెక్కువగా గానిపిస్తున్నది. తరువాత వరుసలో యిరువురు యిరువురు క్రొత్తగా యేర్పాటుచేసిన సీజనల్ క్రాప్స్ లోన్సు చాలా అభినందించవలసిన విషయం. కాని అందులో ఒక విషయం ఉన్నది. వరికి ఒకమూరికిగా చెబుకుకు ఒక మాదిరిగా యిస్తున్నారు. చెబుకుకు 750 రూపాయలు యిస్తానని చెప్పారు. 750 రూపాయలు ఎకరానికి సరిపోవు. 1,000 రూపాయలు చేయవలసి ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. ఫ్రూట్ గ్రోయర్స్ మెజిజెబుల్ గ్రోయర్స్ సొసైటీస్‌కు సాధారణంగా వారి సరుకు నిలవ ఉండడం కనుక ప్రత్యేకంగా కోల్డు స్టోరేజి డిపైడేట్సు యేర్పాటుచేసి నిలవ ఉండేట్లు సహకార మార్కెటింగు సొసైటీలకు యేర్పాటు చేస్తామన్నారు. కన్‌స్యూమర్ సొసైటీల గురించి చెప్పారు. ఆర్డర్ చూపించిన దాని ప్రకారం చూస్తే పట్టణ వాసాలలో యెక్కువ జనాభాఉన్న మేజరు పంచాయతీలలో యేర్పరుస్తున్నారు. నిజంగా చెప్పాలంటే పారిశ్రామికంగా వెనుకబడే పల్లెటూర్లలో 5 వేల జనాభా పైన ఉన్న గ్రామాలలో కన్‌స్యూమరు సొసైటీలు ఉండవలసిన అగత్యం ఉందని సహకార శాఖామాత్యులు గమనించవలసిన విషయం. ఈ సొసైటీలకు కంట్రోల్డు కమోడిటీస్‌కి లైసెన్సెస్ యివ్వడంలో జాప్యం జరుగుతున్నది. ఉప్పాడ గ్రామంలో ఒక సొసైటీ రిసెలగుంచి ప్రయత్నించినప్పటికి లైసెన్సు యివ్వడం జరగలేదు. కిరోసినుకు, చక్కెరకు యింతవరకు లైసెన్సు రాలేదు. రిజిస్ట్రేషను చేసేవారే లైసెన్సులు కూడా యిస్తే బాగుంటుంది. సిబిలు సప్లయిస్ లెవీ నష్టం యేర్పరిచారు. కన్‌స్యూమరు సొసైటీలు బియ్యం బిజినెస్ చేయాలంటే లెవీ వారు కూడా యివ్వాలంటున్నారు. వారికి యేవిధముగానూ లాభం ఉండదు. కో ఆపరేటివ్ డిపార్టుమెంటు దీనిని ఆలోచించి కన్‌స్యూమరు సొసైటీలు లెవీ యివ్వనక్కరలేకుండా యేర్పాటుచేయడం చాలా అవసరం. ఈ మధ్య పెట్టిన ఆర్డరు ప్రకారం చూస్తే పంపుసెట్సు, ఆయిలు యింజన్సుకుగాని భూమి డెవలప్మెంటుమీద యివ్వవచని నియమ నిబంధనలను మార్చుపున్నారు. ఏదయినా ప్రాజెక్టు నిర్మాణం చేయవలసి వస్తుంది ఎడ్వాన్సు డెవలప్మెంటు ఏలేరుకు యివ్వమంటున్నారు. లాండు మార్టుగేజి బ్యాంకు డెవలప్మెంటు యేరియాక్రింద తీసుకుని యీ ఆర్డరును సడలించి దానిమీద లోను యిస్తేగాని యిలాంటివి జరుగుతాయని నమ్మకంలేదు. కో ఆపరేటివు సైసుమిల్లులను గురించి మాట్లాడినవారు దిగుబడి తక్కువ వస్తుందని అన్నారు. కో ఆపరేటివు సైసుమిల్సులో 70% సైన దిగుబడి వస్తుంది. 68% వస్తుందని చెప్పారుగాని 70% పైన వస్తుంది. మామూలుగా 68% వస్తుంటే యిక్కడ 71% నుంచి 73% వరకు వస్తుంది. దీనిని ప్రోత్సాహపరచి తాలూకాకు ఒకటైనా సైసుమిల్సును స్థాపించవలసిన అవసరం ఉంది. ప్రతి మార్కెటింగు సొసైటీ తాలూకాకు ఒకటి తప్పకుండా ఉండాలి. గిడ్డంగులు, కోల్డు స్టోరేజి, డిపైడేట్సు యేర్పాటుచేయాలి. తూర్పుగోదావరి జిల్లాలో ఫీల్డు లేబరు సొసైటీలున్నాయి.

ఫీల్డు లేబరు సమాఖ్య కోరినదిలో యేర్పాటుచేశారు. ఆ పల్లాలో వున్న పీలు లేబరు సొసైటీలన్నీ దానిక్రింద పనిచేయుటకు అవసరం వుంది. కో ఆపరేటివు ఉద్యమంను తీసివేస్తే బాగుంటుందని కొందరంటున్నారు. కాని దేశానికి పురోభివృద్ధి తీసుకోవాలంటే సహకారోద్యమాన్ని దీనివేయడానికి వీలు లేదు. సహకారంలో ఏవో లోపాలు వున్నాయని వాటిని దిద్దుకోవలసిన సహకారోద్యమాన్ని తీసివేయరాదని మనవి. సహకారం అనే పదానికి తీయ మామిడిచెట్టు అనే అర్థంకూడా వుంది. అది దేనికైనా ఉపయోగకరంగా ఉంటుందో సహకారోద్యమంకూడా ఉపయోగకరంగా ఉంటుంది. అందుచేత అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా. సహకారంవల్ల కొద్ది వర్గాల సహకారం మెజారిటీ వర్గాలపై కో-ఆపరేషను జరుగుతున్నది. రెండవ విషయం యేమిటంటే మన జానపద పదంలో చెప్పినట్లు పది మంది పెద్దలు కలిశారు, పంచమని బాగా తిన్నారు, అనే సామెతవంటిది కూడా మన కో ఆపరేటివ్ ఫీల్డుకు బాగా వర్తింపజేయవచ్చు. ఈ వాస్తవాన్ని గురించి 10 మంది పెద్దలు హృదయం మీద చేయి వేసుకుని ఆలోచన చేస్తే, యిప్పుడు జరుగుతున్న వాస్తవ విషయాలు బయటపడతాయి. 20 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన తరువాత కాంగ్రెసు ప్రత్యేకంగా రాజకీయ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి పంచాయతీ సమితులు అధికారాన్ని పెంచి బోషించుకోవడానికి ఉద్దేశంగా కోఆపరేటివులు. ఇది యిం రోజున ఉన్నటువంటి పరిస్థితి. జరుగుతున్న తీరు, తెన్ను. కాకపోతే గ్రామాలలో గ్రామీణ వ్యవసాయ కార్మికులకు గాని, పేదరైతులకు గాని మధ్య తరగతి రైతులకుగాని, ఎన్యూమరేటెడ్ ప్రజానీకానికి గాని మొత్తంగా యిస్తున్నటు వంటి కోఆపరేషను యెంత? అదే సందర్భంలో ధనాఢ్య వర్గాలకు పెద్దపెద్ద భూస్వాములకు తప్పవారి కాంగ్రెసు పెంబడి పడే కాంగ్రెసు రాయుళ్లకు యిస్తున్న సహకారం యెంతఅని ఆలోచనచేస్తే అధిక సంఖ్యాకులకు యిస్తున్నటు వంటి సహాయం యే రీతిగా ఉందో తమకు మనవి చేస్తున్నాను. ఈ వద్దు 2, 14, 21,000 రూపాయలు ఇందులో weaker sections కి సహాయము చేస్తున్నామని చెప్పారు. ఇది ఎట్లా వున్నదో మీరు చూశారు. రిక్షా పుల్లర్సు కోఆపరేటివ్ సొసైటీకి ఒక లక్షా 20 వేలు యిచ్చారు. Washermen Society లకు యిస్తున్నది 70 వేలు. అంకెల గారడీ తప్ప, ఇంకొకటి ఏమీలేదు. 0.70 లక్షలు అని వుంది. ఏదో లక్షలు అనగానే పెద్ద మొత్తము అవి చూసుకొంటే ఎక్కువకాదు 70 వేలు. Printing Workers కి ఇస్తున్నది 66 వేలు. Fishermen Co-operative Society కి ఇస్తున్నది 0.08 లక్షలు 8 వేలు అని మాటిగా చెపితే బాగుండేదికదా. Labour Contract Societies కి ఇస్తున్నది 2 లక్షల 31 వేలు. జనాభాలో 50 శాతముపైన వున్న ఈవర్గాలకు ఇస్తున్నది 2%. వ్యవసాయ కార్మికులకు చిన్న మధ్య తరగతి రైతులకు ఇస్తున్న సహకారము బహుస్వల్పము. వారికి వున్న భూమిపైన valuation తక్కువ. Valuation ఎప్పుడైతే తక్కువ అయినదో అప్పుడు వారికి అందే సహకారము తక్కువగానే వుంటుంది. ధనాఢ్య వర్గాలకు,

భూస్వాములకు, డబ్బు కాజేద్దామనే కాంక్షతో కాంగ్రెసు మంత్రుల వెంబడి తిరిగే వారికి ఈ డబ్బు అంతా చిక్కుతున్నది. కాదని ఎవరు చెప్పినా ఫీ కొన దానికి సిద్ధముగా వున్నాను అనిమనవి చేస్తున్నాను Co-operative sugar mills వున్నవి. Co-operation అనే element వచ్చేటప్పటికి Co operation పోయి నష్టానికి దారి తీస్తున్నది. Private management లో వున్న mills లాభాలతో నడుస్తువుంటే co-operative mills నష్టముతో నడుస్తువుంటాయి. Sugar cane తక్కువగా వున్నదని, వర్షాలు లేకపోవడమువల్ల దిగుబడి తక్కువ అయినదని అదే సందర్భములో sugar cane growers ఎక్కువ రేట్లు అడుగుతున్నారని కారణాలు చెబుతున్నారు. Private mills లో లాభాలు వస్తున్నవి అనేది గమనించడం లేదు. Co-operative sugar mills లో వున్న యాజమాన్యము వారు ఎంత mismanage చేస్తున్నారో తాము అధికార వర్గానికి చెందిన వారము అనే పేరుతో వారు చేస్తున్న తీరు ఆముదాల వలస ఫ్యాక్టరీని తీసుకొంటే అర్థమవుతుంది. ఎన్ని సార్లు ఆముదాలవలస ఫ్యాక్టరీ గురించి ఇక్కడ ప్రస్తావించ బడలేదు? దానికి చైర్మన్ Ex-M. P. అయిన రాజగోపాలరావు గారు లక్షల రూపాయలు దిగమ్రింగారని ఎన్నోసార్లు ప్రస్తావన చేయబడినది. దానిని ప్రభుత్వము అప్పటికి చాటవేయడము జరిగింది ఒక concrete example చెబుతాను. ఒక్క లారీ చెరుకుగడతో వస్తే దానినే నాలుగు సార్లు weighing machine పైన త్రిప్పడము, 4 లారీలు డబ్బు కాజేయడము జరిగింది. ప్రభుత్వ దృష్టికి ఎన్నోసార్లు స్పష్టముగా తీసుకుని వచ్చాము. చెవులున్నవి వింటున్నారు. పెద్దవత్తిడి తీసుకుని ఆఖరుకు ఆయనను తీసివేయడము జరిగింది. దానిలో తినివేసిన డబ్బుకు ఎవరు బాధ్యులు. అది పర్మిల డబ్బు. ఎవరు బాధ్యులు అనేది తేల్చలేని పరిస్థితిలో వున్నారు. తుమ్మలపాలెం షుగర్ ఫ్యాక్టరీవుంది. అది కూడా ఇక్కడ questions ద్వారా, short notice questions ద్వారా ప్రస్తావించబడింది. లేవని చెప్పరు. ఫలితము చాలదూరముగా వుంటుంది. ఆఖరులో పెడతారు. Rectified spirit ని denatured spirit గా లారీలలో తీసుకునిపోయి హైదరాబాదు వగైరా ప్రదేశాలలో అమ్ముతున్నారు. దీనిని ఎందుకు ఆట్టుకోరని అడిగితే చర్యతీసుకొంటాము. చూస్తాము ఆలోచిస్తాము అనడముతప్ప definite action ఏమీవుండదు. ఆఖరికి C.I.B కి పంపించాము అన్నారు. ఇప్పుడు Co-operative Department కి Excise department నుంచి transfer చేశాము అన్నారు. Excise Minister విఫలమయితే కో ఆపరేటివ్ మినిష్టరు ఎట్లా దీనిని పరిష్కారము చేస్తారా అనే అనుమానము వున్నది. అది మంత్రిగారికి వదిలి వేయడము జరిగింది లక్షల రూపాయలు ప్రజల డబ్బు కాజట్టి తగిన చర్య తీసుకొని కో-ఆపరేటివ్ మంత్రిగారయినా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. 3 మాసాలలో చర్య తీసుకొంటామని చెప్పి చర్య తీసుకొంటే వారి bona fides suspect చేయము. ఆ విధంగా చేయడానికి పూనుకొంటారని నమ్ముతున్నాను. దానికి కట్టుబడి వుంటారా అని అడుగుతున్నాను.

Tribal Corporations వున్నవి. అవసరములలో చారికే చింతపండు ఈ కార్పొరేషన్ మటుకు రు. 2.50 పైసలకు collect చేస్తూ భద్రాచలమునకు రు. 1½ లకు అమ్ముతున్నాము. ఈ కార్పొరేషన్‌లో వున్న ఆఫీసర్సు wholesale merchants తో లాలూచీ అయిపోయి ఈ విధంగా జరుగుతున్నది. రు. లు ఎక్కడ రు. 2.50 పైసలు వచ్చును. ఇదేమిటని అడిగితే మనకు sales depots లేవు అని మంత్రిగారు అంటారు. Tribal Corporation వుండి, sales depots లేక పోవడమువల్ల whole sale merchants కు 2.50 లకు కొని 14 రూపాయలకు అమ్ముతున్నారు. ఈ విధంగా చేస్తూంటే తిగుబాటు ఎందుకు రాదు అని అడుగుతున్నాను. ఎక్కడైతే న్యాయము వున్నదో గ్రహించి పరిష్కారము చేయలేని పరిస్థితులలో పోరాటము తప్ప గత్యంతరము లేదుకదా. సహకార రంగములో వుండి, మంత్రివర్గానికి అండదండగా వుంటూ వారి కనుసన్నలలో మెలిగే వారికైన ఈగ వాలితే ఏడుగు పడ్డంత. అదే సందర్భములో ఇతరత్రా వున్నవారికైన చర్య తీసుకొనేరు. అనకాపల్లి కో-ఆపరేటివ్ సొసైటీ కాంగ్రెసువారికి అసలు కాని వారి కనుసన్నలలో మెలిగేవారు ఆ సొసైటీ ఏర్పడిన 3 నుంచాలలో ఎవరో పిటీషన్ పెడితే అమాంతం సెషను 51 క్రింద ఎంక్వయిరీ జరపడము, తరువాత దానిని రద్దు చేయడానికి చర్య తీసుకొనేవరకు పోయినది. అంటే లడుబు, కోట్ల రూపాయలు వసూలు చేయలేని పరిస్థితిలో వున్నారు అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు అధ్యక్షులుగా వున్న మార్కెటింగ్ సొసైటీ 23 లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఇవ్వవలసి వున్నది. ఆ date సరిగా లేదుకాని 1-8-67 అనుకొంటాము. 1967 వ సంవత్సరానికి 23 లక్షల రూపాయలు account చేయాలని ప్రభుత్వ ఉత్తర్వు వుంటే అది account చేయలేదు. కోట్ల రూపాయలు account కాకుండా వుంటే వాటిమీద చర్యలేదు. ప్రజల డబ్బు కాజేస్తు పోతుంటే ముందు రోజుల్లో దానికి మనమంతా భాద్యులుగా ఉండాలి. ఇవ్వవలసిన వారినుండి వారు కాంగ్రెసుకు అనుకూలురు కానివ్వండి, పెద్ద భూస్వాములు పెత్తందార్లు కానివ్వండి, నిర్దాక్షిణ్యంగా వారినుండి డబ్బు వసూలు చేయాలి. మనం ఆ విషయంలో సమర్థవంతమైన చర్య తీసుకోవాలి లేదా ఒక కమిటీని వేయండి, దానికి మార్గాలు చూపటానికి మేము సిద్ధంగా వున్నామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా, సహకార వద్దును నేను బలపరుస్తున్నాను. సహకారం అనేది దేశంలో ఒక అభివృద్ధిదాయకమైన ఉద్యమం. ఇది ప్రారంభించాలా సంవత్సరాలు అయినప్పటికీ ఈ మధ్య ఈ సహకార రంగం చాలా ఒడుదొడుకులకు గురి అవుతున్నందుకు చాలా విచారించవలసి వస్తున్నది. మన దేశానికి గ్రామం ప్రాణప్రదం. గ్రామంలో వుండే ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధి ప్రజాస్వామ్యయుతంగా నడవాలన్నప్పుడు సహకార రంగం ఒక్కటే మనకు శరణ్యంగా కన్పిస్తున్నది. ఇంతకుమించి ఏ రంగం అయినా ఇంత అభివృద్ధిని సాధించటం చాలా కష్టం. బ్రిటిష్ గవర్నమెంటు వున్నప్పుడు దానిపట్ల, సమితిపట్ల ప్రేమ చూపటం జరిగింది. తరువాత కాంగ్రెసు ప్రభుత్వం దీనికి పెద్దదిక్కు వాదోడుగా వుంటువచ్చింది. అందుకు సహకార

సంఘాలలో సభ్యులు చేరటానికి ఇంతవరకు వున్న నిబంధనలను సడలించటం జరిగింది. అందువల్ల 51% దాదాపు సహకార సంఘాలలో సభ్యులుగా చేరటానికి అవకాశం కల్గింది. అయినా రైతుల అవసరాలు తీర్చటానికి 1951–52 సంవత్సరం నాటికి 9.1% మాత్రమే ఈ సహకార సంఘాల ద్వారా వనరులు లభ్యం అయ్యాయి. ఇది మూడవ ప్రణాళిక ఆఖరుకు 18% పెరుగుతుందని 4 ప్రణాళిక ఆఖరుకు 28% వరకు అవసరాలు తీర్చగలదని ఉదహరించబడింది. 28% పూడ్చగల్గినా ఆర్థిక వనరులకు ఎక్కువగా సహకార రంగం మీద ఆధారపడితే దేశం అభివృద్ధి చెందుతుందనే ఆశ కన్పించటంలేదు. మొట్ట మొదట ఈ సహకార రంగం విస్తృతం చేయాలంటే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించాలి దానికితోడు ఈ సహకార రంగంలో పేరుకొనిపోయిన అవినీతి, అలసత్వం యింకా అనేక రకాల దుబారాలు ఈ రంగాన్ని పీల్చి పిప్పిచేస్తున్నాయి. వీనిని అభివృద్ధి చేయటానికి నామమాత్రంగా ఒక విషయం మనవిచేస్తాను. పరపతి సంఘాల ఎన్నికలు ప్రతి సంవత్సరం జరుపుతున్నవి. ఎన్నికలు అన్నప్పుడు 6 నెలల ముందు తయారు కావాలి. ఎన్నికలు అయిన తర్వాత 6 నెలల వరకు పార్టీల దగ్గరకు వెళ్ళి మీరు తీసుకొన్న లోన్స్ ఇవ్వవలసిందని చెప్పటానికి సాహసించలేకుండా వున్నారు. అందుచేత ఈ కాలాన్ని పొడిగించవలసి వుంది. 5 సంవత్సరాలో, 4 సంవత్సరాలో కాల పరిమితి వుంచితే ఒక సంవత్సరం ఎన్నికలముందు 6 నెలలు ఎన్నికల తర్వాత సర్దుకోవలసి వచ్చినా మధ్య రెండు, మూడు సంవత్సరాలు పటిష్టంగా credit ఇవ్వటానికి, మళ్ళీపుచ్చుకోటానికి, పార్టీల్లో కక్షలు తగ్గటానికి, సంఘాలు దుర్వినియోగం కాకుండా ఉండటానికి వీలు ఏర్పడుతుంది. రూల్స్ మార్చి ఈ కాలాన్ని పొడిగించటానికి ప్రయత్నిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. సహకార రంగం గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించి వుంది. రాష్ట్రంలో సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ వుంది. జిల్లాల్లో అనుబంధంగా వున్నాయి. గ్రామ స్థాయిలో చాలా సంఘాలు అనుబంధించబడుతున్నాయి. ఈ నాడు మార్కెటింగ్ సొసైటీలు చేస్తున్న అనేక కార్యక్రమాలు గ్రామ సహకార పరపతి సంఘాలు వినియోగించుకోవాలన్నప్పుడు కట్టదిట్టమైన పద్ధతులు వుండాలి. ఎరువులు, సిమెంటు, ఇనుము మొదలైన ప్రధాన వస్తువులు ఈ సంఘాలు పంపకం చేసే సందర్భంలో ఈ సంఘాలు తగినంత పట్టుదలలో నడిపించాలనే దృక్పథం లేక పోవటం విచారకరమైన విషయం. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వ్యాపించివున్న ఈ సహకార రంగాన్ని సక్రమంగా నడిపించటంలో దీర్ఘమైన దృష్టి, కట్టుదిట్టమైన పద్ధతులు లేకపోతే గ్రామ రైతులకు సహకారం లభిస్తుందా అనేది ఆలోచించాలి. ఈ సందర్భంలో సహకార పరపతి సంఘాల నుండి తీసికోనివ్వండి లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల ద్వారా తీసికోనివ్వండి, సెక్యూరిటి అవసరంగా కన్పిస్తోంది. Landless poor కు labour కు సహకార రంగం పూర్తిగా తోడ్పడే పరిస్థితి అనుభవంలో కన్పించటం లేదు. వారి మీద విశ్వాసం వుంచి వారికి కొన్ని loans ఇవ్వగలిగితే చాలా ఇష్టంగా వుంటుంది. రిజర్వ్ బ్యాంకు ఇచ్చే నిధులు

యింకో work చేయవలసిన అగత్యం ఉన్నదని, departmental గా చేయవలసిన అవసరం ఉన్నదని అనుకుంటారో అటువంటివి చేస్తూనే ఉంటారు. నా ఎగ్గరకొంత information ఉన్నది. ఇప్పుడు నాగార్జునసాగర్ దానిలో ముమారు కోటి 20 లక్షలు ఆయ్యేటటువంటి earth dam atBugga Vagu departmental గానే చేశారు. పులివేముల funnel కోటి రూపాయలు అ య్యే టటువంటి ది departmental గా చేశారు. Right canal కొంత దూరం కోటి రూపాయలు పై చిల్లర departmental గా చేశారు. ఇంకోచోట కోటి రూపాయల పై చిల్లర departmental గా చేశారు. ఇప్పుడు transmission lines ఉన్నాయి. అవన్ని departmental గానే చేశారు. ఏవైతే departmental గా చేయడం అవసరమో, అది మంచిది అనుకుంటారో అవన్నీ అట్లాగే చేస్తూ ఉంటారు.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):—Contractors కు యిచ్చేదానిలో, గవర్నమెంటు స్వయంగా చేసేదానిలో, medium size projects లో గాని, big projects లో గాని ఏదైన పద్ధతి ఉన్నదా? రెండవది గవర్నమెంటు కూడ Labour Contract Societies ను encourage చేస్తున్నాము అని చెపుతున్నారు. ఇటువంటి works వచ్చినప్పుడు Labour Contract Societies కు యిచ్చేందుకు ఏదైనా ప్రయత్నం చేస్తున్నదా? అటువంటి ప్రయత్నం ఏదీ కనబడడం లేదు. ఈ సొసైటీలకు encouragement లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఎక్కడైతే పెద్ద technical skill అవసరం లేదో, canals digging చిన్నవి, పెద్దవి కొన్ని తప్పకుండా యిస్తున్నారు అనుకోండి. I am not satisfied. Labour Co-operative Societies, Harijan Co-operative Societies అన్ని సక్రమంగా organise చేసి చేయిస్తే, వాళ్ళకే ఏదైనా 10 రూపాయలు లాభం వస్తే యిచ్చేటట్లు చేయడానికి అవకాశం ఉన్నది. అదేదో కొన్ని vested interests తో ఎవరో organise చేయడం, దానిలో అనేక గందరగోళాలు జరగడం వస్తూ ఉన్నది. ఎక్కడైతే పెద్ద technical skill లేదో, ఎక్కడైతే పెద్ద masonry contracts వగైరాలు లేవో అని లక్షణంగా యివ్వడానికి అవకాశం ఉన్నది.

WAGES OF MICA MINE LABOURERS

1499—

* 3008 Q.—Sri S. Vemayya :—Will the hon. Jansambanda Sramika Mantri be pleased to state :

(a) whether the Government are in receipt of the minimum wage committee report with regard to raising of the wages of Mica Mine Labourers in the State : and

(b) if so, the action taken thereon ?

The Minister for Janasambandha Sramika Sakha (Sri Konda Lakshmana Bapuji) :—(a) Yes, Sir.

(b) As the recommendations made by the members of Committee did not fulfil the statutory requirement of decision by 2/3 majority, no further action can be taken on such recommendations. Government therefore propose to revise minimum wages for employment

పంటల మీద బుణాలు ఇవ్వటానికి వినియోగపడుతున్నది కాని landless labour కు ఏవిధంగానూ ఇవ్వటానికి అవకాశం లేకుండా వుంది. Central Banks స్వంత నిధులు landless poor కు 5వ రూపాయలకు మించి అప్పు ఇవ్వటానికి అవకాశం లేదు. అది కూడా సెక్యూరిటీ సక్రమంగా వున్నప్పుడే. ఈ సహకార రంగం landless poor కు ఏవిధంగా ఉపయోగపడుతుందో తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. విజయవాడ మిల్క్ ప్రాజెక్టు వుంది. అది విజయవాడలో చాలా area cover చేస్తుంది. గుంటూరు జిల్లాతో కొంత area cover చేస్తుంది. ఆ ప్రాంతంలో landless poor కు పాలు ఇచ్చే పశువులను మేపుకోటానికి, వారి నుండి recover చేసుకోవటానికి వీలు వుంటుంది కనుక ఆ areas లో experimental basis మీద పాడి పశువులు కొనుక్కోటానికి, మేపుకోటానికి, తిరిగి వాటిని market లో అమ్ముకోవటానికి, ఆ సెక్యూరిటి మీద వారికి loans ఇస్తే వారికి కొంతైనా మేలు చేసినట్లు అవుతుందికదా. అలాగే దానిని అనుభవంగా తీసుకుని ఇతర జిల్లాల్లో ఈ కార్యక్రమం విస్తృతం చేయవచ్చుకదా. ప్రభుత్వం భూమి వున్నవారికి లాండ్ మార్టిగేజ్ బ్యాంకుల ద్వారా, మార్కెటింగ్ సంఘాలద్వారా, గ్రామ పరపతి సంఘాల ద్వారా చేదోడు వాదోడుగా వుంటున్నారు. మార్జినీయమే కాని landless poor కు labour కు ఏవిధంగానూ ఈ సహకార రంగం ఉపయోగపడటం లేదు. మనం సంక్షేమ రాజ్యం కోరుకున్నప్పుడు సామాజికంగా ఆర్థికంగా ప్రజలను అభివృద్ధి లోనికి తేవాలి అన్నప్పుడు ఏకైక సంస్థగా వున్న ఈ సహకార రంగం దానికి జవాబు చెప్పగలని వున్నది. దానికి ఎక్కువ facilities కలుగజేయాలి. రిజర్వు బ్యాంకు నుంచి అనధికంగా గవర్నమెంటు సెక్యూరిటీ యిచ్చి అయినాసరే, కొన్నికోట్లు తీసుకొని ప్రయోగాత్మకంగా పథకాలమీద landless labour కు డబ్బు యిస్తేతప్ప లేకపోతే వారికి ఉపయోగపడదని, కనుక సహకార మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధవహించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ యీ డిమాండును బలపరుస్తున్నాను.

జైహింద్!

శ్రీ అహమద్ హుసేన్:—అధ్యక్షా, old city లో సూపర్ మార్కెట్ విషయములో మంత్రిగారు శ్రద్ధతీసుకొని అక్కడ ఒకటి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సాలార్‌జంగ్ మ్యూజియం ఉన్నచోటగాని, old city లో మునీరాబాద్ దేవిడి, లేక చార్మినార్ దగ్గర బగ్గీఖానాలోగాని సూపర్ మార్కెట్ విషయంలో శ్రద్ధతీసుకొని ఏర్పాటు చేయాలి. కోపరేటివ్ సొసైటీస్ తరపున పనిబాగా నడుస్తోంది. కాని కర్ఫ్యూన్ ఉన్నచోట తొలగించుటకు మంత్రిగారు శ్రద్ధవహించి తగుచర్య తీసుకోవాలి. సొసైటీస్‌కు సంబంధించి old distribution cases ఉన్నవి. వాటివిషయంలోకూడ శ్రద్ధతీసుకొని ఆ files తెప్పించి చూసి సెటిల్‌మెంట్ చేస్తారని కోరుతున్నాను. ఈ మూడు విషయాలు మంత్రిగారు తప్పక శ్రద్ధతీసుకుని చేయాలని కోరుతున్నాను.

(శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—అధ్యక్షా! సహకార సంఘాల విధానం గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. ఈ సహకార సంఘాల ప్రయోజనంగురించి గ్రామాలలో చూచినప్పుడు, వీటికి లక్కడ నాయకత్వం వహించినవారు లక్షలకు లక్షలు తీసుకొని, నిజంగా ఇటువంటి సంఘం ఉన్నదనిగాని, యిన్ని లక్షలు వస్తున్నవనిగాని, లేక అండులో ఎవరెవరికి సభ్యులుగా పెట్టుకుంటున్నారో తెలియని పరిస్థితులలో నడుపుతున్నాగు. నామినల్ గా రు 100 లు యిచ్చి బ్లాక్ యిచ్చి రూపాయలు కోఆపరేటివ్ బేసిస్ మీద తక్కువ వడ్డికి తీసుకొని దానికి రు 6 కూడ వడ్డీ తీసుకునే ప్రబుద్ధులుకూడా ఉన్నారు. దీనిని అరికట్టాలి సహకార సంఘాలు మధ్యతరగతి ప్రజానీకానికి, బలహీనవర్గాల వారికి కావాలి వేలు, లక్షలు పెట్టుకొని బిజినెస్ చేసుకొంటున్న వారు వారి turn over ను పెంచుకొంటున్న వారికి, ఇలా సహకార సంఘాలు వప్పజెప్పి యీ ప్రయోజనాలు వారే పొందేటట్లు చేస్తే సోషలిస్టు సమాజ నిర్మాణంకోసం పెట్టుకొన్న ఉద్దేశం, లక్ష్యం సాధించడం కష్టం-తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతాలలో పర్మియేటు ప్రాజెక్టస్కీమ్ అనేది మాస్టర్ ప్లాన్ ఏర్పాటుచేశారు. అది 13½ వేలఎకరాల భూమి. రాజోలు, అమలాపురం, కొత్తపేట తాలూకా ప్రాంతాలల్లో బ్రిటీష్ ప్రభుత్వకాలంలో కూడ అనేక రకాల Field Labour Co-operative Societies ఉన్నవి. కోనసీమలలో 20 సొసైటీస్ ఉన్నవి. లంకభూములు, సారవంతమైనవి, కానివి, సముద్రప్రాంతములో, సరుకుతోటలు, జీడితోటలు, యిటువంటివన్ని కలిపి 13½ వేలఎకరాల భూమిఉన్నది. పూర్వం కూడ సాధక బాధకాలు ఉండేది. ఆ రోజుల్లో తలారి గోపాల రావు నాయుడు గారని- లేబర్ కలెక్టరు అనేవారు వారు ఈ సొసైటీను ఏర్పాటుచేసి ప్రభుత్వ భూములు సంపత్సరం 5 సంవత్సరాలు 10 సంవత్సరాలకు లీజ్‌కు యిప్పించేము. దీనిద్వారా లక్షలాది కుటుంబాలకు ఉపయోగంగాఉండేది. అందులో కొన్నిసాధక బాధకాలు ఉండేవి. లేబర్ సంఘాలకు సరైన పెట్టుబడిలేక సబ్-లీజ్‌కు ఏర్పాటు చేసుకొనుట జరుగుతుండేది అనేక రకాల అవస్థలుపడి, సమయానికి పన్నును కట్టలేక వేలంవేయడం అటువంటి పరిస్థితులలో వారుకొన్ని సౌకర్యాలు డిమాండు చేయడం జరుగుతూఉండేది. తరువాత దానిలో రాజకీయాలు ప్రవేశించి ¼ cattle grazing కు కేటాయించడం, ¼ public auction కు పెట్టడం చేశారు. ఈ లంక భూములు సామాన్యశ్రేణిక ప్రజలు, వ్యవసాయ కూలీలు పాడుకొని రీజుకు సంపాదించుకొనడం కష్టం. ఇటువంటి ఇబ్బందులు అరికట్టడం కోసం పెద్దలు ఆలోచించి పైలట్ ప్రాజెక్టు స్కీము ఇనాగురేట్ చేశారు. ముఖ్యమంత్రిగారు అమలాపురం వచ్చారు. రామస్వామిగారు అప్పుడు సహకార మంత్రిగా ఉన్నారు. కొన్నిపేలమంది ప్రజలు వచ్చినసభలో పైలట్ ప్రాజెక్టు స్కీము ఇనాగురేట్ చేస్తూచెప్పారు. బలహీనవర్గాలవారు వారి కొద్దిపాటి ఆదాయాలను అభివృద్ధి చేసుకొనుటకు యీ భూమినాది' యీ కష్టము నాది, యీ ఫలితం నేను అనుభవించాలి అనేది కలగాలనే కో-ఆపరేటివ్ సిద్ధాంతం ప్రచారం చేసినప్పుడు అది బాగానేఉన్నది. కాని నేను ఎక్కడ చూర్జి చేస్తానంటే—మంత్రిగారికి కూడ తెలుసు—ఆ ఫైలు వారివద్ద ఉన్నది—

ఈ 210 Field Labour Co-operative Societies ను 185 Collective Farm Societies గా చేయాలని ఆమోదించారు కాని existing 210 societies, 185 societies చేయడానికి బదులుగా ఎప్పుడూ co-operative societies కానివి ఏనాడూ Co-operative movement తో సంబంధంలేనివి, యీ 210 లో లేనివి 10 సొసైటీస్‌ను రాజకీయ ప్రాబల్యంతోతెచ్చి అందులో పెట్టారు. దానిని పూర్తిగా వ్యతిరేకించడం జరిగింది. ఆనాటి నుంచి యీనాటి వరకు వ్యతిరేకిస్తున్నారు. రాజోలు తాలూకాలో ఒక చోట అంతర్వేది కాల్వ పక్కి ఎకరాలుంటే ఆ సొసైటీని రిజిస్టరు చేయకుండ ఎప్పుడూ ఏ Field Labour Societies తో సంబంధంలేని యీ 10 సొసైటీలను రిజిస్టరు చేశారు—గమ్మత్తు పేర్లు కూడ పెట్టారు. పలుకుబడివున్న కొంత మంది శాసన సభ్యులు, మాజీ శాసనసభ్యులు, యీ 10 సొసైటీలు రిజిస్టరు చేయించడం అనేది—వీటికి రాజకీయ ప్రాబల్యం ఎంత ఉందో అర్థం అవుతుంది. ఇది పూర్తిగా విరుద్ధమని హైకోర్టుకు వెళ్ళి రిట్ పెటిషన్ వేయడం, దానికి Register of Co operative Societies వద్ద remedy ఉన్నదని హైకోర్టు చెప్పిన తరువాత అది కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ వారికి చెప్పుకొన్నారు—నాకు తెలిసిన information ప్రకారం—"The ten societies were illegally constituted" అని decision యిచ్చి cancil చేసిన తరువాత దానిమీద ఇక్కడ మంత్రిగారి వద్ద stay petition పెట్టుకొన్నారని తెలిసి ది. ఆ aggrieved party అ stay vacate చేయమని మంత్రిగారివద్ద పెటిషన్ పెట్టుకొన్నారు. ఈ 10 సొసైటీలు మూలసూత్రానికి విరుద్ధం—రాజకీయ ప్రాబల్యముతో చేసిన కట్ట Original G. O. లో constitute చేసినని—ఏ ఆబ్జెక్టులో ఏవి చెబుతున్నామో—వానిలో మిగిలినవన్నీ amalgamate చేసో, incorporate చేసో, coordinate చేసో చేయాలి-50 ఎకరాలు minimum ఉండాలి. కాని 49 ఎకరాల 50 సెంట్లు ఉందని, 50 సెంట్లు తక్కువ ఉందని రావలసిన financial assistance రాకుండ ఆ ప్రాజెక్టు ఉద్దేశానికి విరుద్ధముగా చేస్తున్నారు. ఇప్పుడుకాదు. ముందు ఏర్పాటు చేసే సొసైటీస్‌కు ఏ ఒక్క సొసైటికి 50 కి తక్కువ Master Plan లో ఉండకూడదని నిర్ణయాన్ని చేయకపోతే ఇది డిస్క్రిమినేటరీగా ఉంటుంది. కొంత మందికి మాత్రమే యీ డబ్బు ఉపయోగపడుతుంది. రెండు వేలు పెట్టుబడికి, నాలుగువేలు ఇండ్లు మెంటైనుకు గోడవున్నకు వాటికి 10 వేలు,—16 వేలు ఏర్పాటు చేస్తున్నారు. గోడౌన్స వీలులేనివాళ్ళకి డబ్బులోన్సు యిచ్చి ఆ 10 వేలకు interest యివ్వాలని అంటున్నారు. అవసరం ఉన్నవాళ్ళ పట్టి తీసుకొని, అవసరంలేని వారివద్ద ఆ డబ్బు వడ్డీతో సహా డిమాండు చేయకుండ ఉండటం మంచిదని కోరుతున్నాను. మంత్రిగారు డిపార్టుమెంటల్ ఆఫీసర్సుకు అందరిని దగ్గర పెట్టుకొని యీ 210 సొసైటీస్‌కు పూర్తిగా న్యాయంచేసి రాజకీయ ప్రాబల్యం తగ్గించి. ప్రతి ఒక్కరికి 50 ఎకరాలు యిచ్చి వానివల్ల వచ్చేలాభం అందరికీ వర్తించేలా చేయాలని హృదయ పూర్వకంగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :— అధ్యక్షా, సహకారశాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. ఈ సహకార సంఘము

లను పటిష్ఠముగా నడపడం ద్వారా సమాజములో వెనుకబడిన వర్గాలవారికి ఎంతో సహాయము చేయుటకు అవకాశమున్నది. కాని యీ నాడు ఆచరణలో మాత్రం గ్రామాలలోని షైనారిటీ వర్గాల వారికి మాత్రం యీ విషయములో చాలా అన్యాయము జరుగుతున్నదని తెలియజేయుటకు నేను చాలా విచారిస్తున్నాను. ఆయా గ్రామాలలోని యీ సంఘాల ద్వారా వారికి ఏమాత్రం న్యాయం జరగడం లేదని తెలియజేస్తున్నాను. భూమి లేని వారికి పరపతి సంఘాలలో అప్పు దొరకటంలేదు. వ్యవసాయ కూలీలుగా వున్నటువంటి వారికి, ఇతర బ్యాక్వర్డ్ కమ్యూనిటీలకు చెందిన వారికి అప్పు దొరకవలయునంటే వారుకేవలం పాలకవర్గంవారిపై పూర్తిగా ఆధారపడవలసి వస్తున్నది తప్ప, చట్టపూర్వకంగా వారికి అప్పు దొరికే ఆస్కారం లేదు. అందువలన వారికి యివి ఉపయోగపడే దృష్ట్యా కొన్ని మార్పులు చట్టములోనే చేయవలసిన అవసరమున్నది అలాగే వ్యవసాయకూలీల సహకార సంఘములున్నవి. ఈరోజున వందలకొలది సొసైటీలు రిజిష్టరు అయివున్నప్పటికి, పని మాత్రం చేయడం లేదు. ఈ వ్యవసాయ కూలీల జీవిత స్థానం బాగుపడేందుకు గాను ఈ సంఘాలు కృషిచేస్తే ఉపయోగకరంగా వుంటుంది. మంత్రి గారు యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను. చేప ప్రజలు, సమాజములో అట్టడుగున వున్న వారి పురోభివృద్ధికి మనం కాంక్షిస్తున్నాం కాబట్టి, వీటి కొరకు యింతకంటే ఎక్కువ డబ్బు కేటాయించి, ఆ డబ్బు వారి కొరకు ఖర్చు అయ్యేట్లు చూడవలసి వున్నది ఆ దృష్ట్యా ప్రస్తుతం కేటాయించిన డబ్బు తక్కువ అని మనవి జేస్తున్నాను. ఈ సహకార రంగములో పాలకవర్గంవారు ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతులను మార్చేందుకు కూడా ఆలోచించాలని నేను మనవి జేస్తున్నాను. అంతేగాక, ఒక ప్రాంతంలో ఒక సహకార సంఘం వుంటే, ఆ యా గ్రామాలవారికి ఆ సహకార సంఘం ఎక్కడ వున్నదో కూడా తెలియదు. యీ విధంగా చాలాచోట్ల వున్నది. విరివిగా ప్రచారం జరిగేట్లు, యిప్పటికంటే అప్పు ఎక్కువ యిచ్చే స్థోమతువాటికి కలుగజేసేందుకు, ఎవరి అభివృద్ధికొరకయితే మనం యీ మొత్తాలను కేటాయిస్తున్నామో వారికి యివి అందేట్లు చూడవలసి వున్నదని గౌరవనీయులైన మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాగే లంకభూములు, దేవాలయభూములను ఆయా వ్యవసాయకూలీల సహకార సంఘముల వారికి యిచ్చి సహకారపద్ధతిలో వ్యవసాయం చేయిస్తే అధికోత్పత్తి సాధించటమేగాక, వారికికూడా చాలాఉపయోగకరంగా వుంటుందని మనవి జేస్తున్నాను. అంతేగాక, మంత్రిగారు సహకార రంగమునకు సంబంధించిన విషయాలన్నీ పూర్తిగా తెలిసిన వారుకనుక, వారు యిందులోని లోటుపాట్లు ఏమీ లేకుండా చేస్తారని, సమాజములో అట్టడుగున వున్న వారికి యీ రంగము ద్వారా తప్పకుండా తగు సహాయం జరుగుతుందని ఆశిస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) కె. అప్పడుదొర (భోగాపురం) :—అధ్యక్షా, గౌరవనీయులైన సహకారశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా వారికి మనవిజేస్తాను.

ఈ కో-ఆపరేటివ్ గ్రామ సంఘాలు అయిదువందలమైల్లు, పదివేల జనాభాగల ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక సొసైటీ వున్నది. ఇటీవల లాజ్ స్కేల్ సొసైటీస్ మా విశాఖ పట్నంజిల్లా, అనకాపల్లి, చోడవరము, నర్సాపట్నానికి సంబంధించి పెట్టారు. ఇవన్నీ ఏవిధంగా పనిచేస్తున్నవో ఆచరణలో ఏవిధంగా కుంటుపడుతున్నవో కో-ఆపరేటివ్ అధికార్లకు కూడా తెలుసు. ఈ సందర్భంలో తమద్వారా ఒక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావించుకున్నాను. ఈ గ్రామ సంఘాలు - ఋణం యివ్వడం విషయంలో ఒక లక్ష రూపాయలకు తక్కువలేకుండా వారికి వుండాలని, లేతేగాక, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం చేయకతప్పదని అంటున్నారు. ఇది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. గ్రామాలలో అనేక రకాలైన పార్టీలువుంటాయి. అటువంటప్పుడు కొన్ని గ్రామాలను కలిపి నడిపివట్లయితే అవి ఏరకంగా నడుస్తాయో నాకు అర్థంకావడంలేదు. ప్రజలకు తగు పరపతి సౌకర్యం కలుగపలెనంటేను, యీ రంగంలో పురోగమించవలయునంటేను, ఏ గ్రామానికి ఆ గ్రామ సంఘం వుండవలయునుగాని, మూకుమ్మడిగా కలపడం వలన ప్రజలకు అనర్థమేగాని, మంచి ఏమీ జరగదని మనవి చేస్తున్నాను.

రెండవది—యీ భూమి తనఖా బ్యాంకుల గురించి మిత్రులనేక మంది చెప్పారు. నాకు తెలిసినంతవరకు, యీ భూమి తనఖా బ్యాంకులలో జరుగుతున్న ఆలస్యానికి కొన్ని కారణాలున్నాయి. పట్టాల విభజనలో కొన్నిలోపాలున్నాయి. తరువాత, పాస్‌బుక్స్ 58 వ సంవత్సరమునుండి యిస్తామని చెప్పడమేగాని, యింతవరకు ఏమీ కాలేదు. ఇది చాలా విచారకరమైన అంశం. ఏ రైతుకు ఎంతభూమి ఉన్నదో, ఆ వివరాలతో కూడిన పాస్ బుక్ కనుక వున్నట్లయితే ఎంతో వీలుగా వుంటుంది. రైతునకు ఎంతో మేలుజరిగినట్లవుతుంది. భూమి తనఖా బ్యాంకుల విషయంలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రోజుకు ఒకటి రెండు బాండ్స్ కంటే ఎక్కువ పూర్తి కావడంలేదు. దానికి కారణం తగినంత స్టాఫ్ లేదని వారు అంటున్నారు. దీనికి రెవిన్యూ శాఖామాత్యులసహకారంకూడా కావాలి. ఈ ఆఫీసులో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చాలి. ఇంకొక విషయంకూడా తమద్వారా యీ సందర్భంలో ప్రభుత్వదృష్టికి తీసుకరావలసిన అవసరమున్నది. విశాఖ జిల్లాలో విజయనగరం, భీమునిపట్నం కాలూకాలు వున్నాయి. ఈ రెండు తాలూకాలకు కలిపి 61 వ సంవత్సరం వరకు విజయనగరం లాండ్ మార్టిగేజ్ బాంక్ వ్యవహరిస్తూ వుండేది. ఇటీవల, విజయనగరం లాండ్ మార్టగేజ్ బ్యాంకు వారి అనుమతి పొందకుండా, రిజిస్టర్ చేయగూడదని ఒక నిర్ణయం జరిగినది. దానికి వ్యతిరేకంగా భీమునిపట్నం బ్యాంకులో ఒక సంఘం రిజిస్టర్ చేయడం, తరువాత విజయనగరం సంస్థవారు దానిపై ఆక్షేపణ తెలుపడం, దానిని రద్దు చేయడం జరిగింది. అందుపైన భీమునిపట్టణం సొసైటి రిజిస్ట్రర్ అయినా High Court లో writ petition file చేయడం, ఆ writ petition లో ఈ సంఘం, పద్ధతి ప్రకారంగా area of operation తో నిమిత్తం లేకుండా ఒక area లో ఒక బ్యాంకేగాని రెండు బ్యాంకులు అనే నిర్ణయం లేదు. ఎట్టి ఆక్షేపణ లేదని ఒక నిర్ణయం

తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారం బహుశా భీమునిపట్నం బ్యాంకుకూడ పని చేస్తున్నది. ఇప్పుడు విశాఖపట్నం బ్యాంకులో భీమునిపట్నం area ది 1964 వ సంవత్సరంలో లక్ష 5 వేలు loans మంజూరు 30, 40 మంది రైతులని registration అయి bonds ఉన్నాయి. Loan applications కూడ 2 లక్షలు ఉన్నాయి. High Court writ పై appeal లో కూడ నిర్ణయం తీసుకున్నది ఏమంటే—ఒక area లో ఒక బ్యాంకి కాదు. రెండు గాని మూడు కూడ function చేయవచ్చును. ఆక్షేపణ లేదు అని, తీసినివారికి కూడ డబ్బు ఉండే టప్పుడు యివ్వడానికి ఆక్షేపణ లేదని High Court నిర్ణయం తీసుకొన్నప్పుడు, ఈ విషయం కూడ కోఆపరేటివ్ రిజిస్ట్రారుగారికి మేము నమోదు మూలకంగా తెలుపుకుంటే అధికారులు చెప్పవలసిన బాధ్యత ఉన్నా, వారు దానికి సరైన సమాధానం ఏవిధంగా చెప్పాలో వారికి తెలిసి ఉండ కూడ High Court ఆ నిర్ణయం తీసుకొన్నది వేరే చెప్పనక్కరలేదు అసలు ఎంత సమంజసంగా ఉన్నదో ఎంతన్యాయంగా వున్నదో అలోచించమని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రామ సంఘాలన్నీ కూడ షూన్ బుక్‌ల నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మధ్య కాల వాయిదాలు. ఇవి Land Mortgage Bank ద్వారా యిస్తున్నారు. 15 సంవత్సరాలకు గాని 20 సంవత్సరాలకు గాని గ్రామ సంఘాల ద్వారా కూడ సాధ్యమైనంత మటుకు మధ్యకాల వాయిదా రైతులకు ఇవ్వక పోయినట్లయితే రైతు తాలూకు పరిస్థితి చాల గుంటుపడుతుంది. ఇస్తారని ఆశిస్తూ యింతటితో తమ దగ్గర శెలవు పుచ్చుకుంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య :— అధ్యక్షా, coope ative society అంటే ఒకరికొకరు సహకారం చేసుకోవడం, పరస్పరసహకారం అంటారు పరస్పర సహకారం చాల విశేషమైనది. మానవ సిద్ధాంతంలోనే పర స్పర సహకారం చేసుకోవాలని ఉన్నది. అయితే అడీ లేదు. దానికి కారణం మానవుడు తనయొక్క ధర్మాన్ని ఆచరించక పోవడమే. ప్రజాస్వామ్యంలో ప్రతివారు పదవుల కోసం కాంక్షించడం, ఒకరు loan తెచ్చియిస్తే ఒకపార్టీవారు సద్దనటంయిస్తారంటిపరిస్థితులు దేశంలో పార్టీలవల్ల అనుకోండి, అధికార కాంక్ష వల్ల అనుకోండి ఈ పరస్పర సహకారం అనేది నశించి పోతూ ఉన్నది. దానికి కారణం—ప్రజాస్వామ్యంలో అందరు పదవుల కోసం కాంక్షించి పార్టీలలో చేరుదామనే ఉద్దేశ్యంతో తన పార్టీ ప్రాబల్యాన్ని పెంచుకొందాము అనే ఉద్దేశ్యంతో ఈ అనర్థకాలాన్నీ వస్తున్నాయి. ఈ అనర్థకాలు పోవడానికి ఒక్క ప్రభుత్వమే కాదు. ప్రజలు కూడ సంపూర్ణంగా సహకరించినప్పుడే దీనిని సాధించగలుగుతాము. బ్రిటిష్‌వారి కాలం కన్న యిప్పుడు కొంతమందికి చాల మంచి సహకారమే జరుగుతున్నది జగగడం లేదు అనడానికి వీలు లేదు. ఎందుకంటే—పెట్టుబడిదారులనుంచి రక్షించడానికి బీదప్రజానీకానికి ఎంతో విశేషమైనది ఈ సహకార సంఘం. దీనిని గురించి ఒక చిన్న విషయం మనవిచేస్తాను. మా ప్రాంతంలో యిల్లెందు, బూర్గంపాడు కొత్తగూడెం తాలూకా ప్రాంతంలో ఎక్కువ కోయ ప్రజలు, బీదలు. పట్టాలు లేనటువంటి వారు చాల మంది ఉన్నారు. వారికిభూములు పట్టాలు

లేనటువంటి కారణంచేత, ఆస్థిలేదు గనుక సొసైటీలో చేరడంగాని, సొసైటి నుంచి ఫలప్రదమైన సహకారం జరగడానికి గాని అవకాశం లేకుండా పోతూ ఉన్నది. వీరి ప్రశ్నలు రూపులు స్వాధీనంలో ఉన్నటువంటి భూమికి పట్టాలు లేనటువంటి కారణం చేత సొసైటిసుంచి సహకారం జరిగే వీలులేకుండా ఉన్నది. దీనిని గురించి ప్రభుత్వం సూచ ప్రయత్నం చేస్తూనే ఉన్నది గాని పని జరగడం లేదు. దానిని పరిష్కరించడానికి ఫలప్రదమైన ఒక విధానం చూడవలసిందని కోరుతూ, ఎదురు ప్రతిపాదించిన demand తో నేను సంపూర్ణంగా మనస్ఫూర్తిగా ఏకీభవిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్యశెట్టి (జగ్గయ్యపేట) : —అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన demand ను నేను బలపరుస్తున్నాను. కొన్ని విషయాలు నేను సూచన చేస్తున్నాను. ఒకరి కొరకు అందరు, అందరి కొరకు ఒకరు అనే సూత్రాన్ని అమలు జరపడంలో, విస్తృత పరచి అందరికి అవకాశాలు కలిగిం విషయాన్ని తమ దృష్టికి తీసుకవస్తున్నాను. ప్రాథమిక ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగడంవల్ల ఎన్ని బాధలు ఉన్నాయో చెప్పడానికి వీలు లేదు. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు మార్కెటింగ్ సొసైటిలకు జరిపే మాదిరిగానే ప్రాథమిక సంఘాల ఎన్నికలు కూడ మూడు సంవత్సరాలకు తక్కువ లేకుండా ఎన్నికలు జరిగే పద్ధతి పెడితే సవ్వంగా సక్రమంగా జరగడానికి వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను. అదే కాము share ధనం విషయంలో యిప్పుడు విపరీతంగా పెరిగిపోయింది. పూర్వం 10 రూపాయలు ఉంటే 100 రూపాయలు యిచ్చేవారు రేపు జూలై నుంచి, 10 రూపాయలు యిస్తే 100 రూపాయలు వచ్చేటటువంటి రైతు hare ధనం పెంపుదల చేసినట్లయితే 50 రూపాయలకు దిగజారి పోయే పరిస్థితి వచ్చినది. share ధనం ఎక్కువగా పెంచడం వల్ల రైతుకు చాల తక్కువమొత్తము వచ్చి వడ్డీ ఎక్కువ నష్టపడే అవకాశం కలుగుతోంది. పొదుపు ఉద్యమం ఒకటి పెట్టారు. అసలే అప్పులతో బాధపడే రైతాంగం. ఇటు share ధనం పెంచడం. అటు పొదుపుచేసుకోమనడం. పొదుపు చేసుకొనే స్థితిలో ఉంటే అప్పు పుట్టేచోటికల్లా వెళ్ళి తాలూకా ఆఫీసులు, బ్లాకు ఆఫీసులు, భూమి తనఖా బ్యాంకులు, సహకార సంఘాలు, ఇన్ని సంఘాలలో యిన్ని రకాలుగా అప్పులు పొందే ఈ రైతును పొదుపు చేసుకోవాలనే ఉద్యమాన్ని కూడ పెట్టినందువల్ల యిబ్బందులు పడుతున్నారు. స్వల్పకాలిక ఋణాలు తీసుకొనేదానికి V. C లు కూడ తీసుకోవాలని క్రొత్తగా వచ్చినది. ఇది యింకా అధ్వాన్నమైన స్థితికి వచ్చేసినది. జాయింటు పట్టాదారులకు 10 (1) లో ఎప్పుడో నా తాతముత్తాతలపేరు తోనో ఉండేటటువంటి భూమి జాయింటు పట్టాలు విడదీసుకొని కారణంచేత నా పేరుతో loan కావాలంటే యివ్వాళ V. C. లు దాఖలు చేయాలంటే 10 (1) లో నా పేరే ఉండదు. కాబట్టి ఆ కారణంగారు యివ్వని కారణంచేత నేను అప్పు పొందే అవకాశాన్ని జార విడువవలసిన స్థితి కలుగతోంది. V. C. లు దాఖలు చేస్తే, దానిలో ఎన్నో బాధలు ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం మాదిరిగా, దీర్ఘకాలిక మధ్యమ అట్లాఉంచి, స్వల్పకాలిక

లేనటువంటి కారణంచేత, ఆస్థిలేదు గనుక సొసైటీలో చేరడంగాని, సొసైటి నుంచి ఫైనాన్స్ సహకారం జరగడానికి గాని అవకాశం లేకుండా పోతూ ఉన్నది. వీరి ప్రజలు రూపులు స్వాధీనంలో ఉన్నటువంటి వారికి పట్టాలు లేనటువంటి కారణం చేత సొసైటినుంచి సహకారం జరిగే వీలులేకుండా ఉన్నది. దీనిని గురించి ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తూనే ఉన్నది గాని పని జరగడం లేదు. దానిని పరిష్కరించడానికి ఏదైనా ఒక విధానం చూడవలసిందని కోరుతూ, ఎందరు ప్రతిపాదించిన demand తో నేను సంపూర్ణంగా మనస్ఫూర్తిగా ఏకీభవిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్యశెట్టి (జగ్గయ్యపేట) : —అధ్యక్షా, సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన demand ను నేను బలపరుస్తున్నాను. కొన్ని విషయాలు నేను సూచన చేస్తున్నాను. ఒకరి కొరకు అందరు, అందరి కొరకు ఒకరు అనే సూత్రాన్ని అమలు జరపడంలో, విస్తృత పరచి అందరికి అవకాశాలు కలిగిం విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రాథమిక ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగడంవల్ల ఎన్ని బాధలు ఉన్నాయో చెప్పడానికి వీలు లేదు. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులకు మార్కెటింగ్ సొసైటిలకు జరిపే మాదిరిగానే ప్రాథమిక సంఘాల ఎన్నికలు కూడ మూడు సంవత్సరాలకు తక్కువ లేకుండా ఎన్నికలు జరిగే పద్ధతి పెడితే సవ్వంగా సక్రమంగా జరగడానికి వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను. అదే కాదు share ధనం విషయంలో యిప్పుడు విపరీతంగా పెరిగిపోయింది. పూర్వం 10 రూపాయలు ఉంటే 100 రూపాయలు యిచ్చేవారు లేవు జూలై నుంచి, 10 రూపాయలు యిస్తే 100 రూపాయలు వచ్చేటటువంటి రైతు share ధనం పెంపుదల చేసినట్లయితే 50 రూపాయలకు దిగజారి పోయే పరిస్థితి వచ్చినది. share ధనం ఎక్కువగా పెంచడం వల్ల రైతుకు చాల తక్కువసొమ్ము వచ్చి వడ్డీ ఎక్కువ నష్టపడే అవకాశం కలుగుతోంది. పాడుపు ఉన్యమం ఒకటి పెట్టారు. అసలే అప్పులతో బాధపడే రైతాంగం. ఇటు share ధనం పెంచడం. అటు పాడుపుచేసుకోమనడం. పాడుపు చేసుకొనే స్థితే ఉంటే అప్పు పుట్టేచోటికల్లా వెళ్ళి తాలూకా ఆఫీసులు, బ్లాకు ఆఫీసులు, భూమి తనఖా బ్యాంకులు, సహకార సంఘాలు, ఇన్ని సంఘాలలో యిన్ని రకాలుగా అప్పులు పొందే ఈ రైతును పాడుపు చేసుకోవాలనే ఉద్యమాన్ని కూడ పెట్టినందువల్ల యిబ్బందులు పడుతున్నారు. స్వల్పకాలిక ఋణాలు తీసుకొనేదానికి V. C లు కూడ తీసుకోవాలని క్రొత్తగా వచ్చినది. ఇది యింకా అధ్వాన్నమైన స్థితికి వచ్చేసినది. జాయింటు పట్టాదారులకు 10 (1) లో ఎప్పుడో తాతముత్తాతలపేరి పేరుతోనో ఉండేటటువంటి భూమి జాయింటు పట్టాలు విడదీసినని కారణంచేత నా పేరుతో loan కావాలంటే యివ్వాళ V. C. లు దాఖలు చేయాలంటే 10 (1) లో నా పేరే ఉండదు. కాబట్టి ఆ కారణంగారు యివ్వని కారణంచేత నేను అప్పు పొందే అవకాశాన్ని జార విడువవలసిన స్థితి కలుగుతోంది. V. C. లు దాఖలు చేస్తే, దానిలో ఎన్నో బాధలు ఉన్నాయి. కాబట్టి పూర్వం మాదిరిగా, దీర్ఘకాలిక మధ్యమ అట్లాఉంచి, స్వల్పకాలిక

వాయిదాలకు V. C. లు దాఖలు చేసే విషయాన్ని విరమించుకొనే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు వ్యవసాయ కూలీలకు గృహాంయొక్క హామిపైన 50 రూపాయలు అప్పు యిస్తున్నారు. ఇది కూడ share ధనం పెంచడంవల్ల 50 రూపాయలు అప్పుకూడ పొందే అవకాశం లేకుండాపోయింది. సమిష్టి సహకార క్షేత్రాలు ఏర్పాటు చేయవలసిందని కొన్ని గ్రామాలలో applications పెడితే రిజిష్ట్రారుగారు అక్కడ భూమి చూపిస్తే రిజిష్టర్ చేస్తాను అంటారు. రిజిష్టర్ అయితే మేము భూమి చూపిస్తాము అంటారు రెవిన్యూ వారు. ఇరువురియొక్క పరస్పర వైరుధ్యం వల్ల అసలు సంఘాలే రిజిష్టర్ కాకుండాపోయే దుస్థితి ఏర్పడింది. కాబట్టి సమిష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలు రిజిష్టర్ చేయించి మేము సంఘాలు రిజిష్టర్ చేశాము భూమి యివ్వవలసిందని రెవెన్యూ డిపార్టుమెంటు వారిని, మైనర్ ఫారెస్టు డిపార్టుమెంటు వారిని అడిగితే అప్పుడు వానియొక్క ఉపయోగం ఎక్కువగా పొందుతారని అధ్యక్షులవారికి నేను మనవి చేస్తున్నాను Field Labour Co-operative Societies కొన్ని పెట్టారు, కాని Field Labour Co-operative Society లకు బ్యాంకులు అప్పులు యివ్వవు. కాబట్టి సంఘాలు అని పేరు పెట్టుకొని అప్పులు యివ్వకుండా సంఘాలు రిజిష్టర్ కాకుండా ఉన్నటువంటి ఈ విధమైన అవకతవకలను సరిచేస్తారని మీ ద్వారా సహకార శాఖా మాత్యులుగారికి మనవిచేస్తూ విరమించుకుంటున్నాను.

(శ్రీ) కె. అంజన రెడ్డి :—అధ్యక్షా, సహకార శాఖా మాత్యులు తమ పద్దును ప్రవేశపెడుతూసామ్యవాద విలువలకు, ప్రజాస్వామ్య విలువలకు అంకితమైన ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థలో సహకారం అనేది ఆర్థిక జీవనానికి చెందిన ఏ శాఖలో అయినాసరే కార్యనిర్వహణకు క్రమాధికంగా ప్రధాన ప్రాతిపదికగా రూపొందాలి, అన్నారు. అంటే—నెహ్రూ గారు తాము తేదలచుకున్న సోషలిజం అనేది సహకార రంగం ద్వారానే తేగలమని, అదే తమ లక్ష్యమని చెప్పారు. వారికి వారసులైన వీరు దానిని తీసుకురావాలనే వుద్దేశంతోనే యీ కార్యక్రమాన్ని వేసుకున్నామనే పద్ధతిలో అంటున్నారు. అయితే క్రిందటి సంవత్సరం కేటాయించిన దానికంటే యీ సంవత్సరం కేటాయింపును చూస్తే ఒక విషయం మాత్రం మనకు స్పష్టంగా తెలుస్తుంది. వారు చెబుతున్నది యీ సంవత్సరం కేటాయించిన మొత్తంతో ఏ విధంగా సాధించడం కుదురుతుందో అర్థం కావటంలేదు. క్రిందటి సంవత్సరం మనకు కేంద్ర ప్రభుత్వం యివ్వవలసినదిగాని, ప్లానింగ్ కమీషన్ చెప్పినది గాని 69 కోట్లు అయితే యీ సంవత్సరం మన భాగం 55.50 కోట్లు అయినది. అంతేకాదు, 25 కోట్లు అదనంగా యిచ్చారని చెబుతున్నారు. దాని ప్రకారంగా అయితే మొత్తం 58,59 కోట్ల మధ్యలో వుంటుంది. ఈ పరిస్థితిలో వీరు చెబుతున్న పథకాలన్నీ కూడా తప్పకుండా తగ్గించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ విధంగా యీ కార్యక్రమాలన్నీ ఫెయిల్ అయ్యే పరిస్థితి కనబడుతున్నది. అంతేకాదు, యిక్కడ మన కేటాయింపులు చూస్తే క్రిందటి సంవత్సరం కంటే ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువ ఏమీలేదు. ఈ పరిస్థితుల నన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చూసినప్పుడు యిక్కడ వీరు ఒక ఆశ మనకు

చూపించాలనే ప్రయత్నం చేస్తున్నారు తప్ప అంతకు మించి మరేమీ లేదని చెబుతున్నాను. ఇది ఏవిధంగా వుందంటే—కాగితం మీద షుగర్ అని వ్రాసి, కుర్రవాడికిచ్చి యిదిగో చక్కెర, తిను, తృప్తిపడు అన్నట్లుగా వున్నది. అంతేకాదు, ఈ కేటాయింపులు కూడా అభివృద్ధి చెందిన ప్రాంతాలలోనే ఖర్చుపెట్టడానికి ప్రయత్నిస్తున్నారుతప్ప, నిరంతరం ఋణానికి గురి అవుతున్న ప్రాంతాలలో ఖర్చు పెట్టడానికి ఏ మాత్రం కూడా కేటాయించలేదు. ఇంక మనం సాధించే అభివృద్ధి ఏమిటి? ఈ మధ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. బెంగాల్‌లో యువకులు ఈ వ్యవసాయం వలన యింక లాభంలేదు ఎక్కడయినా ఉద్యోగం దొరికితే అక్కడికిపోదాం అనే భావంతో వున్నారని ఆ ఆర్టికల్‌లో వారు చెప్పడం జరిగింది. దేశమంతటా పరిస్థితులు ఈ విధంగా వున్నాయి. వెనుకబడిన, ఋణానికి గురి అవుతున్న, అభివృద్ధి సాధించవలసిన, సహాయం అవసరమైన ప్రాంతాలకు ఎటువంటి కేటాయింపులు లేవు. అభివృద్ధి చెందిన ప్రాంతాలకే కేటాయింపుల్నీ వెడుతున్నాయి. ఇది సరియైన దృక్పథం కాదు. ఇది ప్రజాస్వామ్యానికే వ్యతిరేకమైన పద్ధతి అని మనవిచేస్తున్నాను. ఇంతవరకూ ప్రతి జిల్లా బ్యాంకులలో అయితేనేమి, మార్కెటింగ్ సొసైటీస్‌లో నయితేనేమి, మిగతా కొన్ని సొసైటీస్‌లోనయితేనేమి ఎన్నాళ్ళు అయినా వాటికి ఎన్నికలు జరపకుండా వారి అప్తులచేతులలోనే అవి శాశ్వతంగా వుండేట్లుగా చేస్తున్నారు. కాలవ్యవధి విపరీతంగా పొడిగించుకుంటూ వెడుతున్నారు. ఇది ఏరకంగా ప్రజాస్వామ్య విధానమో నాకు అర్థం కావడం లేదు చాలా బాధాకరమైన పద్ధతి. ఉదాహరణకు తిరుపతి కౌన్ బాంకు ఎన్నికల విషయం తీసుకుందాము. దానిని వాయిదాలపై వాయిదాలు వేయడం జరుగుతూ వున్నది. కట్టకడపటకు న్యాయం జరగాలని అక్కడి సభ్యులు హైకోర్టుకు వెళ్లడం, స్టే తెచ్చుకున్నప్పటికి, అక్కడ ప్రెసిడెంటుగా వుంటూవచ్చిన వారినే యింకా అట్టి పెట్టాలనే ఉద్దేశంతో డానఫిషియల్‌గానో, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గానో, యితర్రతా ఏవిధంగానైనాసరే వారిని అక్కడ అట్టిపెట్టాలనే, అధికారం వారి చేతిలోనే వుంచడం జరిగింది. ఇది చాలా అన్యాయం. ఇది మంచికిగాక, చెడుకు దారితీసే పద్ధతి అని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదేగాక, యింకా చాలా జిల్లా సొసైటీస్‌లో ఎన్నికలు జరపలేదు. వాటన్నింటికీ వెంటనే ఎన్నికలు జరిపితీరాలి. అంతేగాక, యిరవై సంవత్సరాలు దాటుతున్నప్పటికి యీ యంత్రాంగంలో యింతవరకూ ప్రక్షాళనం జరగలేదు. శుద్ధి జరపవలసిన అవసరం ఎంతయినావున్నది. ఉదాహరణకు ఒక విషయం తమ దృష్టికి తీసుకువస్తాను. క్రిందటి సంవత్సరం హిందూపూర్ మార్కెటింగ్ సొసైటీ గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. కలెక్టరు, రిజిస్ట్రార్ వారంతా చేసిన రికమెండేషన్ ప్రకారంగా, సుమారు నాలుగుకొట్ల రూపాయిలు అదనంగా వారికి స్టేట్ బాంకు ద్వారా కల్పించడం జరిగింది. దాని కాలవ్యవధి అయిపోయిందని, అక్కడి ప్రజలకు ఎంత సహకారం జరుగుతున్నప్పటికి, ఈ సొసైటీపై స్టేట్ బాంక్‌కు వెంటనే ఆ మొత్తాన్ని చెల్లించివేయమని ఎంతోఎత్తిడి తీసుకురావడం జరిగినది. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం మరొక సంవత్స